

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నిజామాబాద్ fb.com/vaartha

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

10-8-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 192 పేజీలు: 10+4 వెల: 6.50

రెజ్లింగ్‌లో కాంస్యం

ఒలింపిక్స్‌లో భారత్‌కు ఆరవ పతకం

7లో




## నీట్-పిజి పరీక్ష వాయిదా వేయలేం

### -'సుప్రీం' స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** నీట్ పిజి పరీక్షను వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ పరీక్షను వాయిదా వేసి విద్యార్థుల జీవితాలను ప్రమాదంలోకి నెట్టలేమని వ్యాఖ్యానించింది. దేశంలో వైద్య విద్య పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో >>2

## విద్యార్థినులు హిజాబ్ ధరించ వచ్చు

### -'సుప్రీం' సంచలన తీర్పు

5లో



## లిక్కర్ స్కాంలో సిసోడియాకు బెయిల్

### తీహార్ జైలు నుంచి విడుదల

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ఢిల్లీ లిక్కర్‌పాలసీ కేసులో అరెస్టు అయిన మొట్టమొదటి నేతగా ఉన్న ఢిల్లీ మాజీ డిప్యూటి సిఎం మనిష్ సిసోడియాకు ఎట్టకేలకు బెయిల్ మంజూరయింది. 18 నెలల తర్వాత ఆయనకు సుప్రీం >>2

## వక్ఫ్ బిల్లు సమీక్షకు జెపిసి ఏర్పాటు



### 31 మంది సభ్యులతో కమిటీ

### బృందంలో తెలుగు రాష్ట్రాల నుంచి అసదుద్దీన్ ఒవైసి, డికె అరుణ, లావు కృష్ణదేవరాయలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** వక్ఫ్‌బోర్డు సవరణల బిల్లు విపక్షాల నిరసనల నేపథ్యంలో సంయుక్త పార్లమెంటరీ కమిటీకి నివేదించడంతో మొత్తం 31 మంది సభ్యులతో కమిటీని రూపొందించారు. పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్‌రిజిజు లోక్‌సభనుంచి అధికారప్రతిపక్షాలకు చెందిన 21 మంది సభ్యులు ఉంటారని, రాజ్యసభనుంచి పది మంది ఎంపిలు కూడా ఉంటారని తెలిపారు. కిరణ్‌రిజిజు ప్రతిపాదనలను సభ్యులు ఆమోదించారు. జెపిసి ప్యానల్‌లో జగదాంబిక పాల్, నిషికాంత్‌దూబే, తేజస్వి సూర్య, అపరాజిత సారంగి, సంజయ్ జైస్వాల్, దిలీప్ సైకియా, అభిజిత్ గంగోపాధ్యాయ, డికె ఆరుణ, గౌరవ్ గగోయ్, ఇమ్రాన్ మసూద్, మహ్మద్ జావేద్, మైలానా మొహిబుల్లా నద్వీ, కల్యాణ్ బెనర్జీ, ఎ.రాజా, లావు శ్రీకృష్ణదేవరాయలు, దిలేశ్వర్ కమైత్, అరవింద్‌సావంత్, సురేష్ గోపీనాథ్, నరేష్ గణపత్ మస్కే, అరుణ్‌భారతి, అసదుద్దీన్ ఒవైసీలు సభ్యులుగా ఉంటారు. వీరుకాకుండా రాజ్యసభనుంచి కూడా అధికార విపక్షాలకు చెందిన సభ్యులు పదిమందిని చేరుస్తున్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు.

ఇదిలా ఉండగా మతచిచ్చురేపేందుకే వక్ఫ్‌బిల్లును ప్రవేశపెడుతున్నారని టిఎంసి ఎంపి శతృఘ్నసిన్హా ఫైర్ అయ్యారు. మతం ఆధారంగా చీలిక తీసుకురావాలని బిజెపి కుట్రలుచేస్తోందని, కేవలం ఒకే ఒక్క మతాన్ని టార్గెట్‌చేసి ఈ బిల్లును తెచ్చారన్నారు. విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడం వల్లనే జెపిసికి తలొగ్గిందన్నారు. ఆజాద్‌సమాజ్ పార్టీ ఎంపి చంద్రశేఖర్ ఆజాద్‌కూడా బిల్లుపై విమర్శలుచేసారు. ముస్లింలు మేలుకోరే ప్రభుత్వమేనా ఇది అని ప్రశ్నించారు. ముస్లింల మేలుకోసం ఏ ఒక్క పథకం అయినా తెచ్చారా అని ప్రశ్నిం చారు. మైలానా ఆజాద్ ఉపకార >>2

# తెలంగాణ 'ఫ్యూచర్ స్టేట్'



శుక్రవారం కాలిఫోర్నియాలో అమ్‌జెన్ కంపెనీ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకున్న సిఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు

### మన లక్ష్యం సూచించే కొత్త నినాదం

### కాలిఫోర్నియాలో ఎఐ యూనికార్న్, అడోబ్ సిస్టమ్స్, అమ్‌జెన్ మరికొన్ని కంపెనీల ప్రతినిధులతో సిఎం రేవంత్ భేటీ

### హైదరాబాద్‌లో పరిశ్రమల ఏర్పాటుకు పలు ఒప్పందాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు9:** ఇకపై మన తెలంగాణ రాష్ట్రాన్ని... తెలంగాణ ఫ్యూచర్ స్టేట్ అని పిలుద్దామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో పునర్నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్,నెట్ జీరో సిటీ లాంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో తెలంగాణ రాష్ట్రం 'ది ఫ్యూచర్ స్టేట్'కు పర్యాయపదంగా నిలుస్తుందని సిఎం ప్రకటించారు. కాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన ఆర్టిఫిషియల్ బిజినెస్ రౌండ్ టేబుల్‌లో టెక్ యునికార్న్ సిఇఒను ఉద్దేశించి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ఐటీ యూనికార్న్ ప్రతినిధులందరూ తెలంగాణకు రావాలని ఆహ్వానించారు.

'మీ భవిష్యత్తును ఆవిష్కరించుకొండి, అందరం కలిసి కట్టుగా సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుకుందాం' అని పిలుపునిచ్చారు. 'ఇప్పటి వరకు మేము న్యూయార్క్, న్యూజెర్సీ, వాషింగ్టన్ డీసీ, టెక్సాస్‌లో పర్యటించాం. ఇప్పుడు కాలిఫోర్నియాలో ఉన్నాం. అమెరికాలో ప్రతి రాష్ట్రానికి ఒక ప్రత్యేక లక్ష్యం... ఆ లక్ష్యాన్ని సూచించే నినాదం ఉంది. అటుటాఫ్ మెనీ... వన్ అనేది న్యూయార్క్ స్టేట్ నినాదం. టెక్సాస్‌ను లోన్‌స్టార్ స్టేట్ అని పిలుస్తారు. కాలిఫోర్నియా యురేకా అనే నినాదం ఉంది. మన దేశంలో రాష్ట్రాలకు ఇటువంటి ప్రత్యేక నినాదాలేమీ లేవు. ఇప్పటి >>2

## రూ. 3,350 కోట్లతో గ్రీన్ డేటా సెంటర్

### సిఎం రేవంత్‌తో సంస్థ సిఇఒ ఒప్పందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు9:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు భారీగా స్పందన లభించింది. ప్రముఖ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. ఇప్పటికే 11 కంపెనీలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి, పలు సంస్థలు ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు వివిధ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం పంచుకునేందుకు అంగీకరించాయి. తాజాగా ఆరమ్ ఈక్విటీ పార్టనర్స్ రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. హైదరాబాద్‌లో మిలియన్ డాలర్ల(దాదాపు రూ.3,350 కోట్లు)పెట్టుబడులకు సిద్ధపడింది. హైదరాబాద్‌లో నెక్స్ట్-జనరేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పవర్డ్ గ్రీన్ డేటా సెంటర్ నిర్మించనున్నట్లు ప్రకటించింది. దశలవారీగా పెట్టుబడులను పెట్టనున్నట్లు తెలిపింది. అమెరికా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో సంస్థ సిఇఒ, చైర్మన్ వెంకట్ బుస్సా సమావేశమయ్యారు.

అనంతరం తెలంగాణలో తమ విస్తరణ ప్రణాళికలతో పాటు భారీ పెట్టుబడులను కంపెనీ ప్రకటించింది. గత ఏడాది ఆరమ్ ఈక్విటీ పార్టనర్స్ >>2

## సుంకిశాలపై కెటిఆర్ క్షమాపణ చెప్పాలి.. రీ డిజైన్ పేరుతో కోట్లు దోచేశారు

6లో

### మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి

### ఆ ప్రాజెక్ట్ ఘటనకు బాధ్యత సిఎం రేవంత్‌దే ప్రభుత్వం చేస్తున్నది అసత్య ప్రచారం: మీడియాతో కెటిఆర్



కియన్ష్‌గౌడ్ (ఫైల్)

## వీధికుక్కల దాడిలో మరో బాలుడు మృతి

### రంగారెడ్డి జిల్లా రాయపోల్‌లో దుర్ఘటన

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త:** హైదరాబాద్ జవహార్‌నగర్‌లో వీదికుక్కల దాడిలో 18 నెలల చిన్నారి మృతి చెందిన ఘటన మరువకముందే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, రాయపోల్ గ్రామంలో మరో ఘటన చోటు చేసుకుంది. అభంశుభం తెలియని మూడేళ్ల బాలుడిపై వీధికుక్కలు విచక్షణారహితంగా దాడిచేసాయి.నీలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు, స్థానికులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, రాయపోల్ గ్రామానికి చెందిన ఉడుగుల శివ, మాధురి దంపతుల కుమారుడు ఉడుగుల కియన్ష్‌గౌడ్ స్థానిక ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నాడు. పాఠశాల బయట ఆడుకుంటున్న సమ >>2





SHOWROOM: TELANGANA: RENAULT NIZAMABAD Ph: 9311700672.



శుక్రవారం అమెరికాలో అడోబ్ సిస్టమ్స్ సిఇఒ శంతను నారాయణ్‌తో సిఎం రేవంత్‌రెడ్డి భేటీ దృశ్యం

# అమెరికాలో అడోబ్ సిస్టమ్స్ సిఇఒతో సిఎం భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు9:** ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రఖ్యాత అడోబ్ సిస్టమ్స్ సిఇఒ శంతను నారాయణ్‌తో భేటీ అయ్యారు. ఫ్యూచర్ స్టేట్ తెలంగాణకు పెట్టుబడులు లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ప్రస్తుతం కాలిఫోర్నియాలోని పలువురు గ్లోబల్ బిజినెస్ లీడర్లతో సమావేశాలు, చర్చలు జరుపుతున్నారు.

అడోబ్ సిఇఒతో సమావేశంలో సిఎంతో పాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం తలపెట్టిన హైదరాబాద్ 4.0 ఫ్యూచర్ సిటీ నిర్మాణం,యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటు, ప్రణాళికలపై శంతను నారాయణ్ ఆసక్తి కనబరి చారు. రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం పంచుకునేందుకు అంగీకరించారు. టెక్ విజనరీ శంతను నారాయణ్‌ను కలుసుకోవటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

# నీట్-పిజి పరీక్ష వాయిదా వేయలేం

>>చేరేందుకు ఈ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. ఈ తీర్పుతో షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 11న ఈ పరీక్ష జరగనుంది. ఇలాంటి పరీక్షలను ఎలా వాయిదా వేయగలం? ఈ మధ్యకాలంలో పరీక్ష వాయిదా వేయాలంటూ పలు పిటిషన్లు వస్తున్నాయి. ఇది పూర్తి పరిపూర్ణమైన ప్రపంచమేమీ కాదు. మేం విద్యావేత్తలం కాదు. ప్రాథమిక అంశాల ఆధారంగా మేం పరీక్ష తేదీని రీ షెడ్యూల్ చేయలేం. దీని గురించి రెండు లక్షల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారు. ఆ విద్యార్థుల జీవితాలను మేం ప్రమాదంలో పడేయలేం. ఈ పిటిషన్ల వెనుక ఎవరున్నారో తెలియదు అని కోర్టు వ్యాఖ్యానించింది. పరీక్ష వాయిదా కోరుతూ పిటిషన్లు వేసిన వారి తరఫున సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే వాదనలు వినిపించారు. గత ఏడేళ్లుగా నీట్ పిజి పరీక్షను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నిర్వహిస్తోంది. ఇప్పటి వరకు పేపర్ లీకేజీ ఆరోపణలు రాలేదు. అయితే నీట్ యుజి 2024 పరీక్షపై దేశ వ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు వ్యక్తమవడంతో ముందు జాగ్రత్తగా నీట్ పిజి పరీక్షను సైతం కేంద్రం వాయిదా వేసింది. దేశవ్యాప్తంగా 185 నగరాల్లో ఆగస్టు 11న కంప్యూటర్ ఆధారిత విధానంలో రెండు షిఫ్టుల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష ఆధారంగా మెడికల్ పిజి కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

## పార్లమెంటు ఉభయసభలు నిరవధిక వాయిదా

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** పార్లమెంటు ఉభయసభలు నిరవధిక వాయిదా పడ్డాయి. ఈ సమావేశాల్లో ఆర్థిక బిల్లును ఆమోదించారు. వక్ఫ్‌చట్టాలను సవరించేందుకు సంబంధించిన బిల్లును కూడా ఇదే సమావేశాల్లోప్రవేశపెట్టారు. విపక్షాలు తీవ్ర నిరసనలు వ్యక్తంచేయడంతో ఈబిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి నివేదించారు. లోక్‌సభా కార్యకలాపాలపరంగా 130శాతం ఉత్పాదకత పెరిగిందని స్పీకర్ ఓం బిర్లా అన్నారు. మధ్యాహ్నం తర్వాత మళ్లీ సభా కార్యాకలాపాలుప్రారంభించిన రాజ్యసభలో ఛైర్మన్ జగదీప్‌ధంకర్ తన ఆందోలనను వ్యక్తపరిచారు. విపక్ష సభ్యులు సభలోను, బయటా కూడా గౌరవ మర్యాదలతో వ్యవహరించకపోవడంపై ఆయన కొంత కలవరం వ్యక్తంచేసారు.

అంతకుముందు సభలో ఎంపి జయాబచ్చన్; ఛైర్మన్ ధంకర్‌లమధ్య సంవాదం చోటుచేసుకుంది. ఛైర్మన్ తీవ్ర స్వరంతో ప్రశ్నించడాన్ని ఎంపి జయాబచ్చన్ ప్రశ్నించారు. ఎంత సెలబ్రిటీ అయినా సరే రాజ్యసభ సాంప్రదాయాలు పాటించాల్సిందేనని ధనఖడ్ ఆమెకు హితబోధ చేసారు.

# తెలంగాణ 'ఫ్యూచర్ స్టేట్'

>> నుంచి మన తెలంగాణ రాష్ట్రానికి అటువంటి ఒక లక్ష్య నినాదాన్ని ట్యాగ్ లైన్‌గా పెట్టుకుందాం. ఇకపై మన రాష్ట్రాన్ని తెలంగాణ ఫ్యూచర్ స్టేట్.. అని పిలుద్దాం' అని సిఎం ప్రకటించారు. ప్రపంచ టెక్ పరిశ్రమలకు తెలంగాణలో అనుకూలమైన వాతావరణం ఉందని మంత్రి డి.శ్రీధర్‌బాబు అన్నారు. పెట్టుబడులకు అనుకూలమైన విధానాలను తమ ప్రభుత్వం అనుసరిస్తుందని స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యునికార్న్ కంపెనీల వ్యవస్థాపకులు స్వయంగా హైదరాబాద్‌ను సందర్శించాలని మంత్రి ఆహ్వానించారు. హైదరాబాద్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సదుపాయాలను పరిశీలించాలని కోరారు.

**ప్రపంచ స్థాయి నాల్గవ నగరంగా ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తున్నాం**

రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అమెరికాలోని ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఐటీ సంస్థల అసోసియేషన్ ఐటీ సర్వ్ అలయన్స్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ప్రాజెక్టుల్లో ప్రవాసులు భాగస్వామ్యం పంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... 'ఎన్నో ఏళ్లుగా కష్టపడి చారిత్రాత్మకమైన హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లను నిర్మించుకున్నాం. ఇప్పుడు మనందరం కలిసి ప్రపంచ స్థాయి నాల్గవ నగరంగా ఫ్యూచర్ సిటీని తయారు చేసుకుంటున్నాం, హైదరాబాద్‌లో ఇప్పుడు మీరు పెట్టుబడి పెట్టే ప్రతి రూపాయి తప్పకుండా మీ భవిష్యత్తుకు పెట్టుబడిగా ఉపయోగపడుతుంది' అని స్పష్టం చేశారు. రాబోయే దశాబ్దంలో హైదరాబాద్‌ను పునర్నిరించే భారీ వ్యూహంతో తమ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ,మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులను చేపట్టిందని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సభలో మాట్లాడారు. హైదరాబాద్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ సెంటర్‌గా అభివృద్ధి చెందుతుందని, ప్రపంచ స్థాయి ప్రమాణాలున్న భవిష్యత్తు నగరంగా మారుతుందని అన్నారు. హైదరాబాద్‌తో పాటు టైర్2 పట్టణాల్లోనూ సేవా రంగాలను వృద్ధి చేయటంతో పాటు తయారీ రంగాన్ని విస్తరించి అన్ని ప్రాంతాల అభివృద్ధికి సమతుల్యత పాటిస్తున్నామని చెప్పారు. రాబోయే దశాబ్దంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యంగా ఎంచుకున్నారని, ఈ వృద్ధిని సాధించేందుకు అందరూ కలిసి రావాలని శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు.

అమెరికాలోని అన్ని ప్రతిష్ఠాత్మక ఐటీ కంపెనీల గొంతుకగా... ఈ అలయెన్స్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ ఏడాది చివరలో వేగాస్‌లో ఐటీ సర్వ్ అలయెన్స్ తమ వార్షిక ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అమెరికా మాజీ అధ్యక్షులు సహా పలువురు పేరొందిన లీడర్లు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. బిల్ క్లింటన్, జార్జ్ డబ్ల్యూ బుష్, హిల్లరీ క్లింటన్, స్టీవ్ ఫోర్బ్స్ లాంటి ప్రపంచ దిగ్గజాలు హాజరవుతారు. ఈ ఉత్సవాలకు హాజరు కావాలని అలయెన్స్ ప్రతినిధులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు.

## గ్రీన్ డేటా సెంటర్

>> దాదాపు రూ.400 కోట్ల పెట్టుబడులకు తమ వార్షిక ప్రణాళికను ప్రకటించింది. ఇప్పుడు తమ ప్రణాళికలను భారీగా విస్తరించింది. 100 మెగావాట్ల అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్‌ను స్థాపించాలని నిర్ణయం తీసుకుంది, దీనికి దాదాపు రూ.3,350 కోట్ల పెట్టుబడులకు సిద్ధపడింది.

సమావేశం అనంతరం సిఎం ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్‌లో ఏఐ ఆధారిత గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. దీంతో భారీగా ఉద్యోగాలు లభిస్తా యని అన్నారు. ఆరమ్ ఈక్విటీ పార్ట్‌నర్స్ సంస్థ కొత్త డేటా సెంటర్ ఏర్పాటును మంత్రి శ్రీధర్‌బాబు స్వాగతిం చారు. తమ సంస్థ నెలకొల్పే ఆధునాతన డేటా సెంటర్‌తో గ్రామీణ,పట్టణ ప్రాంతాల మధ్య డిజిటల్ సేవల మధ్య అంతరం తగ్గుతుందని ఆరమ్ ఈక్విటీ పార్ట్‌నర్స్ సీఈవో,ఛైర్మన్ వెంకట్ బుస్సా అన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 09/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 378816
2nd Prize Rs.7000/- 38483
3rd Prize Rs.3500/-
04764 06458 16224 33378 47680
70038 70748 81001 88992 92032
4th Prize Rs.200/-
1925 2044 2643 2739 4586
5675 6366 6373 8251 9456
5th Prize Rs.100/-
2310 3186 4135 4310 5168
7769 8128 9239 9562 9564
6th Prize Rs.50/-
0124 1762 3642 5449 6798 7880
0193 1839 3681 5490 6808 7919
0327 1979 3721 5655 6814 8044
0416 2005 3820 5739 6912 8326
0641 2128 3882 5797 7024 8442
0894 2213 4082 5920 7086 8692
0970 2248 4218 6035 7173 8908
0976 2530 4305 6201 7180 9075
1049 2554 4328 6309 7259 9177
1109 2685 4343 6314 7299 9319
1388 2750 4728 6319 7333 9349
1399 2789 4747 6325 7360 9435
1425 2844 4758 6439 7440 9810
1450 3018 4970 6583 7551 9860
1717 3068 4979 6646 7641 9903
1745 3443 5004 6669 7655
1750 3535 5035 6762 7703

KUIL SERIES Dr No:6
1st Prize Rs.100000/- 633460
2nd Prize Rs.7000/- 67115
3rd Prize Rs.3500/-
24222 37492 44264 58019 59822
67184 72877 78738 93463 93718
4th Prize Rs.200/-
0793 1533 3915 5520 5706
6117 7187 7570 7598 8952
5th Prize Rs.100/-
0927 2062 2848 2943 3693
6566 6650 7550 7981 9287
6th Prize Rs.50/-
0031 1975 3060 4697 6499 8866
0038 2000 3081 5019 6567 8869
0147 2023 3140 5171 6829 9000
0273 2153 3254 5187 6846 9298
0369 2255 3266 5255 6850 9481
0379 2265 3303 5492 7004 9544
0525 2330 3421 5611 7144 9565
0553 2448 3448 5692 7290 9571
0558 2489 3761 5965 7440 9614
0598 2517 3819 6002 7495 9643
0607 2532 3855 6187 7812 9687
0963 2825 4334 6196 7943 9768
1206 2833 4376 6284 8512 9785
1220 2851 4391 6307 8602 9805
1630 3005 4409 6316 8624 9969
1751 3009 4542 6331 8755
1910 3025 4588 6454 8821

ROSA SERIES Dr No:6
1st Prize Rs.100000/- 596358
2nd Prize Rs.7000/- 42448
3rd Prize Rs.3500/-
06425 09206 10546 20222 29208
31270 39461 41737 50796 93921
4th Prize Rs.200/-
1146 1234 2395 3297 3870
6028 6136 7131 8112 9121
5th Prize Rs.100/-
0847 2359 2600 3314 5376
6704 7109 9385 9652 9654
6th Prize Rs.50/-
0083 1364 2886 5119 6788 8077
0166 1515 2951 5292 6790 8135
0394 1547 3051 5584 6791 8180
0608 1556 3171 5648 6800 8390
0633 1561 3194 5765 7114 8485
0733 1689 3380 5794 7184 8521
0756 1892 3449 5811 7239 8902
0768 2177 3816 5824 7274 9266
0807 2222 3885 5897 7281 9320
0890 2231 3940 5969 7405 9351
1026 2530 4067 5977 7468 9583
1042 2621 4212 6296 7484 9640
1062 2668 4482 6346 7590 9891
1163 2745 4793 6529 7600 9893
1193 2757 4982 6570 7891 9971
1331 2776 5050 6598 7984
1359 2794 5108 6750 8004

DEAR SERIES Dr No:6
1st Prize Rs.100000/- 683603
2nd Prize Rs.7000/- 69704
3rd Prize Rs.3500/-
13684 18087 18804 20629 42357
42445 56754 78135 81550 91496
4th Prize Rs.200/-
0169 0450 1859 2289 3331
4015 4233 4536 6916 9975
5th Prize Rs.100/-
1023 3152 3232 5091 6337
6371 6539 7112 7825 9185
6th Prize Rs.50/-
0006 1789 2900 4866 6510 8348
0010 1846 2923 4975 6661 8395
0093 1994 2957 5051 6845 8746
0149 1996 2998 5250 6990 8949
0340 2043 3050 5284 7110 8977
0403 2044 3151 5374 7119 9046
0544 2061 3593 5496 7133 9059
0560 2201 3736 5508 7388 9061
0576 2251 3878 5835 7398 9138
0607 2408 3922 5936 7400 9410
0696 2497 4011 5957 7558 9478
1084 2531 4194 5982 7626 9599
1117 2723 4312 6130 7633 9633
1377 2803 4341 6408 7811 9701
1459 2848 4379 6442 7814 9873
1527 2860 4384 6475 8157
1659 2892 4516 6503 8222

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/08/2024
M.R.P. ₹.2/-

THANGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 986437
2nd Prize Rs.7000/- 91116
3rd Prize Rs.3500/-
01689 09701 09876 33099 33861
46583 69725 75996 79475 83089
4th Prize Rs.200/-
0655 3605 3652 4240 5501
6035 6334 7836 8373 9175
5th Prize Rs.100/-
1376 1483 2531 4575 4733
5804 6384 6729 8696 9452
6th Prize Rs.50/-
0051 1790 2829 4234 5850 7544
0099 1802 2987 4235 5925 7784
0283 2106 2994 4242 5967 8253
0307 2133 3009 4293 5982 8330
0469 2156 3092 4505 6042 8430
0574 2275 3261 4731 6048 8455
0592 2295 3275 4766 6207 8548
0883 2434 3403 5243 6426 8716
0961 2438 3441 5247 6500 8805
0972 2448 3562 5286 6587 8851
0994 2469 3614 5303 6779 8964
1098 2491 3678 5321 6828 9021
1259 2673 3742 5328 6993 9551
1399 2691 3744 5381 7003 9967
1461 2694 3808 5430 7095 9983
1549 2698 3884 5675 7127
1562 2808 4221 5727 7379

NALLANERAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 527345
2nd Prize Rs.7000/- 47517
3rd Prize Rs.3500/-
01164 11350 22923 51743 55900
60078 60597 71839 73227 83238
4th Prize Rs.200/-
0809 0987 4092 4419 6740
8649 8795 9090 9638 9753
5th Prize Rs.100/-
0641 1090 2214 2880 3411
4786 6471 8486 8492 9527
6th Prize Rs.50/-
0035 1925 3917 5400 6460 8510
0208 2052 4002 5420 6491 8822
0319 2255 4029 5469 6493 8877
0607 2343 4046 5552 6581 8896
0703 2553 4196 5557 6727 8918
0719 2605 4290 5575 6757 9210
0798 2949 4328 5577 7036 9309
0896 2980 4510 5610 7074 9324
0899 3140 4675 5642 7164 9338
1129 3236 4698 5673 7414 9483
1202 3257 4802 5770 7474 9495
1221 3264 4852 5836 7836 9586
1250 3353 4871 5898 7924 9702
1536 3406 5103 5965 8001 9909
1628 3467 5107 6028 8323 9934
1766 3890 5264 6127 8370
1775 3912 5308 6270 8478

KUMARAN SERIES Dr No:6
1st Prize Rs.100000/- 784598
2nd Prize Rs.7000/- 57793
3rd Prize Rs.3500/-
00132 17649 34632 53306 59558
69972 75542 79946 85590 98164
4th Prize Rs.200/-
1518 3161 3203 4354 4600
5801 7757 7895 8150 8185
5th Prize Rs.100/-
0358 0840 4395 4441 4880
4995 7217 7829 8362 8928
6th Prize Rs.50/-
0130 1603 3484 5164 6322 8571
0167 1609 3804 5223 6345 8650
0273 1616 3807 5257 6543 8776
0335 1810 3825 5338 6701 8886
0451 1939 3934 5397 6789 9058
0579 2002 3960 5418 6833 9288
0667 2114 4192 5477 6865 9327
0717 2126 4333 5621 6930 9561
0720 2207 4364 5824 7041 9562
0817 2238 4454 5891 7582 9572
0845 2315 4583 5911 7632 9862
1176 2347 4685 5967 7819 9868
1227 2795 4765 5995 7909 9885
1275 2918 4788 6072 8316 9960
1389 2964 4797 6134 8340 9985
1530 3213 4949 6244 8501
1564 3384 5056 6258 8536

VISHNU SERIES Dr No:6
1st Prize Rs.100000/- 152162
2nd Prize Rs.7000/- 03420
3rd Prize Rs.3500/-
15137 18579 38122 40099 41560
60931 69295 71460 86694 95637
4th Prize Rs.200/-
0100 2231 2893 4253 5496
7023 8634 8695 9425 9977
5th Prize Rs.100/-
0524 1050 1698 2395 3024
7366 9229 9485 9499 9679
6th Prize Rs.50/-
0106 1339 2689 4852 6098 7571
0165 1442 2727 5019 6151 7672
0216 1494 3019 5032 6234 7742
0236 1522 3086 5036 6325 8371
0251 1685 3121 5067 6344 8380
0324 1758 3417 5079 6354 8654
0342 1779 3503 5093 6393 8662
0521 1894 3506 5203 6405 8761
0698 1916 3654 5365 6497 8896
0785 1968 3815 5497 6563 9078
0823 2011 3824 5661 6586 9309
1010 2088 4056 5676 6633 9550
1057 2221 4183 5727 6727 9600
1093 2229 4471 5808 6795 9639
1125 2529 4543 5857 6863 9894
1133 2574 4647 5907 6903
1283 2657 4719 5934 7425

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/08/2024
M.R.P. ₹.2/-

SWARNALAXMI SERIES Dr No:6
1st Prize Rs.100000/- 218744
2nd Prize Rs.7000/- 31404
3rd Prize Rs.3500/-
18255 29497 31566 42650 53859
64706 75261 86422 97380 97867
4th Prize Rs.200/-
0770 0964 1054 2065 2773
3488 3967 6832 6946 8714
5th Prize Rs.100/-
0531 2019 2707 3885 4038
5099 5110 5291 6688 8445
6th Prize Rs.50/-
0250 1567 3112 4630 6608 8589
0268 1584 3176 4822 6637 8600
0294 1619 3205 4893 6680 8652
0326 1624 3229 4982 6839 8668
0419 1729 3384 5140 6919 8705
0591 1844 3390 5303 6993 8872
0668 1958 3391 5488 7004 8946
0694 2004 3530 5568 7005 8983
0723 2014 3551 5586 7036 9033
0740 2051 3866 6076 7404 9162
1024 2138 3883 6142 7688 9374
1040 2177 3915 6228 7782 9511
1041 2198 4039 6423 7832 9793
1189 2294 4189 6472 7929 9823
1260 2596 4274 6474 8082 9967
1328 2930 4403 6529 8570
1460 3081 4545 6600 8577

LION SERIES Dr No:6
1st Prize Rs.100000/- 952330
2nd Prize Rs.7000/- 41549
3rd Prize Rs.3500/-
17316 28473 39491 41101 41724
52648 63401 74554 95870 96612
4th Prize Rs.200/-
1100 1444 3122 3398 5582
5807 6346 8295 8484 9806
5th Prize Rs.100/-
1631 2905 3010 5158 5268
7570 8455 9178 9315 9662
6th Prize Rs.50/-
0010 1691 3140 4859 6087 8247
0017 1921 3160 4901 6115 8283
0037 2022 3182 5152 6133 8318
0461 2074 3357 5154 6255 8321
0522 2203 3390 5208 6408 8366
0648 2214 3605 5213 6766 8415
0813 2312 3663 5218 6932 8454
0893 2485 3731 5283 6961 8474
1023 2549 3785 5355 6989 8498
1099 2576 3801 5398 7198 8596
1336 2678 3834 5446 7209 8706
1368 2822 4023 5517 7588 8751
1458 2860 4273 5558 7603 8797
1535 2890 4348 5759 7680 9018
1573 3032 4418 5824 7876 9726
1606 3068 4503 5893 7964
1623 3102 4555 5938 8181




న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో శుక్రవారం 'యాక్ట్ క్రూయిజ్'లో జల విహారం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

## జెపిసి ఏర్పాటు

>> వేతనాలు రద్దుచేసిందని, మదర్సాలకు నిధులునిలిపివేసిందన్నారు. ఈ ప్రభుత్వం ముస్లిం మేలు కోరే సర్కారు కాదన్నారు. రాజ్యాంగాన్ని కాదని వారు ఎలా ముందుకెళతారో చెప్పాలని డిమాండ్‌చేసారు. అలాగే వక్ఫ్‌చట్టాలకు సవరణలు తెచ్చేబిల్లుకు శివసేన థాకరే గ్రూప్ వైఖరి స్పష్టం చేయాలన్నారు. సవరణ బిల్లునుప్రవేశపెట్టిన సమయంలో తొమ్మిది మంది యుబిటి ఎంపిలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారని, ముస్లింల ఓట్లుకోసమే ఓటింగ్‌కు దూరంగా ఉన్నారా అని షిండే శివసేన ఎంపి సంజయ్‌నిరుపమ్ విమర్శించారు.

## బాలుడు మృతి

>> యంలో వీధికుక్క ఎగబడి దాడి చేసింది. బాలుడి ముఖంపై, శరీరంపై కొరికిపడేసింది. చికిత్స నిమిత్తం బాలున్ని నగరంలోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో 15రోజులుగా మృత్యువుతో పోరాడుతూ గురువారం రాత్రి మృతిచెందాడు. బాలుడు మృతి చెందటంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# వచ్చే వారంలో కవితకూ బెయిల్ ఖాయం

## ఆమె 11 కిలోల బరువు తగ్గింది: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఆగస్టు9:** ఢిల్లీ లిక్కర్ కేసు వ్యవహారంలో నిందితురాలిగా ఉన్న కవితకు వచ్చేవారంలో బెయిల్ వస్తుందని అనుకుంటున్నట్లు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కవిత బెయిల్‌కు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. చార్జిషీట్ దాఖలు చేశాక ఇంకా జైల్లో ఉంచాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. మనీష్ సిసోడియాకు బెయిల్ వచ్చిందని సహజంగానే కేజ్రీవాల్,కవితలకు కూడా బయిల్ వస్తుందని అనుకుంటున్నట్లు కెటిఆర్ తెలిపారు. కవిత ఆరోగ్య పరిస్థితిపై కెటిఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. అమె 11 కిలోల బరువు తగ్గారని,బీపీ,ఇతర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కవిత కేసుతో పాటు నామినేటెడ్ ఎమ్మెల్సీలకు సంబంధించి న్యాయనిపుణులను కలిసేందుకు ఢిల్లీ వెళ్లినట్లు వివరించారు. కవితకు బెయిల్ కోరుతూ పిటీషన్ దాఖలు చేసినట్లు కెటిఆర్ వెల్లడించారు. కవితకు బిజెపి బెయిల్ ఇప్పిస్తుందనే కథనాలపై కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కవితకు బిజెపి ఎందుకు బెయిల్ ఇప్పిస్తుంది అని మండిపడ్డారు.

**కవితపై ఛార్జిషీట్ విచారణ వాయిదా**

ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత సహా ఇతర నిందితుల పాత్రను నిర్దేశిస్తూ సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై సిబిఐ ప్రత్యేక కోర్టులో విచారణ మరోసారి వాయిదా పడింది. శుక్రవారం నాడు దీనిపై విచారణ జరగగా తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేస్తూ న్యాయమూర్తి కావేరి బవేజా ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసులో కవితతో పాటు ఇతర నిందితులతరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ కొంత గడువు కావాలని కోరగా ఇందుకు అనుగుణంగా న్యాయమూర్తి ఉత్తర్వులు జారీచేశారు.

**సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటీషన్**

ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్ట్ అయి తీహార్ జైలులో ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఢిల్లీ మద్యం విధానానికి సంబంధించి ఇడి,సిబిఐ నమోదు చేసిన కేసులో బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత దాఖలు చేసిన పిటీషన్లను తిరస్కరిస్తూ జూలై 1న ఢిల్లీ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో బెయిల్ పిటీషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టులో సోమవారం(ఆగస్టు 12) విచారణ జాబితాలో కవిత పిటీషన్ లిస్ట్ అయింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వి. విశ్వనాథన్ ధర్మాసనం విచారణ చేపట్టనుంది. కవితకు బెయిల్ ఇచ్చేందుకు ట్రయల్ కోర్టు,ఢిల్లీ హైకోర్టు ఇదివరకు నిరాకరించాయి. కవితను లిక్కర్ పాలసీ కేసులో మార్చి 15న హైదరాబాద్‌లో ఇడి అరెస్ట్ చేసింది. ఆ తర్వాత తిహార్ జైలులో ఉన్న కవితను ఏప్రిల్ 11న సిబిఐ అరెస్ట్ చేసింది.మ ఈ రెండు కేసుల్లో ఆమెకు కింది కోర్టులు బెయిల్‌ను తిరస్కరించాయి. దాదాపు ఐదు నెలలుగా కవిత తిహార్ జైల్లో ఉంటున్నారు.

# లిక్కర్ స్కాంలో సిసోడియాకు బెయిల్



శుక్రవారం రాత్రి జైలునుంచి బయటకు వస్తున్న సిసోడియా

>> కోర్టు బెయిల్ మంజూరుచేసింది. ఈ సందర్భంగా అటు దర్యాప్తు సంస్థలను, ఇటు దిగువ కోర్టులను కూడా న్యాయమూర్తులు చురకలు వేసారు. బెయిల్ అనేది నియమం అని రాజ్యాంగం ప్రకారం కల్పించిన పవిత్ర హక్కు అని జైలు అనేది ఒక మినహాయింపు అని దిగువకోర్టులు పరిగణించే సమయం వచ్చిందని అన్నారు. జస్టిస్ గవాయి. జస్టిస్ కెవిశ్వనాథ్‌లతో కూడిన బెంచ్ సిసోడియా బెయిల్ పిటిషన్‌ను విచారించి ఆయనకు బెయిల్ మంజూరుచేస్తున్నామన్నారు. ఈకేసులు 493 మంది సాక్షులనుచేర్చారని, వీరిని మొత్తం విచారించాల్సి ఉందని, ఇప్పటికీ విచారణ ప్రారంభం కాలేదని, దిగువకోర్టులో దర్యాప్తు ఏజెన్సీలు ఎప్పటినుంచి విచారణకు సంసిద్ధత వ్యక్తంచేస్తాయో కూడా తెలియదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. ఇలాంటి సందర్భంలో నిందితుడిని బెయిల్ ఇవ్వకుండా పరోక్ష శిక్షకు గురిచేయకూడదని, రాజ్యాంగ హక్కులను సైతం అపహాస్యం చేయడమేనని అన్నారు.

నిందితుడు పాస్‌పోర్టు స్వాధీనంచేయాలని, సాక్షులను ప్రభావితం చేయకూడదని న్యాయమూర్తులు ఆదేశించారు. రూ.10 లక్షల వ్యక్తిగత పూచీకత్తు, ఇద్దరు వ్యక్తుల పూచీతో ఆయన్ను వెంటనే విడుదలచేయాలని కూడా కోర్టు ఆదేశించింది. సిసోడియాను 2023 ఫిబ్రవరి 26వ తేదీన సిబిఐ అరెస్టుచేసింది. రెండు వారాలు గడవక ముందే ఇడి అధికారులు ఆయన్ను అరెస్టు చేసారు. రెండుకేసుల్లోను ఇపుడు ఆయనకు బెయిల్ లభించింది. నిరవధికంగా ఆయన్ను జైలులో నిర్బంధించలేమని, ప్రాసిక్యూషన్ ఇప్పటికీ విచారణకు ఒక నిర్ధారిత తేదీకి సిద్ధం కాలేకపోతోందని అన్నారు. అపరమితంగా నిరంతరంగా జైలులోనే నిర్బంధించడం ఆయనకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులను కాలరాయడమేనని అన్నారు. 18 నెలలు జైలులో ఉన్నారు. విచారణ ఇప్పటికీ ప్రారంభం కాలేదు. అప్పీలుచేసిన పిటిషనర్ వేగవంతమైన విచారణ చేయాలన్న హక్కును కాలరాస్తున్నారని జస్టిస్ గవాయి అన్నారు. పిటిషనర్‌కు సమాజంలో లోతయిన మూలాలున్నాయని బెయిల్ ఇవ్వాల్సిందేనని, అయితే కొన్ని షరతులు తప్పవని అన్నారు. ఒకసందర్భంలో ఈడీ తరపున్యాయవాదిగా ఉన్న అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌విరాజును న్యాయమూర్తులు సూటిగా ప్రశ్నించారు. ఈకేసులో మీకు ఎక్కడైనా ముగింపు లభిస్తుందా అని ప్రశ్నించారు. అభియోగాలు రూపొందించిన నెలరోజుల్లోపు విచారణ ప్రారంభిస్తారని రాజు చెప్పారు. ఈకేసులో సిసోడియాకు కూడా కఠిన నిబంధనలు విధించారు. పాస్‌పోర్టు అందచేయడంతోపాటు ప్రతి సోమవారం దర్యాప్తు అధికారి వద్దకు హాజరు కావాలని సూచించారు. సాక్ష్యాలు తారుమారు చేయాలనిచూస్తే మళ్లీ జైలుకే వెళ్లాల్సి ఉంటుందని కూడా హెచ్చరించింది. సిసోడియా విడుదలతో ఆప్‌కు సంబంధించి ఇప్పటివరకూ ఇద్దరు ముఖ్యనేతలు విడుదలయ్యారు. ఇపుడు కేవలం అరవింద్‌కేజ్రీవాల్ ఒక్కరే ఉన్నారు. ఆయనసైతం బెయిల్‌కోసం పిటిషన్లు వేసిన సంగతి తెలిసిందే.

**సిసోడియా జైలునుంచి విడుదల**

ఆప్ నేత మాజీ డిప్యూటి సిఎం మనిష్ సిసోడియా తీహార్ జైలునుంచి శుక్రవారం సాయంత్రం విడుదలయ్యారు. సుప్రీంకోర్టు మంజూరుచేసిన బెయిల్ ఉత్తర్వులు జైలు అధికారులకు చేరిన వెంటనే సిసోడియాను విడుదలచేసారు. సిసోడియా 18 నెలల జైలు ఆయనకు బెయిల్ తిరస్కరణ న్యాయాన్ని అపహాస్యం చేసినట్లుగా ఉందని సుప్రీం వ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే.



## క్రికెటర్ సిరాజ్‌కు ఇంటి స్థలం ఇచ్చిన ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు9:** టి20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టు సభ్యుడు,పేసర్ మహ్మద్ సిరాజ్‌కు ఇంటి స్థలం కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జూబ్లీ హిల్స్‌లో 600 చదరపు గజాల స్థలాన్ని కేటాయించింది. టి20 ప్రపంచకప్ సాధించిన తర్వాత హైదరాబాద్ చేరుకున్న సిరాజ్... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశాడు. ఆయనకు టీమ్ ఇండియా జెర్సీని కూడా బహూకరించాడు. సిరాజ్‌ను అభినందించిన సిఎం... హైదరాబాద్‌లో ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

## వారం - వర్జ్యం

తేది : 10-08-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
షష్ఠి తె.5.45
చిత్త తె.5.48
వర్జ్యం ఉ.11.45-1.33
దు.ఉ.5.57-7.36,
శుభసమయం : ఉ.7.40-8.30,
సా.3.40-4.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** మీ నైపుణ్యానికి గుర్తింపు పొందుతారు. ఇంటర్వ్యూలకు హాజరవుతారు. వస్తులాభం.

**వృషభం :** దీర్ఘకాలిక సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మిథునం:** స్థలాలు, భవనాల కొనుగోలు చేస్తారు. బంధువుల నుండి శుభవార్తలు వింటారు.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. అనుకోని అతిథుల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**సింహం:** కీలక వ్యవహారాలు అనుకున్న రీతిలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును.

**కన్య :** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఇంటా బయటా అనుకూలం.

**తుల :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయట పడతారు. ఉద్యోగాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**వృశ్చికం:** కుటుంబసభ్యుల సలహాతో భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు. మెలకువ అవసరం.

**ధనుస్సు:** గృహ నిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది.

**మకరం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. వివాదాలకు దూరంగా వుండండి.

**కుంభం:** సోదరుల నుండి విలువైన సమాచారం అందుతుంది. క్రయ విక్రయాలలో లాభాలు.

**మీనం :** మిత్రుల ద్వారా కొన్ని సమస్యలు ఎదురై చికాకులు కలిగిస్తాయి. వివాదాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బంగ్లా చీఫ్ అడ్వయిజర్‌గా యూనస్ పాలన షురూ

## 15 మంది సభ్యులకు మంత్రిత్వ శాఖలు కేటాయింపు



**ఢాకా, ఆగస్టు 9:** బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహ్మద్ యూనస్ తన కొత్త కేబినెట్‌కు పోర్టుఫోలియోలు కేటాయించారు. ఆయనతోపాటు 15 మందిని సలహా మండలి సభ్యులుగా నియమించుకున్న సంగతి తెలిసిందే. వీరందరికీ 27 మంత్రిత్వ శాఖలను కేటాయించారు. విదేశాంగ శాఖను దౌత్యవేత్తపరంగా మంచి కెరీర్ ఉన్న మహ్మద్ తౌహీద్ హుస్సేన్‌కు అప్పగించారు. రక్షణ శాఖను యూనస్ తన వద్దనే ఉంచుకున్నారు. ప్రధాని పదవికి సమాన హోదాతో ఉన్న చీఫ్ అడ్వయిజర్‌గా ఆయన కొనసాగుతారు. ఇతర సలహాదారులు విద్యార్థి నేతలు, మిలిటరీ, స్థానిక సంస్థల ప్రతినిధులను సంప్రదించిన తర్వాత ఎంపిక చేసారు. యూనస్ 27 మంత్రిత్వ శాఖలను కూడా పర్యవేక్షిస్తారు. రక్షణ శాఖ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, విద్యా, ఇంధన శాఖ, ఆహారం, జలవనరులు, సమాచార మంత్రిత్వ శాఖలు ఆయన వద్దనే ఉన్నాయి. రిటైర్డ్ ఆర్మీ బ్రిగేడియర్ జనరల్ ఎం షఖావత్ హుస్సేన్‌కు హోం శాఖను అప్పగించారు. కోల్‌కతాలో 2001 నుంచి 2005వరకూ బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషనర్‌గా పనిచేసారు.

బంగ్లా విదేశాంగ కార్య దర్శిగా 2006 నుంచి 2009 వరకూ పనిచేసారు. బంగ్లాదేశ్ బ్యాంకు మాజీ గవర్నర్ సలాహుద్దీన్ అహ్మద్‌కు ఫైనాన్స్, ప్లానింగ్ మంత్రిత్వ శాఖలు కేటాయిస్తే మాజీ అటార్నీ జనరల్ ఎఫ్ హసన్ ఆరిఫ్‌కు స్థానిక ప్రభుత్వాల మంత్రిత్వ శాఖను కేటాయించారు.

ఇక విద్యార్థి నేతలుగా ఉన్న నహీద్ ఇస్లామ్, ఆసిఫ్ మహ్మూద్‌లకు కూడా కొన్ని శాఖలిచ్చారు. టెలికమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖలను అప్ప గించారు. ఇక ముందురోజు ప్రమాణ స్వీకారానికి ముగ్గురు సభ్యులు రాలేదు. వీరికిసైతం మంత్రిత్వశాఖలు కేటాయించేందుకు నిర్ణయించారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
**1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD**
O.A No.973 OF 2023

AXIS BANK LIMITED ....APPLICANT
AND
RADHIKA AUTOMABILES ...Defendent(s)

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**1.RADHIKA AUTOMOBILES REPRESENTED** by its proprietor Plot No.5/2A,555,Vidyuth Nagar, near Sub Station Hyderabad Road, Nalgonda -508001 Phone:9533211888
**2.KALAGARA VENKATA SIVARAM KRISHNA, S/O VASANT KUMAR KALAGARA**, Aged:Major, Occ: Business, Plot No.105C,Block Aditya DSR Lake Side Apartment Near KFC,vinayak Nagar, Gachibowli Hyderabad-500032. Phone:9533211888
...Defendants

Please take the summons inthe above **O.A.No.973 of 2023** filled by the Applicant for Recovery of mony of **Rs.27,75,047/-** against you.The Hon'ble Tribunal ordered summons to you by the way of paper publication in"VARTHA"Telugu Daily,Hyderabad Distict Edition newspaper and posted the matter to

In accordance with sub-section(4) of section 18 of the Act, you,the Defentants are directed as under;
i) To show cause within thirth days of thr service of summons as to why relief prayed for should not to granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of thr qrginal application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing ans disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by of sale , lease or otherwise,execpt in the ordinary course of his business any of assets and properties specified or disclosed under serial number 3A of the orginal application without the prior approval of thr Tribunal;
v) You shall be liable to account for the sale proceeds relized by sale of secured assets of other assets and properties in the ordinay courseof business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereny required to show cause on **13-09-2024 at 10.30 a.m** at Debts Recovery Tribunal-II, 1st Floor,Triveni Complex, Abids, Hyderabad-500001,in person or by an advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
**Given under my hand and seal of theis Tribunal on this day of 05th of August 2024.**
(By order of the court))
Asst. Registrar
Debts Recovery Tribunal - II, Hyderabad.



**BEFORE THE HON'BLE DEBTS REOCVERY TRIBUNAL - II**
**1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD**
O.A.No. 960 OF 2023

AXIS BANK LIMITED ....APPLICANT
AND
INDEPENDENT QUALITATIVE ASSESSORS GILDE PRIVATE LIMITED ...Defendant(s)

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To, **1. INDEPENDENT QUALITATIVE ASSESSORS GILDE PRIVATE LIMITED** Rep by its Managing Director, Suit No. 504, 5th Floor, VV Vintage Boulevard, Rajbhavan Road, Hyderabad - 500 082. Phone: 9100401893.
**2. DAMODAR AVELI, S/O. BUJANGA RAO AVELI,** Age: 41 Years, Occ: Business Plot No. 187 & 188, 3rd Floor, white building, New Green City, Dudvel, Hyderabad, Phone: 7997011119.
Also at: Damodar Aveli, S/o. Bujanga Rao Aveli, Age: 41 Years, Occ: Business 2-128, Vasanthapur Geesukond Mandal, Dharmaram, Warangal - 506 330. Telangana Phone: 7997011119.
**3. LAVANYA AVELI, W/O. DAMODAR AVELI,** Age: 35 Years, Occ: Business Plot No. 187 & 188, 3rd Floor, White Building, New Green City, Dudvel, Hyderabad, Phone: 7997011119.
...Defendants

Please take the summons in the above O.A. No. 960 of 2023 filed by the Applicant for Recovery of money of **Rs. 32,10,761/- Ps.** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VARTHA" Telugu Daily, Hyderabad District Edition newspaper and posted the matter to.

In accordance with sub- section(4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original Application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank of financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **13-09-2024 at 10:30** am at Debts recovery Tribunal - II, 1st floor, Triveni complex, Abids, Hyderabad - 500001. In person or by an advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribuanl on this day 5of August, 2024.
(By order of the court))
Asst. Registrar
Debts Recovery Tribunal - II, Hyderabad.


# గురుకుల పాఠశాలలో విద్యార్థి మృతి



## మరో ఇద్దరికి అస్వస్థత

### 13 రోజుల వ్యవధిలోనే మరో విద్యార్థి మృతి

### భయంతో హాస్టల్ నుండి ఇళ్లకు వెళ్లిపోయిన విద్యార్థులు

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్‌లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో 13 రోజుల వ్యవధిలోనే వరుస విద్యార్థుల మర ణాలు విద్యార్థులను, తల్లిదండ్రులను ఆందోళన గురిచేస్తున్నాయి. పెద్దాపూర్ గురుకుల పాఠ శాలలో శుక్రవారం తెల్లవారుజామున మరో ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు లోనవగా, అనిరుద్ అనే విద్యార్థి మృతి చెందగా, మరో ఇద్దరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గత నెల 26న రాజారపు గణాధిత్య మృతి చెందగా, మరో ఇద్దరు అస్వస్థతకు గురై వారంరోజులు హైదరాబాద్‌లో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి తిరిగి వచ్చారు. ఆ ఘటన మరవక ముం దే పాఠశాలలో ఇక విద్యార్థి మృతి చెందగా మరో ఇద్దరు అస్వస్థతకు గురవడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపుతుంది. సంఘటనకు గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల నిర్లక్ష్యమేనని బంధు వులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల లోని వసతులు సరిగా లేకపోవడంతో విద్యార్థులు మరణిస్తున్నారని, తమ పిల్లల పరిస్థితి ఏమిటని అధికారులను తల్లిదండ్రులు ప్రశ్ని స్తున్నారు. పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్‌కు చెందిన ఎలమదాల అనిరుద్ (11), జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్‌కు చెందిన మొండి మోక్షిత్, మల్యాల మండలంలోని తాటిపెల్లికి చెందిన హేమంత్ ఆరోతరగతి చదువు తున్నారు. అనిరుద్ గురువారం రాత్రి తోటి విద్యార్థులతో కలిసి నిద్రపోయి ఆ తర్వాత అస్వస్థతకు గురయ్యాడు. శుక్రవారం ఉదయం 5.30 గంటలకు విద్యార్థులను నిద్రలేపడానికి పీఈటీ వెళ్లగా కడుపు నొప్పిగా ఉందని అనిరుద్, మోక్షిత్‌లు తెలిపారు. వెంటనే కేర్ టెకర్ అనిరుద్ తల్లికి ఫోన్‌లో సమాచారం అందజేసి కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు బాలుడికి చికిత్స అందించిన అనంతరం విష మంగా ఉందని తెలపగా.. వెంటనే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే అనిరుద్ మృతి చెంది నట్లు నిర్ధారించారు. మోక్షిత్ పరిస్థితి కూడా విషమంగా ఉండడంతో నిజా మాబాద్ ఆసుపత్రికి తరలిస్తుండగా విద్యార్థి పరిస్థితి విషమించకుండా ముం దుగానే పాయిజన్ ట్రీట్మెంట్ తీసుకుని వెళ్లాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ సూచనలు మేరకు ఆర్మూర్‌లో ట్రీట్మెంట్ తరువాత నిజామాబాద్‌కు తరలించారు. పాఠశాలలో మరో విద్యార్థి కళ్లు తిరిగుతున్నాయని కింద పడిపోయాడు. మెట్‌పల్లి ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

# సిసోడియా బెయిల్‌పై మంత్రి అతిషి భావోద్వేగం

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో అరెస్టు అయిన ఆప్ నేత మాజీ డిప్యూటీ సిఎం మనిష్ సిసోడియాకు సుప్రీం ధర్మాసనం బెయిల్ మంజూరుచేసిన సంగతి తెలిసిందే. సిసోడియాకు బెయిల్ రావడంపై ఆప్ నాయకులు న్యాయం గెలిచిందని హర్షం వ్యక్తంచేసారు. ఢిల్లీ విద్యాశాఖ మంత్రి అతిషి తీవ్ర ఉద్వేగానికి లోనయి కన్నీటి పర్యంతం అయ్యారు. ఒక స్కూలులో జరిగిన కార్యక్రమంలో విద్యా మంత్రిగా అతిషి పాల్గొని ప్రసంగిస్తున్న తరుణంలో బెయిల్‌వచ్చిన సమా చారం తెలుసుకుని తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. నిర్వా హకులు మంచినీళ్లు ఇవ్వగా కొంత తాగారు ఆ తర్వాత కూడా చాలా బాధపడ్డారు. ఆ తర్వాత మాట్లాడారు. మనీష్ సిసోడియాజీకి బెయిల్ వచ్చింది. ఎట్టకేలకు ఈరోజు సత్యం గెలిచింది. ఢిల్లీ విద్యార్థులు విజయం సాధించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను మనిష్ సిసోడియా అందచేసారు. ఢిల్లీ విద్యాశాఖ మంత్రిగా సిసోడియా పనిచేసారు. విద్యా విధానంలో సమూల మార్పులనుతీసుకొచ్చిన సంగతి తెలిసిందే. తప్పుడు కేసులో సిసోడియాను ఇరికించారు. ఢిల్లీ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఆయన తపించారు. ఈరోజు మనకు ఎంతో ఆనందం కలిగిందని, మళ్లీ విద్యా వ్యవస్థకు మంచిరోజులు వచ్చినట్లు అయింది, అలాగే లిక్కర్ కేసునుంచి సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కూడా బయటికి వస్తారు. ఇది ముమ్మాటికీ నిజం ఢిల్లీప్రజల విజయం అని లోపల వస్తున్నదుఃఖాన్ని ఆపుకుని అతిషి మాట్లాడారు.


**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGAREDDY DISTRICT AT HAYATHNAGAR**
**IN**
**O.S.No.604 OF 2024**

Between:
1. Samala Ramakrishna S/o Samala Venkaiah,Age 74 years, Occ: Retd.Govt.Employee
2. Samala Arvind Kumar, S/o Samala Ramakrishna, Age 49 years, Occ: Kirana Shop Owner
3. Samala Naveen Kumar, S/o Samala Ramakrishna, Age 43 years, Occ: Real Estate

All three are resident of H.No.1-62, Shanthi Nagar, Vanasthalipuram, Hayathnagar, Rangareddy District, Telangana, 500070.
4. G. Srikala, C/o G.Chandra Sekhar, Age 46 years, Occ: Housewife, R/o H.No.5-9-469/69 ( western part ), Sri Krish Enclave, Yapral village and Mandal, Medchal-Malkajgiri, Telangana, 500087.
...Plaintiffs

AND

1. Mandal Revenue Officer, Abdullapurmet, Rangareddy District, Telangana.
2. Mandal Revenue Officer, Hayathnagar, Rangareddy District, Telangana
3. All Concerned. ...Defendants

To,
**ALL CONCERNED**

Take notice that the Plaintiffs have filed the above suit to declare them as legal heirs of deceased Late Samala Sheshikala who died on 05-02-2023 and the suit stands posted to 09-09-2024. If any person or persons having any Objections or Claims they may appear before the above court on 09-09-2024 at 10:30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

**SCHEDULE OF SUIT SCHEDULE PROPERTY A**

Plot No.5 (Western Part) in Survey No.645/1 admeasuring 189 Sq.Yards or 158 Sq.Mtrs, situated at Amberpet Kalan Village, Hayathnagar Revenue Mandal Presently Abdullapurmet Mandal, under Amberpet Gram Panchayat, Registration sub District, Hyderabad East, Rangareddy District, and

**SCHEDULE OF SUIT SCHEDULE PROPERTY B**

Plot No.31/A, admeasuring 80 Sq.Yards, or equivalent to 66.88 Sq.Mtrs, in survey No.274 of Arunodaya Nagar, Ward No.4, Block No.7 situated at Bhag Hayathnagar Village, Hayathnagar Revenue Mandal, Under L.B.Nagar Municipality, Registration Sub-District, Hyderabad East Rangareddy District

**(BY ORDER OF THE COURT)**
**P.V.YADAGIRI SHARMA**
**ADVOCATE**
Phone: 9010686000/9505686000
(COUNSEL FOR THE PLAINTIFFS)



**గిడ్డంగుల అభివృద్ధి మరియు క్రమబద్ధీకరణ అథారిటీ**
**(భారత ప్రభుత్వం)**

ఫైల్ నం. A-12024/1/2024-A మరియు F తేది: 01.08.2024

**విషయం : WDRA లో కాంట్రాక్చుయల్ ప్రాతిపదికన కన్సల్టెంట్‌ల నియామకం**

WDRA లో కన్సల్టెంట్‌ల యొక్క స్థానాలకు రిటైర్ అయిన ప్రభుత్వ/కేంద్ర మరియు రాష్ట్ర PSU అధికారుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నది.

| క్ర.సం. | ఉద్యోగం పేరు | ఖాళీల సంఖ్య |
|---|---|---|
| 1. | సీనియర్ కన్సల్టెంట్ (టెక్నికల్) | 01 |
| 2. | కన్సల్టెంట్ (టెక్నికల్) | 01 |
| 3. | కన్సల్టెంట్ (బ్యాంకింగ్) | 01 |
| 4. | కన్సల్టెంట్ (వేర్‌హౌసింగ్) | 01 |
| 5. | కన్సల్టెంట్ (అస్సేయింగ్) | 01 |
| 6. | జూనియర్ కన్సల్టెంట్ (A&F) | 01 |

2. పై కన్సల్టెంట్‌ల నియామకానికి అర్హతా ప్రమాణం, నియమాలు మరియు నిబంధనలు వగైరాలు WDRA యొక్క వెబ్‌సైట్ www.wdra.gov.in పై అందుబాటులో ఉన్నాయి. దరఖాస్తులు కంప్యూటర్‌లు మరియు టైపింగ్ పనిలో పనిచేసే ప్రావీణ్యం కలిగి వుండవలెను.

3. ఆసక్తి గల అభ్యర్థులు, అర్హతా ప్రమాణాలు నెరవేర్చగలిగిన వారు వారి దరఖాస్తులను నిర్దేశిత నమూనాలో సీల్డ్ కవర్‌లో, కవర్ పైన "కాంట్రాక్ట్ ప్రాతిపదికన కన్సల్టంట్‌ల ఎంపిక" అని రాసి డైరెక్టర్ (Admin & Finance) వేర్‌హౌసింగ్ డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేటర్ అథారిటీ, NCUI బిల్డింగ్, సిరి ఇనిస్టిట్యూషనల్ ఏరియా, ఆగస్ట్ క్రాంతి మార్గ్, హౌజ్ ఖాస్, న్యూఢిల్లీ–110016కు ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో ప్రచురణ తేదీ నుండి 30 రోజుల వ్యవధిలోపుగా దాఖలు చేయవచ్చును.

సం/- (నవనీత్ సాంధు)
డిప్యూటీ డైరెక్టర్ (A.F.&C)

CBC 08109/12/0003/2425



**తెలంగాణ ప్రభుత్వం**
**(పోలీస్ విభాగం)**

ఇ-టెండర్ నెం. SS-I/148/STORES/CYB/2024 తేది: 09.08.2024

సైబరాబాద్ ట్రాఫిక్ శాఖ కొరకు ఫోల్డబుల్ ఐరన్ బ్యారికేడ్స్ (100) నం.ల సరఫరా నిమిత్తం అధీకృత OEM పంపిణీదారులు/డీలర్‌లు/ ఛానల్ భాగస్వాముల నుండి బిడ్స్ కోరబడుతున్నవి. టెండర్ అప్‌లోడింగ్‌కు మొదటి తేదీ 12.08.2024 సా.04.30గం. నుండి మరియు ఆన్‌లైన్ టెండర్ అప్‌లోడింగ్ యొక్క చివరి తేదీ: 22.08.2024 సా.5.00గం. 23.08.2024న టెండర్ తెరవబడును.

సం/-. కమిషనర్ ఆఫ్ పోలీస్ తరపున, సైబరాబాద్.

DIPR.No.2736-PP/CL/Advt/1/2024-25 తేదీ: 09.08.2024



**తెలంగాణ ప్రభుత్వం**
**బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం, మేడ్చల్ జిల్లా**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన**

లేఖ నెం. MCB/E1/04/2024-25 తేది: 08.08.2024

బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్‌లో ఇందిరానగర్ జంక్షన్ అభివృద్ధి కొరకు రూ.20.00 లక్షలు అంచనా మొత్తంతో చేపట్టడానికి నమోదిత కాంట్రాక్టరుల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్లాట్ ఫాం http://tender.telangana.gov.in పై ఆన్‌లైన్ టెండర్‌లు ఇందుమూలంగా కోరబడుతున్నవి. ఈ క్రింది తేదీల యొక్క షెడ్యూల్‌లో ఇ-ప్రొక్యూర్‌మెంట్ నుండి దర్శించవచ్చును. 1. బిడ్ యొక్క ప్రారంభం : 08.08.2024 మ.12.00 వద్ద. 2. బిడ్ ముగింపు : 14.08.2024 మ.12.00 వద్ద. 3. బిడ్ మూల్యాంకన : 14.08.2024 మ.12.30 వద్ద. ఏ ఇతర వివరాలకైనా మీరు కార్యాలయ వేళలలో క్రింది సంతకందారుని సంప్రదించవచ్చును. నోటీస్ బోర్డ్‌పై ప్రతి వుంచడమైనది.

సం/-. కమిషనర్, బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్.

DIPR.No.2719-PP/CL/Advt/1/2024-25 తేదీ: 09.08.2024



**నేషనల్ హైవేలు & మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్**
**(భారత ప్రభుత్వరంగ సంస్థ)**

NHIDCL BUILDING INFRASTRUCTURE - BUILDING THE NATION · BHARATMALA ROAD TO PROSPERITY · Azadi Ka Amrit Mahotsav

కార్పొరేట్ కార్యాలయం : మొదటి అంతస్తు, టవర్ A, వరల్డ్ ట్రేడ్ సెంటర్, నౌరోజీనగర్, న్యూఢిల్లీ-110029

F.No. NHIDCL/2(22)/Rectt. Tech. & others/2024/HR తేది : 10.08.2024

నేషనల్ హైవేస్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, (NHIDCL) భారత ప్రభుత్వం, రోడ్ రవాణా & హైవేల మంత్రిత్వశాఖ అధీనంలోని కేంద్ర ప్రజారంగ సంస్థగా, క్రింద పేర్కొనబడిన ఉద్యోగ ఖాళీలను డిప్యూటేషన్/కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ నిమిత్తం ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులు కోరుతోంది.

| క్ర. సం. | ఉద్యోగాల పేరు | ఖాళీల సంఖ్య * | CDA నమూనాలో పే మేట్రిక్స్ లెవెల్ |
|---|---|---|---|
| 1. | జనరల్ మేనేజర్ (LA & Coord.) | 04 | పే మేట్రిక్స్ లెవెల్ - 13 ( రూ. 1,23,100-2,15,900) |
| 2. | డిప్యూటీ జనరల్ మేనేజర్ (T/P) | 21 | పే మేట్రిక్స్ లెవెల్ - 12 (రూ. 78,800-2,09,200) |
| 3. | డిప్యూటీ జనరల్ మేనేజర్ (భూసేకరణ & సమన్వయం) | 12 | పే మేట్రిక్స్ లెవెల్ - 12 ( రూ.78,800-2,09,200). |
| 4. | మేనేజర్ (T/P) | 46 | పే మేట్రిక్స్ లెవెల్ - 11 ( రూ. 67,700-2,08,700) |
| 5. | మేనేజర్ (భూసేకరణ & సమన్వయం) | 15 | పే మేట్రిక్స్ లెవెల్ - 11 ( రూ. 67,700-2,08,700) |
| 6. | మేనేజర్ (లీగల్) | 01 | పే మేట్రిక్స్ లెవెల్ - 11 ( రూ. 67,700-2,08,700) |
| 7. | మేనేజర్ (HR/విజిలన్స్) | 03 | పే మేట్రిక్స్ లెవెల్ - 11 ( రూ. 67,700-2,08,700) |
| 8. | డిప్యూటీ మేనేజర్ (T/P) | 58 | పే మేట్రిక్స్ లెవెల్ - 10 ( రూ. 56,100-1,77,500) |
| 9. | డిప్యూటీ మేనేజర్ (HR) | 01 | పే మేట్రిక్స్ లెవెల్ - 10 ( రూ. 56,100-1,77,500) |
| 10. | డిప్యూటీ మేనేజర్ (ఫైనాన్స్) | 06 | పే మేట్రిక్స్ లెవెల్ - 10 ( రూ. 56,100-1,77,500) |
| 11. | అసిస్టెంట్ మేనేజర్ (HR) | 03 | పే మేట్రిక్స్ లెవెల్ - 8 ( రూ. 47,600-1,51,100/-) |
| 12. | అసిస్టెంట్ మేనేజర్ (ఫైనాన్స్) | 13 | పే మేట్రిక్స్ లెవెల్ - 8 ( రూ. 47,600-1,51,100/-) |
| 13. | జూనియర్ మేనేజర్ (ఫైనాన్స్) | 15 | పే మేట్రిక్స్ లెవెల్ -7 (రూ. 44,900-1,42,400) |
| 14. | జూనియర్ మేనేజర్ (HR) | 07 | పే మేట్రిక్స్ లెవెల్ -7 (రూ.44,900-1,42,400) |
| 15. | ప్రిన్సిపల్ ప్రైవేట్ సెక్రటరీ (NHIDCL HQrs వద్ద) | 01 | పే మేట్రిక్స్ లెవెల్ -11 ( రూ. 67,700-2,08,700/-) |
| 16. | పర్సనల్ అసిస్టెంట్ (NHIDCL HQrs వద్ద) | 07 | పే మేట్రిక్స్ లెవెల్ -7 7వ CPC యొక్క ( రూ. 44,900-1,42,400/-) |

* NHIDCL వెబ్‌సైట్ www.nhidcl.com వద్ద సవివర ప్రకటనను చూడవచ్చు.

కల్నల్. వివేక్ జైన్ (రిటైర్డ్)
డిప్యూటీ జనరల్ మేనేజర్ (HR)

CBC 37112/12/0003/2425

**మౌలిక సదుపాయాల నిర్మాణమే, జాతిని నిర్మించడం**



**బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్**
**భారతప్రభుత్వం వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ మంత్రిత్వ శాఖ (వినియోగదారుల వ్యవహారాల విభాగం)**
**మనక్ భవన్, 9 బహదూర్ షా జఫర్ మార్గ్**
**న్యూఢిల్లీ-110002**

सत्यमेव जयते

## ప్రకటన నం. 03/2024/HRD (డిప్యూటేషన్)

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (BIS), భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ అధీనంలోని ఒక చట్టబద్ధమైన సంస్థగా నేషనల్ స్టాండర్డ్స్ బాడీ ఆఫ్ ఇండియా అయివున్నది. దేశంలో ప్రమాణీకరణ, ఉత్పత్తి మరియు సిస్టమ్ ధ్రువీకరణ, బంగారం/వెండి ఆభరణాల అధికారయుత ప్రమాణ గుర్తింపు, ప్రయోగశాల పరీక్ష వంటి రంగాల కార్యకలాపాలను చేపడ్తుంది. అంతర్జాతీయ స్థాయిలో BIS ప్రమాణీకరణ మరియు ధ్రువీకరణకు కూడా బాధ్యత వహిస్తోంది.

BIS, వ్యవసాయ రంగంలో ఈ క్రింద పేర్కొన్న ఉద్యోగాలకు డిప్యూటేషన్‌పై 03 ఖాళీలు భర్తీ కొరకు, కేంద్ర ప్రభుత్వ/రాష్ట్ర ప్రభుత్వ/యూనివర్సిటీలు/గుర్తింపుగల పరిశోధనా సంస్థలు/చట్టబద్ధమైన/స్వతంత్ర సంస్థలు/PSU లలో పనిచేసే సైంటిస్ట్‌లు లేదా టెక్నాలజిస్ట్‌ల నుండి దరఖాస్తులు కోరుతోంది.

i) సైంటిస్ట్–C 7వ CPC ప్రకారం పే మేట్రిక్స్ యొక్క లెవెల్-11లో
ii) సైంటిస్ట్–D 7వ CPC ప్రకారం పే మేట్రిక్స్ యొక్క లెవెల్-12లో

1. కావలసిన అర్హత మరియు అనుభవం

| ఉద్యోగం పేరు | డిప్యూటేషన్ కోరకు విద్యార్హతలు | డిప్యూటేషన్ కోరకు అనుభవం |
|---|---|---|
| సైంటిస్ట్–C | ముఖ్యాంశం : గుర్తింపుగల యూనివర్సిటీ/సంస్థ నుండి వ్యవసాయంలో బ్యాచిలర్ డిగ్రీ మరియు క్రింద పేర్కొన్న ఏదైనా విభాగంలో మాస్టర్ డిగ్రీ కలిగి 60% మార్కులతో (షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల వారికైతే 50% మార్కులు) i) అగ్రోనమి ii) భూసార సైన్స్‌లు/సోయిల్ సైన్స్ & అగ్రికల్చరల్ కెమిస్ట్రీ iii) అగ్రికల్చరల్ ఎంటొమోలజీ/ఎంటొమోలజీ iv) అగ్రికల్చరల్ కెమికల్స్ /కెమిస్ట్రీ | (a) i) రెగ్యులర్ ప్రాతిపదికపై పోలికకలిగిన ఉద్యోగం చేస్తుండడం లేదా ii) పే మేట్రిక్స్ (రూ.56100-177500) లెవెల్ 10లో రెగ్యులర్ ప్రాతిపతికన నియామకం తర్వాత ఇవ్వబడిన గ్రేడ్‌లో అయిదు సంవత్సరాల సర్వీస్‌తో లేదా సమానం, మరియు (b) ప్రామాణీకరణ లేదా నాణ్యతకు హామీ లేదా పరీక్ష లేదా ఉత్పత్తి లేదా డిజైన్ లేదా పరిశోధనారంగంలో నాలుగు సంవత్సరాల అనుభవం కలిగి వుండటం |
| సైంటిస్ట్–D | కావలసినది: గుర్తింపు పొందిన యూనివర్సిటీ/సంస్థ నుంచి డాక్టొరేట్ డిగ్రీ | (a) (i) రెగ్యులర్ ప్రాతిపదికపై పోలిక కలిగిన ఉద్యోగం చేస్తుండడం లేదా (ii) పేమేట్రిక్స్ (రూ.67,700-208700) లెవెల్ 11లో రెగ్యులర్ ప్రాతిపదికన నియామకం తర్వాత ఇవ్వబడిన గ్రేడ్‌లో అయిదు సంవత్సరాల సర్వీస్‌తో లేదా సమానం మరియు. (b) ప్రామాణీకరణ లేదా నాణ్యతకు హామీ లేదా పరీక్ష లేదా ఉత్పత్తి లేదా డిజైన్ లేదా పరిశోధన రంగంలో ఎనిమిది సంవత్సరాల అనుభవం కలిగి వుండటం. |

2. జీత భత్యాలు : 7వ CPC ప్రకారం పే మేట్రిక్స్‌లో లెవెల్-11లో సైంటిస్ట్-C ఉద్యోగానికి, అదే 7వ CPC ప్రకారం పే మేట్రిక్స్‌లో లెవెల్ 12లో సైంటిస్ట్-D ఉద్యోగాలకు ఇంటి అద్దె మరియు రవాణా ఎలొవన్స్ కేంద్ర ప్రభుత్వ రేట్స్ ప్రకారం, పెన్షన్ కంట్రిబ్యూషన్, గ్రాట్యుటీ, మెడికల్ రియంబర్స్‌మెంట్ మరియు ఇతర LTC ప్రయోజనాలు బ్యూరో నిబంధనల ప్రకారం వుంటాయి.
3. డిప్యూటేషన్ యొక్క కాలం : 02 సంవత్సరాలు
4. గరిష్ఠ వయోపరిమితి : 56 సంవత్సరాలు (దరఖాస్తు యొక్క చివరి తేదీగా)
5. స్థావరం : ఢిల్లీ - NCR
6. ఎల్లా దరఖాస్తు పెట్టాలి : అనుబంధం I లో ఇవ్వబడిన నిర్దేశిత నమూనాలో దరఖాస్తుదారుడు ఏ కేటగిరీకి చెందినదైనా, ఆ ఉద్యోగానికి అవసరమైన అర్హతా ప్రమాణం నెరవేర్చగలిగినవారు వారి దరఖాస్తులను ప్రోపర్ ఛానల్ ద్వారా "హెడ్ (HRD) బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, మనక్ భవన్, 9 బహదూర్ షా జఫర్ మార్గ్, న్యూఢిల్లీ- 110002" కు వయస్సు, అర్హతలు, మరియు అనుభవం సంబంధించిన ధ్రువీకరణ పత్రాల ఎటెస్టెడ్ కాపీలతో సహా చేరేటట్లుగా పంపవలెను.
7. BIS వెబ్‌సైట్ www.bis.gov.in పై సవివర ప్రకటన అందుబాటులో ఉంది. దరఖాస్తులు 10.08.2024 నుండి ప్రారంభించబడి, అంగీకరించబడతాయి. చివరి తేదీ 23.09.2024 అయివున్నది. దరఖాస్తు ఫారం ఎన్వలప్‌పై కుడి చేతి వైపు మూల "సైంటిస్ట్-C/సైంటిస్ట్-D ఉద్యోగానికి దరఖాస్తు" అని రాసి దానిని రిజిస్టర్డ్ పోస్ట్/స్పీడ్ పోస్ట్ ద్వారా మాత్రమే పంపవలెను. ఎటువంటి పరిస్థితులలో ఏ ఇతర సాధనం/ పద్ధతి ద్వారా దాఖలు చేసే దరఖాస్తులు అంగీకరించబడవు.
8. దరఖాస్తు ఫీజు : నిల్
9. ఎటువంటి కారణం చెప్పనక్కర్లేకుండానే, BIS ఈ ప్రోసెస్‌ను సవరింపు/రీషెడ్యూల్/రద్దు/సస్పెండ్‌కు హక్కు రిజర్వ్ అయివున్నది. BIS యొక్క నిర్ణయం ఫైనల్ మరియు ఈ విషయమై ఎటువంటి విన్నపాలు పరిగణించబడవు.

తేదీ : 10 ఆగస్టు 2024
ప్రదేశం : న్యూఢిల్లీ
సం/-
హెడ్ (HRD)
బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్

CBC 08103/12/0008/2425



**నేషనల్ హైవేలు & మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్**
**(భారత ప్రభుత్వరంగ సంస్థ)**

కార్పొరేట్ కార్యాలయం : మొదటి అంతస్తు, టవర్ A, వరల్డ్ ట్రేడ్ సెంటర్, నౌరోజీనగర్, న్యూఢిల్లీ-110029

F. No. NHIDCL/2(23)/Rectt.ED(T/P)/2024/HR తేది : 10.08.2024

నేషనల్ హైవేస్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, భారత ప్రభుత్వం రోడ్ రవాణా & హైవేల మంత్రిత్వశాఖ అధీనంలో భారత ప్రభుత్వంచే ఒక కార్పొరేషన్‌గా నెలకొల్పబడి ఈశాన్య ప్రాంతంలోను మరియు పొరుగు దేశాలతో అంతర్జాతీయ సరిహద్దులు పంచుకొనే ప్రాంతాలలో, జాతీయ రహదారుల నిర్మాణం/ఉన్నతీకరణ/వెడల్పు చేయడంలో త్వరితంగా అడుగులు వేయడానికి నెలకొల్పబడింది.

కేంద్ర/రాష్ట్ర/యుటి ప్రభుత్వ మంత్రివర్గాలు/విభాగాలు, భారతీయ సైన్యం/నావికా/వైమానిక, బోర్డర్ రోడ్ సంస్థ (GREF), కేంద్ర/రాష్ట్ర స్వతంత్ర సంస్థలు/కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు వగైరాలలో విధులు నిర్వర్తించే అత్యంత చురుకైన, సమర్థవంతమైన మరియు అనుభవంగల అర్హులైన అధికారుల నుండి బదిలీపై డిప్యూటేషన్‌పై ప్రాతిపదికన ఈ క్రింది ఉద్యోగాలకు దరఖాస్తులు కోరుతోంది.

| క్ర. సం. | ఉద్యోగాల పేరు | ఖాళీల సంఖ్య | CDA నమూనాలో పే మేట్రిక్స్ లెవెల్ |
|---|---|---|---|
| 01 | ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ (T/P) | 01* | పే మేట్రిక్ లెవెల్ - 14 (రూ. 1,42,200-2,18,200) |

* అవసరాన్ని బట్టి ఉద్యోగాలలో ఖాళీల సంఖ్య మారవచ్చు. తదుపరి, NHIDCL లో ప్రస్తుతం సూచించబడిన మరియు భవిష్యత్‌లో రానున్న ఖాళీల భర్తీ నిమిత్తం 31-12-2024 వరకు, NHIDCLకు ఎంపికైన అభ్యర్థుల ఒక జాబితా తయారీ హక్కు రిజర్వ్ అయివున్నది.

కల్నల్. వివేక్ జైన్ (రిటైర్డ్)
డిప్యూటీ జనరల్ మేనేజర్ (HR)

CBC 37112/12/0005/2425

**మౌలిక సదుపాయాలు నిర్మించుకోవడమే జాతి నిర్మాణం**



సామాజిక న్యాయం మరియు సాధికారత విభాగం
సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

**స్వల్పాదాయ బలహీన వర్గాల వ్యక్తుల జీవనోపాధి మరియు సంస్థాగత సంక్షేమ పథకం (SMILE) కు ప్రోత్సాహంగా దాని మూల్యాంకన అధ్యయానికి ఇ-టెండర్ కోరుతూ ప్రకటన కొరకు సమాచార మెమొరాండం ఉపపథకం-'నపుంసక వ్యక్తుల జీవన సంక్షేమానికి సమగ్ర పునరావాసం కొరకు కేంద్ర ప్రభుత్వరంగ పథకం'**

నపుంసక వ్యక్తుల జీవన సంక్షేమ చర్యలకు పలు సమగ్రప్రాయోజిక చొరవలను అందించే పథకం. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం ఈ విధంగా :

i) ముఖ్యంగా IX తరగతి ఆపై చదువుతున్న నపుంసకవర్గ విద్యార్థులు తమ విద్యను పూర్తి చేసుకొనే సాధ్యానికి వీలుగా ఆర్థిక సహాయాన్ని అందించడం ఈ పథకం ఉద్దేశం.
ii) శారీరకంగాను, ఆర్థికంగాను, మానసికంగాను మనస్తత్వపరంగా పలు అవరోధాలను ఎదుర్కొంటున్న వారు ఆత్మగౌరవంతో జీవించడానికి వారికి విద్య కొనసాగించడం ద్వారా సమాజంలో గౌరవప్రదమైన స్థానం పొంది జీవనోపాధి వారంతట వారు పొందడానికి సంసిద్ధం చేసే విధంగా వారి చదువు పురోగతి కొనసాగింపుకు ప్రోత్సాహం అందించడం. ఒక్కొక్కప్పుడు అటువంటి విద్యార్థులు వారి అంతర్గత నైపుణ్యాలను వినియోగించడానికి అశక్తులైనందున అవకాశాలను కోల్పోతున్నారు.

**తేదీ మరియు సమయం షెడ్యూల్ గురించిన ముఖ్య సమాచారం**

| క్ర సం. | ముఖ్య విషయాలు | తేది మరియు సమయం |
|---|---|---|
| 1 | NIT యొక్క ప్రచురణ | 22.07.2024,1000గం. |
| 2 | ప్రి-బిడ్ సమావేశం | 05.08.2024,1000గం. |
| 3 | ఇ-టెండర్ దాఖలు ప్రారంభ తేదీ మరియు సమయం | 22.07.2024,1000గం. |
| 4 | ఇ-టెండర్ దాఖలు ముగింపు తేదీ మరియు సమయం | 22.08.2024,1700గం. |

మరిన్ని ఎక్కువ వివరాలకు మరియు ఇ-టెండర్ ఆహ్వానించే ప్రకటన కొరకు, దయచేసి https://socialjustice.gov.in మరియు https://gem.gov.in దర్శించండి

CBC 38101/11/0007/2425

వార్త

బలహీనతకి పరిష్కారం దాని గురించి చింతించడం కాదు, బలం పెంచుకోవడం గురించి ఆలోచించడం.

-జార్జి ఎలియట్

# పౌష్టికాహార లోపంలో భారతావని

స్వా తంత్ర్యం వచ్చినప్పటి నుండి భారత్‌లో ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికీ దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతోబాధపడుతున్న బాలల్లో ఇరవైశాతంపైగా భారతావనిలోనే ఉన్నారని ఐక్య రాజ్యసమితి నివేదిక ఏనాటినుంచో చెప్తున్నది. ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లో దాదాపు నలభై శాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో ఆరేడుశాతం మంది పిల్లలు పుట్టిన ఐదేళ్లలోపే మరణిస్తున్నారని ఎన్నో నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ భూమ్మీద పుట్టిన వారెవరికైనా జీవించేహక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైన సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యత వహించాల్సిన పాలక పెద్దలే తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వలేకపోవడంకూడా పాలకుల బాధ్యతారాహిత్యం కిందకేవస్తుంది. దేశవ్యాప్తంగా కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోతే పోయారు. ఉన్న పథకాలు ఏ మేరకు అమలు చేస్తున్నారో అర్హులైనవారిలో ఎంత మందికి అందిస్తున్నారో అధ్యయనం చేయడమే కాదు పర్యవేక్షణ కూడా అవసరం. పర్యవేక్షణాలోపం కారణంగా తల్లీబిడ్డలకు అందించాల్సిన పౌష్టికాహారం పక్కదారిపడుతున్న విషయం ఎన్నోసార్లు వెలుగుచూసినా నిర్దిష్టమైన చర్యలు లేకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. ఎన్నో ప్రాంతాల్లో బ్యాగులు మార్చి పౌష్టికాహారాన్ని పశువుల దాణాగా మార్చి అమ్ముకుంటున్నవైనం గతంలో వెలుగుచూసింది.దేశంలోనేకాదు ప్రపంచవ్యాప్తంగా కూడా పోషకాహార లోపం పెచ్చరిల్లిపోతుందని చెప్పొచ్చు. ఇటీవల వెల్లడించిన సమాచారం ప్రకారం పౌష్టికాహార లోపంతో బాధపడేవారి సంఖ్య దాదాపు ఎనభై కోట్లకుపైగా ఉండవచ్చునని ప్రపంచ ఆహారనివేదిక బయటపెట్టింది. భారత్‌లో పౌష్టికాహారం ప్రధానంగా సూక్ష్మ పోషకాహార సమస్య అధికంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపంతో బాధపడుతున్నవారిలో మూడో వంతు భారత్‌లో ఉన్నారని గతంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేవెల్లడించింది. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. 1975లోనే ఆరేళ్లలోపు పిల్లలు, తల్లులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ఆనాటి కేంద్రప్రభుత్వం సమీకృత శిశుఅభివృద్ధి పథకాన్ని (ఐసీడీఏ) ప్రవేశపెట్టింది. ప్రధాన మంత్రి మాతృవందన యోజన, పాఠశాలలో మధ్యాహ్నభోజనం, తదితర ఎన్నో కార్యక్రమాల కింద యేటా వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తూనే ఉన్నారు. మరొకపక్క సబ్సిడీతో యేళ్ల తరబడి బియ్యం సరఫరా చేయడమే కాదు ఉచితంగా కూడా ఇచ్చే కార్యక్రమం కొనసాగుతూనే ఉన్నది.అయినా భారత్‌లో పౌష్టికాహారలోపం ఎందరినో పట్టిపీడిస్తున్నది. 2022లో ప్రపంచ ఆకలి సూచిలో భారత్ 121 దేశాల్లో 107వస్థానంలో ఉంది. పౌష్టికాహార లోపం కారణంగా ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళల్లో అనేకసమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లల్లో దాదాపు ముప్ఫైశాతానికిపైగా వయసుకు తగిన ఎత్తుకు పెరగడంలేదు. మరో పంతొమ్మిదిశాతం ఎత్తుకు తగిన బరువు ఉండడంలేదు.ముప్ఫైరెండు శాతం పిల్లలు ఎదుగుదల లోపాలను ఎదుర్కొంటున్నారు. జార్ఖండ్, మహారాష్ట్ర, అసొం,గుజరాత్,తదితర రాష్ట్రాల్లో ఈ పౌష్టికాహార సమస్యలు అధికంగా ఉన్నాయి. అన్నింటికంటే మించి గిరిజనప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగాఉంది. పౌష్టికాహార లోపంతో శరీరంలో ఉండాల్సిన విటమిన్లు తగ్గిక్రమేపీ అంధత్వం వ్యాపిస్తున్నదనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.ఆరోగ్యం విషయంలో గిరిజన ప్రాంతాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతూనే ఉన్నాయి. దేశంలో పదిహేనేళ్ల బాలికల నుండి యాభైయేళ్ల లోపు ఉన్న మహిళల్లో 57శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. 80శాతానికి పైగా సూక్ష్మపోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పరిస్థితిని గమనించిన ఒడిశా ప్రభుత్వం 2030నాటికి పిల్లల్లో తీవ్రమైన పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు మూడువేల ఐదువందల యాభైనాలుగుకోట్ల రూపాయలవ్యయంతో ప్రత్యేక పథకాన్ని తెచ్చి2030 నాటికి వారిని ఆరోగ్యవంతులుగా చేయాలని నిర్ణయించింది. మరికొన్ని రాష్ట్రాలు కూడా ఆకోణంలో ఆలోచించి పథకాలు ప్రవేశపెడుతున్నాయి. పథకాలు, ఉద్దేశ్యాలు, లక్ష్యాలు అన్నీ సక్రమంగానే ఉన్నా సంతృప్తి కలిగించే విధంగా కన్పిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి కాగితాలకే పరిమితమవుతున్నాయి.దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. వాస్తవంగా చూసినా భారత్‌లో గతదశాబ్దకాలంగా ఆహారోత్పత్తుల కొరత లేదు. రికార్డు స్థాయిలో దిగుబడులు వస్తున్నాయి. ఆహారోత్పత్తులు భారీగా పెరుగుతున్నా అందరికి రెండుపూటల ఆకలి తీర్చుకునేందుకు తిండిగింజలు అందించలేకపోతున్నారు. మరొకపక్క పాఠశాలల్లో కనీస పారిశుధ్య సౌకర్యాలు లేకపోవడంవల్ల అంటువ్యాధులకు కేంద్రాలుగా మారుతున్నాయి. ఇక సమగ్ర శిశు అభివృద్ధి పథకం కింద మాతాశిశు సంరక్షణ కోసం పౌష్టి కాహారం అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని 'కాగ్' ఏనాటి నుంచో హెచ్చరిస్తూనే ఉన్నది. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తపథకాలు, అదనంగా నిధుల గురించి ఆలోచించే కంటే ప్రస్తుతం ఉన్న పథకాల్లోనే లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే కొంతమేరకైనా లక్ష్యాలను చేరుకోగలుగుతాం.

చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందుచూపు ఎంతో అవసరం.



ఐ.జాన్సన్

పైపై ఆకారాలు చూసి మంచి చెడ్డలు నిర్ణయించకండి. అలా చేసేవారు కేవలం సంకుచిత స్వభావులు.



ఆస్కార్ వైల్డ్

# ప్రజావాక్కు



## ఆదివాసీల అభివృద్ధికి చిత్తశుద్ధి ఉండాలి

గిరిజన సంస్కృతి, సంక్షేమం,అభివృద్ధి తదితర విషయాలు వివిధకార్యక్రమాల ద్వారా సమాజం దృష్టికి వస్తాయి. రాష్ట్రం నలుమూలలా ప్రభుత్వం,గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఈవేడుకలు జరుగనుండడంహర్షణీయం. పౌర సమాజంలో ముఖ్యంగా బాధితవర్గాలలో తమ హక్కులు, బాధ్యతలు, ప్రత్యేక రక్షణల పట్ల చైతన్యం ఉంటేనే అదిసాధ్యం.ఆదివాసీల విషయమే తీసుకుంటే వారు అడవులు,భూమి,ప్రభుత్వఉద్యోగాలు,వారిఅభివృద్ధిఈమూడు అంశాల సమర్థ నిర్వహణ పై ఆధారపడి ఉంది.విద్య, వైద్యరంగాల సేవలు గూడెం దాకాచేరాలి. పౌష్టికాహారం, ఆహారభద్రత,ఉపాధి అవకాశాల్ని పెంచాలి. సమగ్ర ప్రణాళికలు, చట్టాలు, నిధులు వాటిని సాధించగల యంత్రాంగఉన్నాసాధ్యంచేయగల రాజకీయసంకల్పం అవసరం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణం

ప్రభుత్వరంగ సంస్థలైన భారతీయ రైల్వేలుసింగరేణి బొగ్గు గనులలో కంప్యూటర్ ఆధారిత యంత్రాలను వ్యవస్థలను వినియోగించి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రవాణా బొగ్గును ఉత్పత్తి చేస్తూజాతికి అత్యుత్తమ సేవలు అందిస్తున్నవి. కానీ ఈ సంస్థలలో ఇటీవల పదేపదే ప్రమాదాలు సంభవించే రైల్వే ప్రయాణికులకు గనుల ద్వారా ఇంధనం విద్యుత్‌ను అందించే బొగ్గు ఉద్యోగులకు భయభ్రాంతులు కలుగుతున్నవి.ఇందులో పనిచేసే ఉద్యోగులందరికీ అత్యున్నత సాంకేతికత తో కూడిన పనిముట్లు ఇతర పరికరాలు అందిస్తున్నారు భద్రత రక్షణ నియమ నిబంధనలు కచ్చితంగా అమలు చేయడంలో విఫలం చెంది ప్రమాదాలకు కారణం అవుతున్నాయి.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

## స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్నిప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ పోస్టులను భర్తీచేయకపోవడంవల్ల ఆయా పాఠశాలల ఉపాధ్యాయులే వంతులవారీగా గదులు శుభ్రం చేసుకునే పరిస్థితివచ్చింది.గత సంవత్సరం ఆయా గ్రామపంచాయతీ సిబ్బందిని పాఠశాలల శుభ్రత కోసం కేటాయించారు. ఈసారైన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తక్షణమే స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి.

-కె.సతీష్, భూపాలపల్లిజిల్లా

## నిరంకుశ పాలనకు చరమగీతం

నిరంకుశ, అవినీతికర పాలనకు బంగ్లాదేశ్ విద్యార్థులు చరమగీతం పాడారు. ఒకప్పుడు లక్షలాదిమంది ఆహ్వానంతో దేశంలో అడుగుపెట్టిన హసీనా ప్రజాగ్రహానికి భయపడి హడావిడిగా దేశం విడిచిపెట్టాల్సి రావడం స్వయంకృతం. విద్యార్థులను ప్రభుత్వం అణచివేతలో నాలుగు వందల మందిపైగా ప్రాణాలు కోల్పోవడం విచారకరం. బంగ్లాదేశ్‌లో గత పదేళ్లుగా నిరంకుశ ప్రభుత్వం సాగింది. నయా ఉదారవాద విధానాల అమలుకు పోటీపడడంతో అవినీతిపెచ్చుమీరింది.బ్యాంకులకు ఎగవేతలు, కుంభకోణాలు సర్వసాధారణమయ్యాయి. ఆర్థిక అసమానతలు ఆకాశాన్నంటాయి. నిరుద్యోగం తీవ్రరూపం దాల్చింది. ద్రవ్యోల్బణం పదిశాతానికి ఎగబాకింది. సామాన్యుల జీవితాలు అతలాకుతలమయ్యాయి.కిందిస్థాయిలోఎన్నికలు నిర్వహించకుండా ప్రజాస్వామ్యం గొంతునొక్కారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## గౌరవప్రదమైన అంతిమ సంస్కారం

బ్రెయిన్ డెడ్‌తో మరణించి అవయవదానంతో పలువురికి ప్రాణదానం చేసిన అవయవదాతలకు గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు చేయాలని ఎపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయం. అవయవదాతల కుటుంబ సభ్యులను అభినందిస్తూప్రశంసాపత్రం,శాలువా అందచేయడమేకాక గౌరవ సూచికంగా రూ.పదివేలు ప్రోత్సాహక నగదు అందించాలని నిర్ణయించింది. అవయవదాత అంతిమ సంస్కారాన్ని అధికార లాంఛనాలతో నిర్వహిస్తారు. అంతిమ సంస్కార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లేదా ఉన్నత అధికారి తప్పక పాల్గొనాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అవయవాలను సేకరించిన ఆస్పత్రి నుంచి నివాస ప్రాంతం వరకు పార్థివదేహాన్ని ఉచితంగా తరలిస్తారు. ఈ విధమైన ప్రోత్సాహంతో మరింత మంది అవయవదానానికి ముందుకు వస్తారు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## సరైన నిర్ణయం తీసుకోవాలి

ఎన్నికలు దృష్టిలోపెట్టుకుని డిఎస్సీ పోస్టులు భర్తీ చేయడం సరి కాదు. టీచర్లు సరిగ్గా బడికి వెళ్లుతున్నారా? సరిగ్గా క్రికులమ్ పాటిస్తున్నారా? నోట్సు సరిగ్గా దిద్దుతున్నారా? సమయ పాలన చేస్తున్నారా? ఇవన్నీ ప్రతి ఎమ్మెల్యే చూడాలి. ప్రతి నెల నివేదిక విద్యామంత్రికి తెలియచేయాలి. సరిగ్గా పనిచేయని టీచర్లను పూర్తిగా ఉద్యోగం నుండి తొలగించి కాంట్రాక్టు టీచర్లను, గెస్ట్ టీచర్లను నియమించాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# విత్తమంత్రి 'బడ్జెట్' విన్యాసాలు

**ఐదేళ్లకొరకు ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ఇష్టానుసారంగా అప్పులు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రజల ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులు, అప్పులు చేస్తున్న వేలాది కోట్ల రూపాయలు అవినీతిపరుల పాలుకాకుండా చూడాల్సిన అవసరం ఉంది. అప్పులు చేయడం కంటే అనవసరపు ఖర్చులు తగ్గించుకొని నిర్మాణాత్మక అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే తప్ప ఎన్నివేల కోట్ల అప్పులు తెచ్చినా, మరెన్ని వేల కోట్ల రూపాయలు పన్నుల రూపంలో ప్రజలపై భారం మోపినా ఈ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడే అవకాశాలు లేవు.**

దామెర్ల సాయిబాబ

చాలా రోజుల తర్వాత కలిసిన మిత్రుడిని పరామర్శిస్తూ ఎలా ఉన్నావు? ఏం చేస్తున్నావు? అని అడిగాడట ఒక పెద్ద మనిషి. నాకేమిటి హాయిగా, కడుపులో చల్ల కదలకుండా సొంత ఊరిలోనే వ్యవసాయం చేస్తున్నానని జవాబు ఇవ్వడంతో ఎన్ని అరకల వ్యవసాయమని మళ్లీ ప్రశ్నించాడట. నాది నా పటేల్‌ది కలిస్తే వంద అరకల వ్యవసాయమని హుందాగా జవాబు ఇచ్చాడట. ఆ వంద అరకలకు చెందిన రెండు వందల ఎడ్లలో నీవెన్ని? అంటే 'దొడ్లో కాలిరిగి ఉన్న ఎద్దులేస్తే, పోయిన ఎడ్లు దొరికితే, అత్తగారింటి నుంచి ఒక ఎద్దును తోలుకొస్తే, శౌకారు ఎద్దు కొనుగోలుకు ఇస్తానన్న అప్పు ఇస్తే నావి నాలుగు ఎడ్లు అవుతాయని అన్నాడట' అంటే ఆయన వద్ద ఉన్నది ఒకే ఒక ఎద్దు. అదికూడా కాలు విరిగి దొడ్లో పడిఉంది. ఆయన చెప్పుకుంటుంది మాత్రం రెండు వందల ఎడ్లతోవ్యవసాయం చేస్తున్నట్లు. అలానే ఉంది మన దేశంలోని ఎన్నో రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి. గత నెల చివరివారంలో తెలంగాణ ఆర్థిక మంత్రి శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అందుకు అద్దం పడుతున్నది. మొత్తం రెండు లక్షల తొంభైఒక్కవేల నూట యాభైతొమ్మిది కోట్లతో భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఎన్నికలముందు ఇచ్చిన హామీలను అమలుపరిచే దిశగా ఆయన ఈ బడ్జెట్ ప్రవేశపెట్టారనేది స్పష్టంగానే కనపడుతున్నది. అంత భారీఎత్తున వరాలు కురిపించి అవన్నీ పూర్తి చేయడానికి ప్రభుత్వం దగ్గర ఏమాత్రం నిధులు ఉన్నాయంటే ఆలోచించాల్సిన విషయమే. మిగులు నిధులు సంగతి దేవుడెరుగు అప్పులు ఆరులక్షల డెబ్బైవేలకోట్ల రూపాయలకు పైగా ఉన్నాయి. గత పాలకులు చేసిన రుణాల్లో అసలు వడ్డీలతో కలిపి నూతన ప్రభుత్వం నలభైరెండువేలఎనిమిది వందల తొంభైరెండు కోట్లు చెల్లించినట్లు ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. ఈ ప్రభుత్వం ఇప్పటివరకు ముప్ఫైఐదువేల నూటపద్దెనిమిది కోట్లు రుణాలు తీసుకున్నట్లు వివరించారు.అప్పులు చేయడం తప్పని చెప్పడం లేదు. అభివృద్ధి జరగాలంటే నిర్మాణాత్మక కార్యక్రమాలకు అప్పులు చేయాల్సిందే. అందులో మరో వాదనకు అవకాశం లేదు. కానీ అప్పులు తీర్చేశక్తి ఉందా? లేదా? తీర్చాలంటే ఎలా? తదితర అంశాలన్నీ పరిగణనలోకి తీసుకొని అప్పులు చేయాలి. ఏదిఏమైన రాష్ట్ర ఆర్థికపరిస్థితి ఏమాత్రం బాగాలేదనే విషయం అందరికి తెలిసిందే.రాబడికన్నా ఖర్చు పెరిగిపోయింది. ఆదాయ వ్యయాల మధ్య అంతరాయం పూడ్చేందుకు గత పదేళ్లలో మితిమీరిన అప్పులు చేశారు. రాబోయే ఆదాయాన్ని ఊహించుకుంటూ మళ్లీ ఇప్పుడు ఇష్టానుసారంగా పథకాలు ప్రకటించారు. మరొకపక్క పన్నులు వేసి ప్రజలపై అధిక భారం మోపలేమని చెప్తున్నారు. ఇప్పటికే అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పన్నులు ప్రజానీక జీవనాన్ని దుర్భరం చేస్తున్నాయి. బతుకుభారం మోయలేనంత భారంగా తయారైంది. ఆర్థిక భారంతో సామాన్యులు మూడు పూటల తిండితినేందుకు సరిపోవడం లేదు. ఈ పరిస్థితుల్లో ముందు,వెనుక ఆలోచించకుండా ఓట్లకోసం,సీట్లకోసం ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు పాలకులుపడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. నెలనెల ఉద్యోగుల జీతభత్యాలకే 'పిట్టను కొట్టా పొయ్యిలో పెట్టా' అన్నట్లు ఎప్పటికప్పుడు వెతుకులాడుకోవాల్సిన పరిస్థితుల్లో ప్రస్తుతం రుణమాఫీకి ముప్ఫైవేల కోట్లకుపైగా సమకూర్చడం ఆర్థికమంత్రికి తలకు మించిన భారంగా తయారైంది.అయినా దశలవారీగా రెండు విడతలు పూర్తి చేసి మూడో విడత ఆగస్టు 15వ నాడు ప్రారంభించబోతున్నారు. రెండు విడతల్లో కూడా కొందరికి మాఫీ డబ్బు అందలేదు. అయితే సాంకేతిక కారణాల వల్ల ఇది జరిగిందని ముప్ఫైవేల మందికి ఇంకా వేయాల్సి ఉంద ని, త్వరలో వారి ఖాతాల్లో జమచేసే ఏర్పాటు చేస్తామని వ్యవసాయశాఖా మంత్రి ప్రకటించారు.

## ఒక్క మాట

ఇకపోతే రైతుబంధు ను పదివేల నుంచి పదిహేనువేల రూపాయలకు పెంచి రైతు భరోసా కింద ఇస్తామని ప్రకటించారు.అదేకాదురైతులు పండించే ధాన్యానికి క్వింటాలుకు ఐదువందల రూపాయల బోనస్ ఇస్తామన్నారు. రైతు కూలీలకు యేటా పన్నెండువేల రూపాయలు ఇస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సుప్రయాణాన్ని అమలు చేస్తున్నారు. ఇప్పటికే రెండువేల నాలుగు వందల కోట్ల రూపాయల వరకు ఈ పథకానికివెచ్చించారు. గృహజ్యోతి కింద నిరుపేదలకు విద్యుత్ సబ్సిడీ పేరుతో ఐదువందల ఎనభై కోట్లకుపైగా ఖర్చు చేశారు. వీటన్నింటికి రాబోయే రోజుల్లో నిధులు ఎలా సమీకరించాలో ఆర్థికశాఖకు కూడా అర్థం కావడంలేదు. వచ్చే ఆదాయంలో ముప్ఫై నాలుగు శాతం అప్పులు, వడ్డీలు తిరిగి చెల్లించడానికి సరి పోతుంది. మరో ముప్ఫైఐదుశాతం జీతాలు, పింఛన్లకుపోతే మిగిలిన దాంట్లోనే ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుంది. ఇక ఆదాయ వనరుల గూర్చి భారీగానే అంచనా వేశారు. గత యేడాది పన్నుల రాబడి 1.11లక్షల కోట్లుకాగా, ఈయేడాది ఇరవై నాలుగు శాతం పెరిగి 1.38 లక్షల కోట్లు వస్తుందని అంచనా వేస్తున్నారు.పన్నేతర రాబడిగత యేడాది 23.819 కోట్లు రాగా ఈసారి ఏకంగా ముప్ఫైఐదు వేలకోట్లకు దాటిపోతుందని,పన్నుల రాబడిలో గత యేడాది గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో కేంద్రం నుంచి తొమ్మిదివేల ఏడువందల ఇరవై తొమ్మిది కోట్లు మాత్రమే రాగా ఈసారి ఏకంగా ఇరవైఒక్కవేల ఆరువందల ముప్ఫైఆరుకోట్లు వస్తా యని అంచనాలున్నాయి. ఇక అన్నింటికంటే ముఖ్యంగా ఎక్సైజ్ రాబడి గత యేడాదికంటే ఐదువేల మూడువందల కోట్లకు పైగా పెరిగి ఇరవైఐదువేల ఆరువందల పద్దెనిమిది కోట్లు వస్తాయని ఇలా అన్ని శాఖల్లోనూ రాబడి పెరుగు తుందని బడ్జెట్‌లో అంచనా వేశారు. అంచనాల మేరకు రాబడి సమకూరినా ఎన్నికల్లో ప్రకటించిన అన్ని హామీలను నెరవేర్చడం సాధ్యం కాదని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అంచనాల మేరకు ఈ రాబడులు అన్నీ వచ్చినా ప్రకటించిన కార్యక్రమాలకు నిధులు సరిపోవు. మళ్లీ అప్పులపై ఆధారపడక తప్పని పరిస్థితులు ఏర్పడతాయని అంటున్నారు. ఇలాగే అప్పులు పెరిగిపోతే చెల్లించుకోలేని పరిస్థితులు ఎదురు కావొచ్చు. ఇది ఒక్కమాటలో చెప్పాలంటే దివాలాకు అద్దంపట్టే పరిస్థితి. వ్యక్తులకు సంబంధించి దివాలా అనేది ఒక తీవ్రమైన విషయం. సామాజిక వెలికి గురయ్యే దౌర్భాగ్యపరిస్థితి. ఈ దురదృష్టకర పరిణామం ఒక ప్రజాప్రభుత్వానికి సంప్రాప్తిస్తే తదనంతరం సంభవించే పరిణామాలు ఎంత ప్రమాదకరంగా ఉంటాయో ఊహించడం కష్టం.మొన్న పొరుగునున్న శ్రీలంకంలో ఏమైందో చూశాం. ఇప్పుడు కాకపోయినా ఏదో ఒకరూపంలో ఆదాయం పెంచుకోకతప్పదు. అందుకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రజలపై భారం మోపకమానరు. ఇది ఎంతవరకు సమంజసమనే ప్రశ్న ఉదయిస్తున్నది. మారుతున్న పరిస్థితులు, అవసరాలు పెరుగుతున్న ఖర్చుల దృష్ట్యా ఆదాయాన్ని పెంచుకోవాల్సిందే. ప్రజలపై పన్నులు వేయాల్సిందే. కానీ అవి ప్రజలకు మోయలేని భారం కాకూడదు. పిల్లి తన పిల్లలను నోటితో పట్టుకొని ఒక చోటి నుంచి మరొక చోటికి తీసుకువెళ్తుంది. ఒక ఇంటిపై నుంచి మరొక ఇంటిపైకి దూకుతున్నప్పుడు నోట్లో ఉన్న పిల్లికూన జారిపడుతుందేమోనన్న భయంగమనించేవారికి కలుగుతుంది. గట్టిగా పట్టుకున్నది కనుక జారిపోలేదు కదా అనుకొని పిల్లికూన శరీరంపై పంటిగాట్లకొరకు వెతికినా కన్పించవు. అంటే పిల్లికూనకు గాట్లు పడకుండా, జారిపోకుండా పట్టుకోగలిగిన నైపుణ్యం, నేర్పు, సామర్థ్యం ఆ పిల్లికి ఉంటాయి. అలాగే ప్రజలకు భారం తెలియకుండా పన్నులు వేసి, వసూలు చేయగలిగిన సామర్థ్యం ప్రభుత్వానికి ఉండాలి.అప్పుడే అది ప్రజాప్రభుత్వం అంటారు. ఇప్పటికైనా పాలకులు తమ ఆర్థిక విధానాల పట్ల ఆత్మపరిశీలన చేసుకోవాలి. వ్యయం అదుపు చేసేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి. ముఖ్యంగా అవినీతిని నియంత్రించేందుకు స్పష్టమైన ప్రణాళికలు రూపొందించాలి. అప్పు చేయడంలోనే కాదు వాటిని సద్వినియోగం చేసుకోవడంలో శ్రద్ధ చూపాలి. పొదుపు మాటల్లో కాకుండా ఆచరణలో చేసి చూపించాలి.అంతేకాదు రాజ్యాంగంలో కూడా కొన్ని మార్పులు అవసరమేమోననిపిస్తున్నది. ఐదేళ్లకొరకు ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ఇష్టానుసారంగా అప్పులు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రజల ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులు అప్పులు చేస్తున్న వేలాది కోట్ల రూపాయలు అవినీతిపరులపాలు కాకుండా చూడాల్సిన అవసరం ఉంది. అప్పులు చేయడం కంటే అనవసరపు ఖర్చులు తగ్గించుకొని నిర్మాణాత్మక అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే తప్ప ఎన్నివేల కోట్ల అప్పులు తెచ్చినా, మరెన్ని వేల కోట్ల రూపాయలు పన్నుల రూపంలో ప్రజలపై భారం మోపినా ఈ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడే అవకాశాలు లేవు. ●

# విద్యావ్యవస్థలో మార్పులు అవసరం

సి.హెచ్.వి ప్రభాకర్ రావు

దేశంలోని ప్రభుత్వాలకు అంతగా పట్టింపులేని రంగాలలో విద్యారంగం ప్రథమ స్థానంలో ఉంది. పెట్టుబడే తప్ప ప్రత్యక్షంగా ఆర్థిక రాబడి లేనిరంగంగా విద్యావ్యవస్థను చిన్న చూపు చూసే ప్రభుత్వాలు, విద్యారంగాన్ని మొత్తంగా ప్రైవేట్ సంస్థలకు, వ్యక్తులు అప్పచెపుతున్నాయి. అప్పనంగా విదేశాల నుండి సాంకేతికతను దిగుమతి చేసుకోవాలని చూస్తున్న ప్రభుత్వాలు దేశంలోని యువతకు అన్యాయం చేస్తున్నాయి. దేశ ఆర్థిక, సామాజిక రంగాభివృద్ధికి విద్యారంగ ప్రాముఖ్యాన్ని గ్రహించలేని ప్రభుత్వాలు విద్యారంగానికి ప్రతి సంవత్సరం ప్రభుత్వ కేటాయింపులను తగ్గిస్తాయి. అంకెలలో గొప్పగా కనబడుతున్నా, మొత్తం బడ్జెట్‌లో మూడు శాతానికి కూడా మించని నిధుల కేటాయింపుతో, ప్రాథమిక స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి విద్యపరిశోధనల స్థాయి రోజురోజుకూ దిగజారిపోతుంది. కనీసం ఆరుశాతం బడ్జెట్ నిధులు కేటాయించాలన్న మేధావుల సూచనలను పట్టించుకొనే దిక్కే లేకుండాపోతుంది. దేశంలోని యువతను అన్నిరకాల నైపుణ్యత కలిగిన సాంకేతిక నిపుణులుగా, ఉత్తమ పరిశోధకులుగా తీర్చిదిద్దడానికి అనువైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని, కొత్తగా నైపుణ్య శిక్షణసంస్థలను, విశ్వవిద్యాలయాలను ప్రారంభిస్తున్నామని చెప్పే ప్రభుత్వాధినేతలు, విశ్వవిద్యాలయాలనే కాదు, అన్నింటికి మూలమైన ప్రాథమిక విద్యారంగాన్ని కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు.నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడానికి అన్నట్లుగా ఉపాధ్యాయ నియామకాలు చేస్తున్నా,వారి సేవలను ఎలా, ఎక్కడ వినియోగించుకోవాలనే విషయంలో విఫలం అవుతున్నాయి. గత నాలుగు దశాబ్దాలుగా విద్యార్థుల ఉపాధ్యాయుల నిష్పత్తిలో కాగితాలలో ఉన్నవిషయానికి, క్షేత్రస్థాయిలో ఉన్నదానికి పొంతన లేకుండాపోతుంది. కిలోమీటర్ దూరంలో ఒక ప్రాథమిక పాఠశాల ఉండాలని కొన్నేళ్లు కొత్త పాఠశాలలు తెరిచారు. ప్రభుత్వం ఏదో ఒక పథకం కింద తరగతి గదులు మంజూరీ చేస్తుందని, దానికి వచ్చే నిధులను వాడుకొని లబ్ధిపొందాలనే తాపాత్రయంతో రాజకీయ నాయకులు ప్రతిపాదించే ప్రణాళికలకు అధికారులు గుడ్డిగా ఆమోదం పొందడంతో అవసరం లేని చోట నిధులు వృధాగా ఖర్చవుతున్నాయి. తెరిచిన పాఠశాలలకు కొత్తగా ఉపాధ్యాయులను కేటాయించకపోవడం, తాత్కాలిక ఏర్పాట్లతో కొద్ది రోజులు నిర్వహించి, తరువాత మూసివేస్తామని ప్రయత్నించడం సర్వసాధారణం అయిపోయింది.పట్టణాలకు దూరప్రాంతాలలో విద్యార్థులున్నా, ఉపాధ్యాయులు లేక చదువులు కుంటుపడుతుంటే, విద్యార్థులులేకున్నా పట్టణ ప్రాంతాలలో, పట్టణ పరిసరాల్లో విద్యార్థులు లేకున్నా ఉపాధ్యాయులు ఉంటున్నారు. గ్రామాలలో ఉపాధ్యాయులు ఉండడం అనేది కలలోనిమాటే. పది నుండి 150కి.మీ దూరం, గంటల తరబడి బస్సుల్లో, సొంత వాహనాల్లో ప్రయాణించి వచ్చేఉపాధ్యాయులు, పిల్లలకు నేర్పేదానికన్నా, తమ అలసట తీర్చుకోవడానికే ఎక్కువ సమయం తీసుకోవడం తప్పడంలేదు.ఎన్నో యేళ్లుగా విద్యావ్యవస్థలో నియంత్రణావ్యవస్థ కుంటుపడింది. పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకంతోపాటు బోధనేతర సిబ్బందిని, నాల్గవ తరగతి సిబ్బందిని నియమించాలి. మెరుగైన విద్యను అందించడానికి ప్రభుత్వ చిత్తశుద్ధితో కృషి చేయాలి. ●

# జీవ ఇంధనాలతోనే కాలుష్య నివారణ

డి.జె.మోహన రావు

వాహనాల్లో ఇంధనంగా పెట్రోల్ లేదా డీజిల్‌ను, విద్యుత్ తయారీలో బొగ్గు లేదా అణుశక్తిని వాడుతున్నాం. ఇవన్నీ పరిమితమైన వనరులు మాత్రమే గాక వాతావరణ కాలుష్య కారకాలు కూడాను. అందువల్ల వీటికి ప్రత్యామ్నాయ జీవ ఇంధనాలను వాడవచ్చు. జీవ ఇంధనం అనేది వాహనాలు, విద్యుత్, పరిశ్రమలకు శక్తినివ్వడానికి ఉపయోగపడే పునరుత్పాదక శక్తివనరు. జీవ ఇంధనాలు మొక్కలు, జంతుకొవ్వులు, కూరగాయల నూనెలు వంటి జీవమూలాల నుండి ఉత్పత్తి చేయబడతాయి. బయోడీజిల్ కూరగాయల నూనెలు, జంతువుల కొవ్వుల వంటి జీవ సంబంధ మూలాల నుండి ఉత్పత్తి చేయబడిన పునరుత్పాదక, స్థిరమైన ఇంధనం. పునరుత్పాదక డీజిల్ ఉపయోగించిన వంటనూనె నుండి వచ్చే ఈజీవ ఇంధనం. సాంప్రదాయానికి ఇంధనానికి పూరకంగా ఉపయోగించవచ్చు. ఇప్పటికే అనేక దేశాలు కొన్ని కార్లు, ట్రక్కులకు ఇంధనంగా ఉపయోగిస్తున్నాయి. బయోగ్యాస్ వ్యవసాయ వ్యర్థాలు, పేడ, ఆహార వ్యర్థాలు, మురుగు వంటి సేంద్రియ పదార్థాల వాయురహిత కుళ్లిపోవడం ద్వారా ఏర్పడే ఒకరకమైన పునరుత్పాదక వాయువు. ఈ సహజ ప్రక్రియ మిథేన్, కార్బన్ డయాక్సైడ్‌ను విడుదల చేస్తుంది. మీథేన్ బయోగ్యాస్‌లో ప్రధాన భాగం. దీని ఉపయోగం సేంద్రీయ వ్యర్థాల చక్రాన్ని మూసివేయడానికి, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి దోహదం చేస్తుంది.బయోఇథనాల్ మొక్కజొన్న, చెరకు,చక్కెర దుంపలు, ఇతర ఆహార పంటలు వంటి చక్కెరలు లేదా పిండి పదార్థాలు అధికంగా ఉండే పదార్థాల కిణ్వ ప్రక్రియ ద్వారా పొందిన జీవ ఇంధనం. ఈ ప్రక్రియ ఈ పదార్థాల్లో ఉండే చక్కెరలను ఇథనాల్‌గా మారుస్తుంది. ఇది బయోఇథనాల్‌లో ప్రధాన భాగం. బయోఇథనాల్ సాంప్రదాయ గ్యాసోలిన్‌లో సంకలితంగా విస్తృతంగా ఉపయోగించబడుతుంది. దీని మూలంగా బయోగ్యాస్ నుండి వస్తుంది. బయోగ్యాస్ వలె కాకుండా బయోమీథేన్ స్వచ్ఛమైనది. కాబట్టి దీనిని ఉష్ణ ప్రసరణ వాయువుతో కలిపి విద్యుత్, వేడిని ఉత్పత్తి చేయడానికి అలాగే వాహనాలకు శక్తినివ్వడానికి ఉపయోగించవచ్చు.జీవ ఇంధనాలు వ్యవసాయ వ్యర్థాలు, పంటలు, చెట్లు లేదా గడ్డి వంటి జీవ పదార్థాల నుండి ఉత్పన్నమయ్యేశక్తి పునరుత్పాదక వనరులు. సాంప్రదాయ శిలాజ ఇంధనాలతో పోలిస్తే ఇవి తక్కువ కార్బన్ మోనాక్సైడ్, విషపూరిత ఉద్గారాలను విడుదల చేయడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడమేకాక ముడి చమురుపై దిగుమతి ఆధారపడటాన్ని తగ్గిస్తాయి.జీవ ఇంధనం పర్యావరణానికి అనుకూలమైంది. ఇవి ప్రస్తుతం వాడుతున్న ఇంధనాల కంటే 86 శాతం వరకు తక్కువ గ్రీన్‌హౌస్ వాయువులను 47శాతం తక్కువ రేణువులను ఉత్పత్తి చేస్తాయి. ప్రస్తుతం ప్రపంచ రవాణాలో వీటి వాటా మూడు శాతంగా ఉంది. 2050 సంవత్సరం నాటికి వీటివాటా 25శాతంగా ఉండాలని పారిస్‌లో ఉన్న





అంతర్జాతీయ ఇంధన సంస్థ అన్ని దేశాలకు సూచించింది. చెరకు, చక్కెర దుంపలు, తీపి జొన్నలు మొదలైన చక్కెర కలిగిన పదార్థాల వంటి బయోమాస్ నుండి ఉత్పత్తి చేయబడిన ఇథనాల్, తినదగిన కూరగాయల నూనెలు, యాసిడ్ నూనె,ఉపయోగించిన వంటనూనె లేదా జంతువుల కొవ్వు, బయో ఆయిల్ నుండి ఉత్పత్తి చేయబడిన కొవ్వు ఆమ్లాల మిథైల్ లేదాఇథైల్ ఈస్టర్ వంటి బయోడీజిల్, వ్యవసాయ, అటవీ అవశేషాలు అనగా వరి, గోధుమ, గడ్డి మొక్కజొన్న కాబ్‌లు అండ్ స్టవర్, బాగాస్సే, బుడీబయోమాస్, ఆహారేతర పంటలు అనగా గడ్డి, ఆల్గే లేదా పారిశ్రామిక వ్యర్థాలు, అవశేషాల ప్రవాహాల నుండి తయారయ్యే ఇంధనాలు, డ్రాప్-ఇన్ ఇంధనాలు, బయో-సి,యస్.జి వంటి వాటిని జీవ ఇంధనాలకు ఉదాహరణగా చెప్పవచ్చు. శిలాజ ఇంధనాల మాదిరిగా కాకుండా జీవఇంధనాలు నిరంతరం ఉత్పత్తి చేయబడతాయి. శిలాజ ఇంధనాలతో పోలిస్తే ఇవి తక్కువ గ్రీన్‌హౌస్ వాయువులను విడుదల చేస్తాయి. జీవఇంధనాల ఉత్పత్తి, వినియోగం వ్యవసాయం, ఇంజినీరింగ్ రవాణాతో సహా వివిధపరిశ్రమలలో కొత్త ఉద్యోగాలను సృష్టించగలదు. ఇది సానుకూల ఆర్థికప్రయోజనాలను కలిగి ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. ప్రస్తుత పురోగతి ఆధారంగా 2025 సంవత్సరం నాటికి 20శాతం బ్లెండింగ్ లక్ష్యం పూర్తవుతుంది. మే 2024లో దేశం 15శాతం ఇథనాల్ మిశ్రమాన్ని విజయవంతంగా సాధించింది. 2025 నాటికి 20శాతం లక్ష్యాన్ని చేరుకునే దిశగా పయనిస్తుంది బయోఫ్యూయల్ ఇంటిగ్రేషన్ తోపాటు, కార్బన్ ఉద్గారాలను తగ్గించే భారతదేశ వ్యూహంలో భాగంగా గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను ప్రారంభించబడింది. 2018లో స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ పథకం కింద గోబార్ (గాల్వనై జింగ్ ఆర్గానిక్ బయోఅగ్రోరిసోర్సెస్) పథకం ప్రారంభించబడింది. ఉపయోగించిన వంటనూనెను సేకరించి బయోడీజిల్‌గా మార్చే పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి భారత ఆహార భద్రత ప్రమాణాల ఆథారిటీ ద్వారా రీపర్పస్ యూజ్డ్ కుకింగ్ ఆయిల్ కార్యక్రమం ప్రారంభిం చబడింది. బయోఇథనాల్‌ను ఉత్పత్తి చేయడానికి మిగులు ఆహారధాన్యాలు, బయోమాస్‌ను ఉపయోగించుకోవడానికి కూడా ప్రభుత్వం అనుమతించింది. 2013-14 ఇథనాల్ సరఫరా సంవత్సరంలో భారత దేశం ఇథనాల్ సామర్థ్యం 1.53శాతం నుండి2020-21లో 7.93శాతానికి పెరిగినట్లు నివేదించబడింది.2013-14 లో 38 కోట్లలీటర్లు ఉన్న ఇథనాల్ సరఫరా 2020-21లో 322 కోట్ల లీటర్లకు పెరిగింది. డిమాండ్ పెరుగుదల కారణంగా, ఇథనాల్ సామర్థ్యం కూడా 215కోట్ల లీటర్ల నుండి యేటా 427కోట్ల లీటర్లకు రెట్టింపయింది. 2014-15లో 157ఉన్న డిస్టిలరీల సంఖ్య ఐదు సంవత్సరాలలో 40శాతంపెరిగి 2019-20 లో 231కి చేరుకుంది. దేశంలో బయోడీజిల్ మిశ్రమం 2001లో పైలట్ ప్రాతిపదికన ప్రారంభమైంది. ప్రభుత్వం జూన్2018లో జీవ ఇంధనాలపై జాతీయవిధానాన్ని ఆమోదించింది.ఈ పాలసీలక్ష్యం 2030నాటికి 20శాతం ఇథనాల్ బ్లెండింగ్ ఐదుశాతం బయోడీజిల్ బ్లెండింగ్‌కు చేరుకోవాలని లక్ష్యంగా మనదేశం పెట్టుకుంది. ఇతర విషయాలతోపాటు ఈ విధానం ఇథనాల్ కోసం ఫీడ్‌స్టాక్ పరిధిని విస్తరిస్తుంది. ఉత్పత్తితోపాటు అధునాతన జీవఇంధనాల ఉత్పత్తికి ప్రోత్సాహకాలను అందించింది. జీవ ఇంధనాల రంగం పురోగతి కారణంగా ఈవిధానం మే 2022లో సవరించబడింది. ●

# బ్యాంకింగ్ చట్టానికి సవరణలు



## లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** పార్లమెంటులో కేంద్ర బ్యాంకింగ్ చట్టానికి సవరణల బిల్లును ప్రతిపాదించారు. ఈ బిల్లును ఆర్థిక మంత్రి సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. డిపాజిటర్లు, వారసులకు కొంత సడలింపులు ఇచ్చారు. అలాగే నామినీలు నలుగురి వరకూ చేర్చుకునే సదుపాయం కూడా ఈ బిల్లులో ప్రతిపాదించారు. డిపాజిటర్లు ఏకకాలంలో నలుగురిని నామినీలుగా రికార్డు చేసుకోవచ్చని ఈ బిల్లు సూచిస్తోంది. ఈ బిల్లు సవరణతో భారతీయ రిజర్వు బ్యాంకు చట్టం, బ్యాంకింగ్ క్రమబద్ధీకరణ చట్టం, భారతీయ స్టేట్‌బ్యాంకు చట్టాలపై కూడా ప్రభావం పడుతుందని అంచనా. బ్యాంకు సేఫ్ కస్టడీలో ఉన్న వస్తువులు, ఆభరణాలు, డిపాజిట్లు వంటి వాటిపై మరింత భద్రతకోసమే ఈ నామినీలను సరళీకరిస్తున్నట్లు చట్టంలో రూపొందించారు. అలాగే నామినీలను చేర్చే ప్రక్రియను కూడా సరళీకృతంచేసారు. దీనితో నలుగురు నామినీలకు కూడా ఈ ఆస్తులు, నగదు డిపాజిట్లపై హక్కులు ఉంటాయి. అదికూడా డిపాజిటరు మరణిస్తేనే సంక్రమిస్తాయి. మొదటి నామినీ ఈ నిధులను క్లెయిమ్‌చేసుకోలేని పక్షంలో మిగిలిన ముగ్గురు నామినీలను కూడా సంప్రదించుకోవచ్చు. అంతేకాకుండా క్లెయిమ్ చేయని డివిడెండ్లు, వాటాలు, వడ్డీలు, బాండ్ల నగదీకరణ వంటివాటిని ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఇపిఎఫ్)కు చేర్చాలని సూచిస్తోంది. దీనివల్ల ఇన్వెస్టర్ల సొమ్ములకు భద్రత ఏర్పడుతుందని చెపుతోంది. అలాగే బ్యాంకులు రిజర్వుబ్యాంకుకు అందచేసే నివేదికలను గడువు నుకూడా సడలించింది. ప్రస్తుతం ఉన్న శుక్రవారం నుంచి ఆపక్షంలో ఉన్న చివరిరోజు లేదా నెల చివరిరోజు, త్రైమాసికం చివరిరోజుకు మార్చింది. దీనివల్ల నివేదికలు రూపొందించి అందచేయడంలో ఒకే విధానం అమలయినట్లు ఉంటుందని అంచనా. అలాగే భారతీయ స్టేట్‌బ్యాంకు చట్టం 1955లోని సెక్షన్ 10బి, 38 ఎలను సవరించాలని కూడా సూచిస్తోంది.

అలాగే బ్యాంకింగ్‌కంపెనీల సమీ కరణ, కొనుగోళ్లు, బదిలీలు చట్టం 1970/1980 చట్టాలకు కూడా సవరణలు ఉంటాయి. బ్యాంకింగ్ చట్టంలోని సెక్షన్ 16 సబ్‌సెక్షన్ మూడుప్రకారం కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ రాష్ట్ర సహకార బ్యాంకు పాలకవర్గంలో డైరెక్టర్‌గా కొనసాగ వెసులుబాటును కూడా పొం దుపరిచారు. అలాగే వడ్డీ పరిమితిని కూడా ఐదు లక్షలనుంచి రెండుకోట్లకు పెంచారు.

## తీహార్ బాడీబిల్డర్ అధికారి బర్త్‌డేపార్టీలో డ్యాన్సులు

### సంజాయిషీ కోరిన అధికారులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** తీహార్‌జైలు అసిస్టెంట్ సూపరిటెండెంట్ దీపక్ శర్మ మళ్లీ వివాదాల్లోకి ఎక్కారు. ఒక ప్రైవేటు బర్త్‌డే పార్టీలో వేసిన డ్యాన్సులో తనవద్ద ఉన్న పిస్టల్‌ను పైకెత్తి చూపిస్తూ డ్యాన్సులు వేసారన్న వివాదం రేకెత్తింది. ఈ వీడియో వైరల్ కావడంతో ఇపుడు దీపక్ శర్మను ఉన్నతాధికారులు సంజాయిషీ కోరారు. ఖల్‌నాయక్‌లో పాపులర్ అయిన పాట ఖల్‌నాయక్‌హూమై పాటకు డాన్సువేస్తూ పిస్టల్‌ను పైకెత్తిచూపిస్తూ గాలిలోకి కాల్పులు జరిపాడని అభియోగాలున్నాయి. ఇది ఎంతో బాధ్యతారాహిత్యం అని పలువురు సిబ్బంది అధికారులు సైతం వ్యాఖ్యానించారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం అనేక రౌండ్లు గాలిలోకి కూడా కాల్పులుజరిపాడని చెపుతున్నారు. అయితే పోలీసులు ఈ కాల్పుల సంఘటనను ధృవీకరించాల్సి ఉంది. దీపక్‌శర్మ వివాదాల్లోకి రావడం కొత్తేమీ కాదు. వైట్‌కాలర్ నేరగాడు సుకేష్ చంద్రశేఖర్ బ్యారెక్‌పై దాడిచేసిన సంఘటనలో ఈతడిపేరు వెలుగులోకి వచ్చింది. 200 కోట్ల రూపాయల మోసం చేసాడన్న అభియోగాలపై సుకేష్ తీహార్‌జైలులో ఉన్న సంగతి తెలిసిందే. ఉద్యోగంతోపాటు శర్మకు బాడీ ఫిట్‌నెస్‌పైనా శ్రద్ధఎక్కువ. ఇన్‌స్టాలో ఆతనికి 4.4లక్షలమంది ఫాలోవర్లున్నారు. గత ఏడాది కూడా ఒకమహిళను రూ.50లక్షలకు మోసం చేసాడన్న అభియోగాలతో వార్తల్లోకి వచ్చాడు.

## ఢిల్లీలో ఐసిస్ ఉగ్రవాది అరెస్టు



**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ఢిల్లీపోలీస్ విభాగం ప్రత్యేక సెల్ శుక్రవారం రిజ్వాన్ ఆలీ అనే ఐసిస్ ఉగ్రవాదిని అరెస్టుచేసింది. రానున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి ఢిల్లీలో కల్లోలం సృష్టించేందుకు కుట్రలు జరుగుతున్నట్లు ఇంటెలిజెన్స్ సమాచారం ఇవ్వడంతో పోలీసులు ముమ్మర గాలింపులు చేపట్టారు. ఢిల్లీలోని దర్యాగంజ్ నివాసి అయిన రిజ్వాన్ ఆలీ ఇప్పటికే ఎన్ఐఎ నిఘాలో ఉన్నారు. ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాల్లో ఉన్నట్లు పోలీసులు సైతం ఆతనిపై దృష్టిపెట్టారు. స్పష్టమైన సమాచారం అందడంతో పోలీసులు ఆతడి నివాసం పరిసరాల్లో నిఘా వేసి మాటు వేసి పట్టుకున్నారు. రాత్రి 11 గంటల ప్రాంతంలో తుగ్లక్‌బాద్ లోని బయోడైవర్సిటీ పార్కు వద్దకు వస్తున్నట్లుస మాచారం అందుకున్నారు. దీనితో స్పెషల్ సెల్ మాటువేసి ఉగ్రవాదిని పట్టుకుంది. ఆతడినుంచి 30 బోర్ స్టార్ పిస్టల్, మూడు లైవ్‌క్యాట్రిడ్జ్‌లు స్వాధీనంచేసుకున్నారు. మరో రెండు మొబైల్‌ఫోన్లు కూడా లభించాయి. ఈ ఫోన్లలో డేటాను అధికారులు డీకోడ్ చేస్తున్నారు. ఈతడిపై ఎన్ఐఎ ముందుమూడు లక్షల రివార్డును కూడా ప్రకటించింది. ఐసిస్‌తో రిజ్వాన్‌కు సంబంధాలు న్నాయని, పూణె మాడ్యూల్‌లో పని చేస్తున్నట్లు గుర్తించారు. అందువల్లనే ఆతడు వాంటెడ్ ఉగ్రవాదిగా మారాడు. స్వాతంత్ర్యది నోత్సవం రోజు కల్లోలం సృష్టిం చడానికే ఆతడు ఢిల్లీలో మకాంవేసినట్లు భావిస్తున్నారు. అలాగే రిజ్వాన్ ఆలీ ఆతడి సన్నిహితులు మొత్తం అనేకమంది ఐసిలు నివసించే ప్రాంతాల్లో రెక్కీలు కూడా చేసినట్లు తేలింది. రిజ్వాన్ ఆలీని చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం పరిదిలో అరెస్టు చేసినట్లు స్పెషల్ సెల్‌ప్రక టించింది. మరణాయుధాల చట్టం కింద కూడా మరోకేసు నమోదుచేసారు.

ఢిల్లీ పొరుగుననే ఉన్న పంజాబ్‌లో కూడా గాలింపు చర్యలను ముమ్మరం చేసారు. మొత్తం 28 పోలీస్ జిల్లాల్లో బస్ స్టాండ్లు క్రిక్కి రిసిన ప్యాసింజర్లు ఉన్న స్టేషన్లలో పోలీస్ జాగిలాలతో గాలింపుచేస్తున్నారు.

## విద్యార్థినులు హిజాబ్ ధరించవచ్చు

### సుప్రీం సంచలన తీర్పు

### వారికి దుస్తులు ఎంచుకొనే స్వేచ్ఛ లేదా? అని ప్రశ్న

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** అమ్మాయిలకు తాము ధరించే దుస్తులను ఎంచుకునే స్వేచ్ఛ ఉండాలని, దీనిపై విద్యాసంస్థలు బలవంతం చేయకూడదని సుప్రీం కోర్టు తెలిపింది. క్యాంపస్‌లో హిజాబ్ ధరించడాన్ని నిషేధిస్తూ మహారాష్ట్ర లోని ఓ కాలేజీ ఇచ్చిన సర్కులర్‌పై సుప్రీం కోర్టు స్టే విధించింది. ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలకవ్యాఖ్యలు చేసింది. విద్యార్థుల పేర్లతో వారి మతపరమైన గుర్తింపు బయటపడట్లేదా,అని ప్రశ్నించింది. అమ్మాయిలకు తాము ధరించే దుస్తులను ఎంచుకునే స్వేచ్ఛ ఉండాలని అభిప్రాయపడింది. క్యాంపస్‌లో హిజాబ్,బుర్ఖా, నిఖాబ్ క్యాప్ వంటివి ధరించకూడదంలూ ముంబయి ఎన్‌జీ ఆచార్య అండ్ డీకే మరాఠీ కాలేజీ ఇటీవల ఓ సర్క్యులర్ జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ కొన్ని విద్యార్థి సంఘాలు బాంబే హైకోర్టును ఆశ్రయించగా.. కళాశాల నిర్ణయాన్ని ఉన్నత న్యాయస్థానం సమర్థించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ వారు సుప్రీం కోర్టులో దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం.. నిషేధంపై స్టే విధించింది. 'అమ్మాయిలకు వారు ధరించే దుస్తులకు వారు ధరించే దుస్తులను ఎంపిక చేసుకునే స్వేచ్ఛ ఉండాలి. కాలేజీలు వారిని బలవంతం చేయకూడదు. దేశంలో అనేక మతాలు ఉన్నాయి. పేర్లు వారి మతపరమైన గుర్తింపు బయటపెట్టట్లేదా, అలాగని ఇకనుంచి వారి నంబర్లతో పిలుస్తారా, అని ధర్మాసనం ప్రశ్నించింది.

## నేను రాజకీయాల్లోకి వస్తా

## షేక్ హసీనా తనయుడు సాజీబ్ వాజెద్



**ఢాకా, ఆగస్టు 9:** బంగ్లాదేశ్‌లో హింసాకాండ అక్కడి రాజకీయ పరిస్థితులను ఒక్కసారిగా మార్చేసింది. షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వం కూలిపోయి చివరకు ఆమె భారత్‌లో ఆశ్రయం పొందాల్సిన పరిస్థితి తలెత్తింది. ఆమె ఇంకా రాజకీయాల్లోనే కొనసాగుతారా? మరే దేశంలోనైనా ఆశ్రయం పొందుతారా? అనే దా నిపై ఇంకా స్పష్టత లేదు. ఇలాంటి సమయంలో తాను తల్లి వారసత్వాన్ని అందిపుచ్చుకుంటానని సాజీబ్ వాజెద్ ప్రకటించారు. రాజకీయాల్లోకి వచ్చేందుకు సిద్ధమని తెలిపారు. గతంలో తనకు అలాంటి ఉద్దేశమే లేదని, అయితే అవామీ లీగ్ పార్టీ నేతలపై దాడుల నేపథ్యంలో ఆ ఆపార్టీని రక్షించుకునేందుకు తాను ఏం చేయడానికైనా వెనకడుగు వేయనని స్పష్టం చేశారు. రాజకీ యాల్లో చేరాల్సిన అవసరం ఉందనుకుంటే నేను వెనక్కి తగ్గను. ఈసారి పదవీ కాలం పూర్తి యిన తర్వాత మా అమ్మ రాజకీయాల నుంచి రిటైర్ అయ్యేవారు. నాకు రాజకీయంగా ఎలాం టి ఆశయాలు లేవు. నేను ఎప్పుడో అమెరికాలో సెటిల్ అయ్యాను. కానీ ప్రస్తుత బంగ్లా పరిణామాల వేళ నాయకత్వలోటు కనిపిస్తోంది. అవామీ లీగ్ పార్టీ, నేతల కోసం నేను చురుగ్గా వ్యవహరిస్తాను అని వాజెద్ వ్యాఖ్యానించారు.

## టర్కీలో బయటపడిన పురాతన గ్రీకు నిధి!



**అంకారా, ఆగస్టు 9:** తుర్కియే పశ్చిమ ప్రాంతంలో ఇటీవల పురాతత్వ శాస్త్రవేత్తలు తవ్వకాలు చేపట్టగా ఓ కుండ నిండా బంగారు నాణేలు బయటపడ్డాయి. వీటిపై మోకరిల్లిన విలుకాడు చిహ్నం ఉంది. వీటితో పాటు ఎంతో విలువైన పలు వస్తువులను కూడా గుర్తించారు. ఇవన్నీ క్రీస్తు పూర్వం అయిదో శతాబ్దానికి చెందినవిగా భావిస్తున్నారు. ఇవన్నీ పురాతన గ్రీకు రాజ్యానికి చెందినవిగా అంచనా వేస్తున్నారు. వీటిని సర్డిస్ అనే ప్రాంతంలో తయారుచేసినట్లు భావిస్తున్నారు. ఈ నాణేలను కిరాయి సైనికులకు చెల్లించేందుకు వినియోగించి ఉండవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎవరూ తాము మరోసారి తీసుకునే అవసరం లేదని బంగారు నాణేలు పాతిపెట్టరని, ఇవి ఎవరో దురదృష్టవంతుడైన కిరాయి సైనికుడికి చెందినవి కావచ్చని యూనివర్సిటీ ఆఫ్ మిచిగాన్‌కు చెందిన క్రిస్టఫర్ రాటే పేర్కొన్నారు. ఒక్కో బంగారు నాణెం అతడి ఒక నెల జీతం కావచ్చని గ్రీక్ చరిత్ర కారులు అంచనా వేస్తున్నారు. అప్పట్లో వెండి నాణేలను రోజు వారి ఖర్చులకు వాడేవారని భావిస్తున్నారు. క్రీస్తు పూర్వం 427లో ఏథెన్స్‌కు చెంఇన ఓ జనరల్ పర్షియా తరఫున దాడి చేసిన కిరాయి హంతకుల సమూహాన్ని మట్టుబెట్టారని అందులో వ్యక్తికి చెందినవిగా అనుమానిస్తున్నారు.

## అమ్మాయిల పెళ్లి వయసు కుదింపు

### ఇరాక్ పార్లమెంట్‌లో ప్రతిపాదిత బిల్లుపై తీవ్ర ఆందోళన

**బాగ్దాద్, ఆగస్టు 9:** దేశంలోని బాలికల పెళ్లి వయసుకు సంబంధించి పార్లమెంట్‌లో ఇరాక్ ప్రభుత్వం ప్రతిపాదించిన ఓ బిల్లుపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అమ్మాయిల వివాహ వయసును 9 సంవత్సరాలకు కుదించాలంటూ ఆ బిల్లులో ప్రతిపాదించడమే అందుకు కారణం. ఈ వివాదాస్పద బిల్లును ఇరాక్ న్యాయ మంత్రిత్వ శాఖ ప్రవేశపట్టింది. పర్సనల్ స్టేటస్ లాను సవరించే ఉద్దేశంతో దీనిని తీసుకువచ్చారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం..



ఇరాక్‌లో అమ్మాయిల వివాహ వయసు 18 యేళ్లుగా ఉంది. ఒకవేళ ఈ బిల్లు పాస్ అయితే బాలికలు 9 యేళ్ల, బాలురు 15 యేళ్లకు వివాహం చేసుకోవడానికి చట్టపరంగా ఎలాంటి అడ్డంకి ఉండదు. ఇది బాల్యవివాహాలు పెరిగేందుకు కారణమవుతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది. లింగ సమానత్వం, మహిళల హక్కుల విషయంలో ఇంతకాలం సాధించిన పురోగతిని దెబ్బతీస్తుందని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మానవ హక్కుల సంఘాలు, మహిళా సంఘాలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. బాలికల విద్య, ఆరోగ్యంపై ఇది తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని, దీని వల్ల చదువు మధ్యలో ఆపే ఆడపిల్లల సంఖ్య పెరుగుతుందని, చిన్న వయసులోనే గర్భం దాల్చడం, గృహహింస వంటివి పెచ్చుమీరతాయని ఆగ్రహం వ్యక్తం చేశాయి. యూనిసెఫ్ గణాంకాల ప్రకారం.. ఇరాక్‌లో ఇప్పటికే 28 శాతం మంది బాలికలకు 18 యేళ్లలోపే పెళ్లిళ్లవుతున్నాయి. గతంలోనూ ఇరాక్ పార్లమెంట్ వేదికగా వివాహ వయసు కుదింపు ప్రయత్నం జరిగినప్పటికీ.. పలువురు చట్టసభ సభ్యులు అభ్యంతరంతో వెనక్కి తగ్గాల్సి వచ్చింది.



## భారత్- బంగ్లా సరిహద్దు పరిస్థితిపై పరిశీలనకు కమిటీ ఏర్పాటు


**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** బంగ్లాదేశ్- భారత్ సరిహద్దులో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో వీటిని సమీక్షించేందుకు భారత్‌లో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసింది. కల్లోలిత బంగ్లాదేశ్ మైనారిటీలపై దాడులు జరుగుతుండంపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో సరిహద్దులో నెలకొన్న పరిస్థితులను సమీక్షించేందుకు కేంద్రప్రభుత్వంలో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో భారతీయులు, హిందువులు, ఇతర మైనారిటీల భద్రతను ఈ కమిటీ పర్యవేక్షించనుంది. బీఎస్ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో ఈ కమిటీ నియమించినట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. 'బంగ్లాదేశ్ కొనసాగుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని.. భారత్ -బంగ్లాదేశ్ సరిహద్దుపై ప్రస్తుత పరిస్థితిని సమీక్షించడానికి మోడీ ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో ఉన్న భారతీయులు, హిందువులతోపాటు ఇతర మైనారిటీ వర్గాల భద్రతకు సంబంధించి అక్కడి ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేపడుతుంది' అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ తూర్పు కమాండ్ ఏడీజీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీ దక్షిణ బెంగల్, త్రిపుర విభాగాల బీఎస్ఎఫ్ ఐజీ స్థాయి అధికారులు, ల్యాండ్ పోర్టు ఆథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనతో అట్టుడికిన బంగ్లాదేశ్‌లో ముహమ్మద్ యూనుస్ సారథ్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైన విషయం తెలిసిందే. ప్రధానమంత్రి హోదాకు సమానమైన ముఖ్యసలహాదారుగా వ్యవహరిస్తోన్న యూనుస్.. పౌరుల భద్రతకు పెద్ద పీట వేయాల్సిన అవసరం ఉందన్నారు. వారిపై దాడుల్ని ఆపడం ప్రథమకర్తవ్యమని పేర్కొన్నారు. అయితే, కల్లోలిత దేశంలో హిందువులు సహా మైనారిటీ వర్గాలపై దాడులు జరుగుతుండటం భారత్ సహా పలుదేశాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

## రష్యా సైన్యంలో ఇంకా 69 మంది భారతీయులు

### విదేశాంగ మంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** రష్యా సైన్యంలో ఇంకా 69 మంది పౌరులు ఉన్నారని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ తెలిపారు. ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధంలో భారతీయులు కొందరు రష్యా సైన్యానికి సహాయకులుగా పని చేస్తున్న విషయం తెలిసిందే. వారిని తిరిగి స్వదేశానికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని విదేశాంగ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు. శుక్రవారం లోక్‌సభ ప్రశ్నోత్తర సమయంలో అడిగిన ప్రశ్నలకు ఈమేరకు వెల్లడించారు.'రష్యా సైన్యంలో భారతీయులు మొత్తం 91 మంది ఉన్నారు. అందులో ఎనిమిది మంది మృతి చెందగా 14 మంది తిరిగి వచ్చారు. మిగిలిన 69 మందిని తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ విషయమై స్వయంగా రష్యా విదేశాంగ మంత్రితో మాట్లాడాను. ఇటీవల ఆ దేశ అధ్యక్షుడు పుతిన్‌తో జరిగిన సమావేశంలో ప్రధానమంత్రి మోడీ సైతం ఇదే విషయాన్ని ప్రస్తావించారు. భారత పౌరులు రష్యాసైన్యంలో సేవలందించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అదే పెద్ద సమస్యగా మారింది. ప్రభుత్వం సైతం ఆ ఒప్పందాలకు కట్టుబడి ఉండాల్సివస్తుంది. వేరే పనికోసం వెళ్లిన పౌరులు రష్యా సైన్యంలో ఇరుక్కున్నారని మేము భావిస్తున్నాం. వేరే పనికోసం సమస్యగా మారింది. ప్రభుత్వం సైతం ఆ ఒప్పందాలకు కట్టుబడి ఉండల్సి వస్తుంది. వేరే పని కోసం వెళ్లిన పౌరులు రష్యా సైన్యంలో ఇర్కుక్కున్నారని మేమ భావిస్తున్నాం. రష్యా సైన్యంలో ఉన్న భారతీయులు ఎవరినైనా తిరిగి స్వదేశానికి పంపించేందుకు కృషి చేస్తానని ఆ దేశ అధ్యక్షుడు హామీ ఇచ్చారు. అని జైశంకర్ తెలిపారు.




## 'ఇప్పుడు నేనేం చేస్తున్నా?': సిబ్బందికి ఝులక్ ఇచ్చిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్

**వాషింగ్టన్, ఆగస్టు 9:** అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తన విచిత్ర ప్రవర్తనతో మరోసారి చుట్టుపక్కల వారిని గందరగోళంలో పడేశారు. జ్ఞాపకశక్తిపై విమర్శలతో అధ్యక్ష అభ్యర్థి రేసు నుంచి ఆయన వైదొలగిన విషయం తెలిసిందే. తాజాగా శ్వేత సౌధంలో వరల్డ్ సిరీస్ విజయం తర్వాత టెక్సాస్ రేంజర్స్ గౌరవార్థం ఓ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈస్ట్ రూమ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బైడెన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్సనలైజ్‌డ్ జెర్సీ, కౌబాయ్ బూట్లను బహుమతులుగా స్వీకరరించారు. అంతో హఠాత్తుగా ఆయన 'ఆల్‌రైట్.. ఇప్పుడు నేనేం చేస్తున్నాను' అని అంటూ చుట్టూ కొత్తగా చూశారు. దీంతో చుట్టుపక్కల వారికి ఏమీ అర్థం కాలేదు. అదే సమయంలో ఆయన మిలిటరీ సహాయకుడు అక్కడ ఉన్న అతిథులను వారి సీట్లలో కూర్చోవాలని అభ్యర్థించారు. దీంతో పాటు అధ్యక్షుడు అక్కడికి వెళ్లిపోతున్న ప్రకటించారు. దీంతో ఆయన అక్కడి నుంచి మెల్లగా పరిగెడుతున్నట్లు వెళ్లి అక్కడే ఉన్న పిల్లలతో మాట్లాడారు. బైడెన్ శ్వేతసౌధంలో కొనసాగడంపైనా ప్రత్యర్థులు సందేహాలు వ్యక్తం చేస్తున్న వేళ తాజా ఘటన మరింత ఆజ్యం పోసింది. ఆయన అధ్యక్ష అభ్యర్థిత్వం ఉపసంహరించుకొన్న నాటి నుంచి కొందరు రిపబ్లికన్లు, డెమొక్రాట్లు ఆయన దేశాన్ని పరిపాలించడంపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వయసురీత్యా వచ్చే ఇబ్బందులు వల్ల అమెరికా అధ్యక్షుడు బైడెన్ జ్ఞాపకశక్తిలో అనేక లోపాలను గుర్తించినట్లు కొన్ని నెలల క్రితం ఓ కీలక నివేదిక వెల్లడించింది. ఒబామా హయాంలో ఉపాధ్యాక్షుడిగా పనిచేసిన సమయంలో దేశానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని ఆయన ప్రైవేటు వ్యక్తులతో పంచుకున్నట్లు ఆరోపించింది. అయితే ఆయనపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొనడం గమనార్హం. కుమారుడు బ్యూ బైడెన్ మరణానికి సంబంధించిన విషయాలు కూడా ఆయనకు జ్ఞాపకం లేవని దానిలో పేర్కొంది. కానీ జోబైడెన్ దీనిని ఖండించారు. మరోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు బైడెన్ సిద్ధమవుతున్న తరుణంలో వెలువడిన ఈ నివేదిక ఆయన్ను బాగా ఇబ్బంది పెట్టింది. ఆ తర్వాత మెల్లగా రేసు నుంచి వైదొలగిన సంగతి తెలిసిందే.


## అమెరికా ఎన్నికల్లో ఇరాన్ జోక్యం..

### మైక్రోసాఫ్ట్ ఆరోపణ



**న్యూయార్క్, ఆగస్టు 9:** అమెరికా ఎన్నికలను ప్రభావితం చేసేందుకు ఇరాన్ యత్నిస్తోందని ప్రముఖ టెక్ కంపెనీ మైక్రోసాఫ్ట్ ఆరోపించింది. ఆ దిశగా ఈ మధ్య ఆన్‌లైన్ కార్యకలాపాలు పుంజుకున్నట్లు తెలిసింది. ఎన్నికల ప్రచారాలే లక్ష్యంగా ఈ మెయిల్ ఫిషింగ్ వంటివి అందులో ఉన్నట్లు పేర్కొంది. ఇరాన్‌కు చెందిన కొన్ని బృందాలు గత కొన్ని నెలలుగా దీనిపైనే పని చేస్తున్నట్లుగా మైక్రోసాఫ్ట్ ఆరోపించింది. నకిలీ వెబ్‌సైట్ల సృష్టి, సామాజిక కార్యకర్తల్లా అనుకరణ వంటి మార్గాల్లో ఓటర్ల మధ్య విభజన కోసం యత్నిస్తున్నారని తెలిపింది. ముఖ్యంగా ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే కీలక రాష్ట్రాలపైనే దృష్టి సారించినట్లు పేర్కొంది. ఈ మేరకు సమర్పించిన నివేదికలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడుతున్న బృందాలు, అవి అనుసరిస్తున్న విధానాలను మైక్రోసాఫ్ట్ ఖచ్చితంగా పేర్కొనడం గమనార్హం. ఈ చర్యల వెనుక ఇరాన్ ఉద్దేశాన్ని మాత్రం వెల్లడించలేదు. రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్‌కు వ్యతిరేకంగా ఇరాన్ ప్రచారం చేస్తోందని ఇటీవల అమెరికా అధికారులు పలువురు ఆరోపించారు. ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే 2020లో ఇరాన్ కీలక కమాండర్ ఖాసిం సులేమానిని అగ్రరాజ్యం హతమార్చిన విషయం తెలిసిందే. అందుకు ప్రతికారంగానే ఇరాన్ ఈ తరహా చర్యలకు పాల్పడుతోందని సమాచారం. మరోవైపు ట్రంప్ సహా కీలక అధికారుల హత్యకు కుట్ర పనిని ఆరోపణల కింద ఇటీవల ఓ పాకిస్తానీ వ్యక్తి అమెరికాలో అరెస్టయ్యాడు. అతడికి ఇరాన్‌తో సంబంధాలున్నట్లు తేలింది. ఎన్నికలను ప్రభావితం చేసేలా ఇరాన్ చేసిన కొన్నియత్నాలను ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ ఉదహరించింది. ఎన్ని కల ప్రచారాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న కొందరు అధికారులకు ఫిషింగ్ మెయిల్స్ పంపినట్లు తెలిపింది. ఫలితంగా సైబర్ దాడికి పాల్పడి కీలక సమాచారాన్ని తస్కరించే ప్రయ త్నం చేసినట్లు వెల్లడించింది. ఇరాన్ రివల్యూ షనరీ గార్డ్స్‌తో సంబంధం ఉన్న బృందాలు ఈ తరహా దాడులకు పాల్పడినట్లు పేర్కొంది. మరో ఘటనలో అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడిన ఓ కీలక నేత అకౌంట్‌లోకి లాగిన్ అయ్యేందుకు విఫలయత్నం చేసినట్లు తెలిపింది. మరోవైపు ట్రంప్‌పై దుష్ప్రచారమే లక్ష్యంగా నకిలీ వెబ్‌సైట్లను సైతం క్రియేట్ చేసినట్లు వెల్లడించింది. సామాజిక కార్యకర్తలుగా పేర్కొంటూ ఎన్నికల ప్రక్రియలో కీలకంగా వ్యవహరిస్తున్న కొందరు అధికారులను ప్రభావితం చేసేందుకు యత్నించినట్లు గుర్తించింది.

## చైనా నౌకాశ్రయంలో భారీ పేలుడు



**బీజింగ్, ఆగస్టు 9:** చైనాలోని అత్యంత బిజీ పోర్టుల్లో ఒకటైన నింగ్బో-జౌషాన్ పోర్టులో ఆగి ఉన్న నౌకలో శుక్రవారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు తీవ్రతకు దాదాపు 2 కి.మీ. మేరకు షాక్‌వేవ్ ప్రయాణించిందని ది మిర్రర్ పత్రిక పేర్కొంది. ఇప్పటి వరకు ప్రాణ నష్టం వివరాలు తెలియరాలేదు. తైవాన్‌కు చెందిన యంగ్ మింగ్ మెరైన్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు చెందిన వైఎం మొబిలిటీ అనే కార్గోషిప్ మూడో టెర్మినల్‌లో ఆగి ఉండగా ఈ ఘటన చోటుచేసుకుంది. చైనా న్యూస్ ఏజెన్సీ షిన్హువా కూడా దీనిని ధ్రువీకరించింది. ఈ నౌక గల్ఫ్ దేశాలకు రవాణా చేస్తుందని అధికారులు చెబుతున్నారు. పేలుడు జరిగే సమయానికి ఇందులో ప్రమాదకరమైన పదార్థాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పేలుడు నుంచి నౌక ఉద్యోగులు, ఇతర సిబ్బంది సురక్షితంగా బయటపడినట్లు అధికారులు పేర్కొన్నారు.

## హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లీగ్ మ్యాచ్‌లొద్దు

### హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఎటువంటి లీగ్ మ్యాచ్‌లను నిర్వహించ వద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ విడుదల చేసిన ప్రకటన ఆధారంగా ఎలాంటి మ్యాచ్‌లను నిర్వహించొద్దని పేర్కొంది. ఆటగాళ్ల ఎంపిక నిమిత్తం లీగ్ మ్యాచ్‌లను నిర్వహించేందుకు గాను హెచ్‌సిఏ అపెక్స్ కౌన్సిల్ విడుదల చేసిన ప్రకటనను సవాలు చేస్తూ హైదరాబాద్ ఛార్మినార్ క్రికెట్ క్లబ్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ భీమపాక నగేశ్ విచారించారు. పిటిషనర్ తరపు అడ్వకేట్ తన వాదనలు వినిపిస్తూ ఆటగాళ్ల ఎంపిక నిమిత్తం లీగ్ మ్యాచ్‌లు నిర్వహించాలని హెచ్‌సిఏ అపెక్స్ కౌన్సిల్ జూలై 2వ తేదీన ఒక ప్రకటన విడుదల చేయడం అంబుడ్స్‌మెన్ జూన్ 14వ తేదీన ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధమన్నారు. టీం ఎంపిక నిమిత్తం ప్లే ఆఫ్స్ నిర్వహించాలి లీగ్‌లకు అవకాశం ఉంటుందని చెప్పారు. వాదనలు విన్న ధర్మాసనం లీగ్ మ్యాచ్‌లను నిర్వహించ వద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ విచారణను సెప్టెంబరు 5వ తేదీకి వాయిదా వేసింది.

## హక్కులపై చర్చించే స్థాయికి ఆదివాసీలు ఎదగడం అభినందనీయం

### గిరిజన దినోత్సవంలో మంత్రి సీతక్క

ఆదివాసీ యోధుడు రాంజీ గొండు

భారీ చిత్రపటాన్ని ఆవిష్కరించిన స్పీకర్ ప్రసాద్‌కుమార్



**హైదరాబాద్ (పంజగుట్ట), ఆగస్టు 9, ప్రభాతవార్త:** కొండకోనల్లో వాగులు వంకల వద్ద నివసించే ఆదివాసులు హైదరాబాద్ వంటి నగరాల్లో తమ హక్కులపై చర్చించే స్థాయికి ఎదగడం అభినందనీయమని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని బంజారాహిల్స్‌లోని ఆదివాసీ భవన్‌లో జరిగిన స్పీకర్ ప్రసాద్ కుమార్‌తో కలిసి రాంజీగొండు భారీ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ తమ అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశం చుకునేలా ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. గిరిజనులు, ఆదివాసీలు పోరాటాలు, త్యాగాలు చేశారు. కానీ ఆ జాతులు అభివృద్ధికి అంతగా నోచుకోలేదు. ఆదివాసీ గూడాలకు అభివృద్ధి అందినప్పుడే సమాజం అభివృద్ధి చెందినట్లు అవుతుందన్నారు. తరతరాలుగా కులాలు, జాతుల పేర అణగారిన వర్గాలపై అణిచివేత కొనసాగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికోసం ఎలాంటి ప్రణాళికలు అవసరమో మేధావులు నిర్ణయించాలన్నారు. అధికారులు చిత్తశుద్ధితో ప్రజల అవసరాలు తెలుసుకుని నివేదికలు అందజేస్తే నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అధికారులు, మేధావులు కలిసి పనిచేస్తేనే సమానత్వం సాధ్యమవుతుందన్నారు. ఆదివాసీ ప్రాంతాలలో విద్య, ఉద్యోగం, వైద్యం, రవాణా, తాగునీరు వంటి వసతులను అందించే విధంగా పనిచేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో గత పది సంవత్సరాలుగా ఉద్యోగాలు రాలేదని ఆమె అన్నారు. ఎస్‌టీలకు పెంచిన పది శాతం రిజర్వేషన్లు కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గిరిజన ఆదివాసీలను అభివృద్ధి పథంలో నిలపాలని సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం 17వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించిందని తెలిపారు. అటవీ భూముల మీద ఆదివాసీలకు హక్కు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అటవీ హక్కుల చట్టాన్ని తీసుకువచ్చిందని కానీ మోడీ ప్రభుత్వం ఆ చట్టానికి తూట్లు పొడిచేలా వ్యవహరిస్తుందన్నారు. కేంద్రం తీరు చాలా దురదృష్టకరంగా ఉంది ఇది భవిష్యత్ తరాలకు వినాశకరమని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

## యూత్ కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున జెండా పండగలో పాల్గొనాలి

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** యూత్ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున జెండా పండ కార్యక్రమంలో పాల్గొనాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి పిలుపునిచ్చారు. యూత్ కాంగ్రెస్ నాయకులు, శ్రేణుల యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల పాటు అన్ని మండల కేంద్రాలలో జెండ పండగ నిర్వహించారు. ఆగస్టు 9నుంచి సెప్టెంబరు 9వ తేది వరకు జెండా పండగ నిర్వహించాలని పిలుపునిచ్చారు. జాతీయ యువజన కాంగ్రెస్ దినోత్సవం సందర్భంగా జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చే కార్యాలయం ఆవరణ మొక్కలు నాటారు. ఇట్టి కార్యక్రమంలో గాంధీభవన్ నుంచి కుసుమకుమార్, సమరం మోహన్‌రెడ్డి, జగదీష్, నిరంజన్‌యాదవ్, రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న డా.జి.చిన్నారెడ్డి, దివ్య.

## ప్రజావాణికి ప్రజల తాకిడి.. అందిన దరఖాస్తులు 502

**హైదరాబాద్ (బేగంపేట) ఆగస్టు 9, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల తాకిడి పెరుగుతోంది. వారంలో మంగళవారం, శుక్రవారం రెండు రోజులు ప్రజల సమస్యలపై నేరుగా విన్న విన్నవించేందుకు ప్రజాభవన్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోని వారైనా తమకున్న సమస్యలను నేరుగా ప్రజావాణిలో ఫిర్యాదు చేసుకునే అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించింది. దీంతో ప్రతి మంగళ, శుక్ర వారాల్లో వందల సంఖ్యలో ప్రజలు వివిధ సమస్యలపై ఫిర్యాదులు అందిస్తున్నారు. శుక్రవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 502 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో రెవెన్యూ సమస్యలకు సంబంధించి 112, మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 71, పౌరసరఫరాల శాఖకు సంబంధించి 69, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 42, మున్సిపల్ శాఖకు సంబంధించి 35 దరఖాస్తులు ఇతర శాఖలకు సంబంధించి 173 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జి.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణికి వచ్చిన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుల పరిష్కారాన్ని వీలైనంత వేగంగా చేయనున్నట్లు అధికారులు తెలియజేసారు.

# క్విట్ ఇండియా ఉద్యమ వ్యతిరేకుల గుప్పిట్లో దేశ పాలన

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** క్విట్ ఇండియా ఉద్యమ వ్యతిరేకులు ఇవాళ దేశాన్ని పాలిస్తున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన తరు వాత గాంధీభవన్ నుంచి గన్‌పార్కు వరకు పెద్ద ఎత్తున శాంతి ర్యాలీ నిర్వహించారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి, సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్, కుసుమకుమార్‌లు జెండా ఊపి శాంతిర్యాలీ ప్రారంభించారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ బ్రిటీష్ వాళ్ల మాదిరిగానే ఈనాటి పాలకులు కులం, మతం, వర్గాల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. అందరూ అన్నదమ్ములా కలిసి ఉండాలని రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేపడుతున్నారన్నారు.

గాంధీకుటుంబాన్ని రాజకీయంగా లేకుండా చేయాలని మోడి చూశారని, కానీ ర్పజలు ప్రతిపక్షనేతగా రాహుల్‌గాంధీ కూర్చోబెట్టారన్నారు. ఇవాళ ప్రతిపక్ష నాయకుడిగా కూర్చోబెట్టి ప్రజలు, వచ్చే ఎన్నికలలో ప్రధానిగా కూర్చోబెట్ట బోతున్నారన్నారు.

రాహుల్‌గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంకగాంధీ, ఖర్గేల అడుగు జాడల్లో పనిచేద్దామన్నారు. దేశంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారంటే ఆనాడు గాంధీ మొదలు పెట్టిన క్విట్ ఇండియా ఉద్యమమే కారణం అన్నారు. 1942లో మొదలు పెట్టిన క్విట్ ఇండియా ఉద్యమంతోనే 1947లో దేశానికి స్వతంత్రం వచ్చింద న్నారు. 200 సంవత్స రాల పాలనలో హింసలో వేల మంది ప్రాణాలు కోల్పో యారన్నారు. మనలో మనకే చిచ్చు పెట్టి ఏలిన చరిత్ర బ్రిటీష్ పాలనది, అహింస మార్గంలో గాంధీ క్విట్ ఇండియా ఉద్యమం మొదలు పెట్టారన్నారు. 1947లో బ్రిటీష్ పాలకులు దేశాన్ని విడిచి పెట్టక తప్పలేదన్నారు. కాంగ్రెస్ నేతల ఉద్యమ స్ఫూర్తితో నేటికి ప్రజల్లో నిలిచిపోవడానికి కారణం అన్నారు. త్యాగదనుల చరిత్ర ఈ తరం యువత తెలుసుకోవాలన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ వ్యతిరేకులు ఇవాళ దేశాన్ని పాలిస్తున్నారన్నారు. కులంపేరుతో మతం పేరుతో నేటి పాలకులు చిచ్చుపెడుతున్నారన్నారు. రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ, ఖర్గేల అడుగు జాడల్లో పనిచేద్దామన్నారు.

# సచివాలయం భద్రత మళ్లీ ఎస్‌పిఎఫ్‌కు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** తెలంగాణ సచివాలయం భద్రతను స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పిఎఫ్)కు ఇచ్చేందుకు సర్కారు నిర్ణయించింది. మరికొన్ని రోజు ల్లో ఎస్‌పిఎఫ్ సచివాలయ భద్రత బాధ్యతలను చేబట్టనుంది. ప్రస్తుతం తెలంగాణ స్పెషల్ పోలీసు బెటాలియన్‌కు చెందిన సిబ్బంది సచివాలయ భద్రతను చూస్తున్నారు. మొదట్లో సచివాలయం భద్రతను ఎస్‌పిఎఫ్ పర్యవవేక్షించడం తెలిసిందే. ఉమ్మడి ఎపి హయాం నుంచి ఎస్‌పిఎఫ్ సిబ్బంది సచివాలయం భద్రతను చూసేవారు. అయితే సచివాలయ నూతన భవనం ప్రారంభం తరువాత అప్పటి బిఆర్‌ఎస్ సర్కారు ఈ బాధ్యతలను తెలంగాణ స్పెషల్ పోలీసు బెటాలియన్‌కు అప్పగించింది, షిఫ్టుల వా రిగా ఈ విభాగం సిబ్బంది సచివాయలం భద్రతను చూడ సాగారు. అయితే ఎస్‌పిఎఫ్‌తో పోలిస్తే తెలంగాణ స్పెషల్ పోలీసు బెటాలియన్ సిబ్బంది విధి నిర్వ హణలో కొంత తేడాలు వుండడాన్ని గమ నించిన ఉన్నతాధకారులు సచివాలయం భద్రతను తిరిగి ఎస్‌పిఎఫ్‌కు అప్పగించేందుకు నిర్ణయిం చారు. ఒకటి రెండు వారాల్లో ఇది అమలయ్యే వీలుంది.

# రాష్ట్రవ్యాప్తంగా సెట్విన్ సేవల విస్తరణకు చర్యలు

### నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఎన్.గిరిధర్‌రెడ్డి

### పాల్గొన్న మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనరసింహా



సెట్విన్ చైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించిన ఎన్.గిరిధర్‌రెడ్డి అభినందిస్తున్న మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర్ రాజనరసింహ

**హైదరాబాద్ (చార్మినార్), ఆగస్టు 9 ప్రభాతవార్త:** నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్‌కు గొప్ప చరిత్ర ఉందని, ఈ సంస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నలుస్తుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్రప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ సంస్థకు నూతన చైర్మన్‌గా నియమితులైన ఎన్. గిరిధర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర సింహాతో కలిసి ఆయనను అభినందించి ప్రసంగించారు. జంట నగరాల్లోని నిరుద్యో గులకు శిక్షణ అందించి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో 1978 సంవత్స రంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఒక మంచి ఆశయంతో సెట్విన్ సంస్థను స్థాపించారని, ఎంతో ముందుచూపుతో ఏర్పాటు చేసిన ఈ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగవకాశాల కల్పనకు కృషి చేయడం అభినందనీయమన్నారు. జంటనగరాలకే పరిమితమైన సెట్విన్ మినీ బస్సు సర్వీసులను రాష్ట్రంలోని ముఖ్యనగరాలకు కూడా విస్తరించే కార్యక్రమానికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ మాట్లాడుతూ సెట్విన్ సంస్థను అన్ని రంగాల్లో అభివృద్ధిచేయడానికి పూర్తి సహకారం ఉంటుందన్నారు. నిరుద్యోగ యువత సెట్విన్ ద్వారా అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సెట్విన్ సేవలను విస్తరింపచేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. త్వరలోనే జహీరాబాద్, తాండూరు, వికారాబాద్, సంగారెడ్డి ప్రాంతాల్లో సెట్విన్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగులకు సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. స్కిల్ ట్రైనింగ్‌లో నిరుద్యోగ యువతకు తోడ్పాటును అందిస్తామన్నారు. తనకు చైర్మన్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందుకు సహకరించిన మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఐఐసి చైర్మన్ టి.నిర్మల జగ్గారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ళ సంజీవ కిష్టారెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, అంతర్జాతీయక్రికెటర్, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అజ్హారుద్దీన్, కాంగ్రెస్ నేతలు ఉజ్వల్‌రెడ్డి, ఫహీం, సెటిన్ ఎకౌంట్స్ ఆఫీసర్ సురేశ్‌బాబు, లీగల్ అడ్వైజర్ ఎం.ఎ.మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

## రీడిజైన్ పేరుతో కోట్ల సొమ్ము దోచేశారు

### స్నానాల లక్ష్మీపురంలో మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** సుంకేసుల ప్రాజె క్టుతో సహా కృష్ణానదిపై టిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల నాణ్యతపై విచారణ జరుపుతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సుంకేసుల ప్రాజెక్టు విషయంలో మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆయన ఖమ్మం జిల్లా వైరా మండలంలోని తమ స్వగ్రామమైన స్నానాల లక్ష్మిపురంలో మీడియాతో మాట్లాడుతూ కౌంటర్ ఇచ్చారు. సుంకేసుల బ్యారేజ్ నిర్మాణం సమయంలోనే ఆ ప్రాజెక్టు నాగార్జునసాగర్ డెడ్‌స్టోరేజీ లెవెల్‌లో నిర్మిస్తు న్నారని అది సరైనది కాదని తాము హెచ్చరించినప్పటికి నిర్మించారని, ఇప్పుడు టిఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలోనే లోపభూయిష్టంగా ప్రాజెక్టును నిర్మించింది గాక, కాంగ్రెస్ సర్కారుపై ఎదురుదాడి చేయడం సరైనది కాదన్నారు. వాస్తవంగా ఆ ప్రాజెక్టు మునక అంశాలపై ఎదురుదాడి చేయడం కాకుండా కేటిఆర్ తెలంగాణ ప్రజలకి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వైరా నగరంతో పాటు స్నానాల లక్ష్మీపురంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసేందుకు భట్టి విక్రమార్క శుక్రవారం వచ్చారు. ఆయా కార్యక్రమాల అనంతరం ఆయన లక్ష్మీపురంలో మీడియాతో మాట్లాడారు. వైరా ప్రాంత అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లోకి లింక్ చేసేందుకు రూ.75కోట్లతో రాజీవ్ లింకు కెనాల్‌ను మూడు నెలల్లో పూర్తి చేసి లక్షన్నర ఎకరాలకు సాగునీరందిస్తున్నాం అన్నారు. ఆగస్టు 15 నాటికి రూ.2లక్షల రైతు రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఆగస్టు 15వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైరా పట్టణంలో రూ.2లక్షల రైతు రుణమాఫీ, రాజీవ్ లింకు కెనాల్ ప్రారంభోత్సవం సంద ర్భంగా భారీ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హాయంలో నిర్మాణం జరిగిన సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిపోవడంపై జరిగిన పొరపాటును ఒప్పుకొని ప్రజలకు క్షమాపణ చెప్పకుండా తప్పించుకునేందుకు కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎదురుదాడి చేయడాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్రంగా తప్పుపట్టారు. సుంకిశాల ఘటన చూసిన తర్వాత బిఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో కృష్ణనదిపై నిర్మించిన ప్రాజెక్టుల నాణ్యతపై కచ్చితంగా విచారణ జరపాలని భావిస్తున్నట్లు చెప్పారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం, సుంకిశాల ప్రాజెక్టుల్లో నీళ్ల రాకుండానే కాళేశ్వరం కుంగిపోగా, నీళ్ల వచ్చిన తర్వాత సుంకిశాల ప్రాజెకర్టు మునగడానికి గత పాలకుల అవినీతి పాపమేనని అన్నారు. మేడిగడ్డ సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు అక్కడ కట్టడం సరికాదని కాంగ్రెస్ ముందే చెప్పిన వినకుండా, కెసిఆర్ సొంత నిర్ణయం తీసుకొని కట్టడం వల్లే మేడిగడ్డ కుంగిపోయిందన్నారు.

# సుంకిశాలపై కెటిఆర్ క్షమాపణ చెప్పాలి



మీడియాతో మాట్లాడతున్న డిప్యూటీ సిఎం భట్టి

## ప్రజల సొమ్మును దోచుకుని ప్రతిపక్షంలో కూర్చున్న బిఆర్ఎస్

### మీడియాతో మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ప్రజల సొమ్మును దోచుకుని బీఆర్‌ఎస్ నేతలు ప్రతిపక్షంలో కూర్చున్నారని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విమర్శించారు. గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లుగా కేటీఆర్ వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. శుక్రవారం మంత్రి కొండా హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అడ్డగోలుగా దోచుకునేందుకే కేటీఆర్ గతంలో అమెరికా పర్యటన చేశాడన్నారు. పెట్టుబడులు రావాలి, రాష్ట్రం బాగుపడాలి అనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన సాగుతున్నదని స్పష్టం చేశారు. అయితే, బీఆర్‌ఎస్ నేతలు రేవంత్ తమ్ముడిపై ఇష్టం వచ్చిన రీతిలో విమర్శలు చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. గతంలో కేటీఆర్ షాడో సీఎంగా వ్యవహరించిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇప్పుడేమీ బీఆర్‌ఎస్ నేతలు ఏమీ ఎరుగనట్టు బట్ట కాల్చి మీదేసిన చందంగా వ్యవహరిస్తున్నారని ఆక్షేపించారు. బోగస్ కంపెనీలతో ఎంవోయూలు చేసుకుని ప్రజలను మోసం చేయడం బీఆర్‌ఎస్ నేతలకే చెల్లిందనీ, కాళేశ్వరం, మిషన్ కాకతీయ, దళిత బంధు, మిషన్ భగీరథ పేరుతో బీఆర్‌ఎస్ నేతలు రూ.వేల కోట్లు దోచుకున్న విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజలు బీఆర్‌ఎస్‌ను అథఃపాతాళానికి తొక్కుతారని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు.

## త్వరలో 11 వేల అంగన్‌వాడి పోస్టుల భర్తీ

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో 11 వేల అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో తెలంగాణలో 15 వేల అంగన్వాడీ కేంద్రాల్లో నర్సరీ (ప్లే) స్కూళ్లను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అధికారవర్గాల వివరాల ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో 11 వేల ఖాళీలు ఉన్నట్లు గుర్తించిన నేపథ్యంలో వీటి భర్తీకి చర్యలు చేపట్టనుంది. ఇక రాష్ట్రం మొత్తం మీద 35 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా, వీటిలో 15 వేల నర్సరీ పాఠశాలలను ఏర్పాటు చేస్తోంది. దీని కోసం అంగన్వాడీ కార్యకర్తలకు ఆంగ్ల బోధన, ఇతర అంశాలపై శిక్షణ కూడా ఇప్పటికే ఇవ్వడం జరిగింది. ప్లే స్కూళ్లను ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన ప్రాంగణాల్లోనే నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఇందువల్ల ప్లే స్కూళ్లలోని పిల్లలు నర్సరీని పూర్తి చేసిన తదుపరి అక్కడే ఉన్న పాథమిక పాఠశాలల్లో చేరే ఉద్దేశ్యంతో ఈ విధానాన్ని అమలు చేయనుంది.

## ఖైరతాబాద్ నియోజవర్గానికి ఉపఎన్నిక ఖాయం

### నిత్యం ప్రజల్లో ఉండాలి: స్థానిక నేతలకు కెటిఆర్ దిశానిర్దేశం

**హైదరాబాద్ (పంజగుట్ట), ఆగస్టు 9, ప్రభాతవార్త:** టిఆర్‌ఎస్ నుంచి విజయం సాధించి కాంగ్రెస్‌లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహార శైలిపై బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు కేటీఆర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారితో కేటీఆర్ మాట్లాడుతూ ఖైరతాబాద్ నియోజకవర్గానికి తప్పనిసరిగా ఉపఎన్నిక వస్తుంది. బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించుకునేందుకు నేతలు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇప్పటి నుండే డివిజన్‌ల వారీగా, బూత్‌స్థాయి నుండి కార్యకర్తలను కార్యోన్ముఖులను చేయాలని ఆయన నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికలు వస్తే భవిష్యత్ కార్యాచరణ ఏవిధంగా ఉండాలో చెప్పడంతోపాటు నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు మన్నె గోవర్ధన్‌రెడ్డి, జెజొల్ల రాజు ముదిరాజ్, కొమ్ము విజయ కుమార్, విజయకృష్ణ అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా వనమహోత్సవ వజ్రోత్సవాలు

### ఊరూ వాడా చెట్లు నాటిన ప్రజాప్రతినిధులు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వనమహోత్సవ వజ్రోత్సవాలు శుక్రవారం ముగిసాయి. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఊరూ వాడా చెట్లు నాటారు. ఈ కార్యక్రమం ముగింపు రోజున వనమహోత్సవాన్ని సింగరేణి కాలరీస్ పరిధిలోని రామగిరి మండలం లద్నాపూర్‌లో అటవీ శాఖ అధికారులు వినూత్నంగా నిర్వహించారు. వన మహోత్సవ కార్యక్రమం మొదలుపెట్టి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 75 అంకె వచ్చేలా మొక్కలు పేర్చడం ప్రత్యేక ఆకర్శణగా నిలిచింది. వన మహోత్సవ కార్యక్రమంలో చిన్నాపెద్దా అనే తేడా లేకుండా ప్రతీ ఒక్కరూ పాలు పంచుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీహర్ష తెలిపారు.

## ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండళ్ల ఏర్పాటు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండళ్లను ఏర్పాటు చేసే దిశగా తెలంగాణ సర్కార్ కసరత్తు చేస్తోంది. పరిశ్రమల స్థాపన కోసం ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేసినట్లగానే రాష్ట్రంలో మత్స్య సంపదను పెంచేందుకు, మత్స్యకారులకు ఉపాధి కల్పించే ధ్యేయంగా ఈ ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండళ్ల విధానానికి శ్రీకారం చుడుతోంది. ప్రధానంగా వరద కాలులను కేంద్రంగా చేసుకుని ఈ అభివృద్ధి మండళ్లను ఏర్పాటు చేసేందుకు తెలంగాణ మత్స్య శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా తొలి దశలో శ్రీరాంసాగర్, మిడ్ మానేరు వరద కాలువను ఎంపిక చేశారు. ఎప్పుడూ నీటితో కళకళలాడే ఈ కాలువ చేపల పెంపకానికి అనుకూలమని భావిస్తోంది. ఈ ప్రాజెక్టుతో నిర్మల్, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల్లోని దాదాపు 12 వేల మంది మత్స్య కారులకు ఉపాధి లభించడంతో పాటు, 350 కోట్ల రూపాయల విలువైన మత్స్య సంపదను సృష్టించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇది విజయవంతం అయిన తదుపరి కాకతీయ కెనాల్‌కు విస్తరించాలని అధికారులు ప్రతిపాదించారు. కాగా మిడ్ మానేరును ఫిషరీష్ హబ్‌గా మార్చేందుకు అమెరికాకు చెందిన ఫిష్‌ఇన్ అనే సంస్థ 1,000 కోట్ల రూపాయల మేర పెట్టుబడి పెట్టేందుకు సైతం ముందుకు వచ్చింది. దీంతో ఇక్కడ మత్స్య అభివృద్ధి మండలితో పాటు, కేజ్ కల్చర్‌ను ప్రారంభించేందుకు కూడా కసరత్తు జరుగుతోందని మత్స్య శాఖ అధికారులు చెబుతున్నారు.

# సుంకిశాల ఘటనకు బాధ్యత సిఎం రేవంత్‌దే

### ప్రాజెక్టుపై ప్రభుత్వానిది అసత్య ప్రచారం

### మీడియా సమావేశంలో కెటిఆర్




శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 9:** సుంకిశాల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మండిపడ్డారు. హైదరాబాద్‌కు 50 ఏళ్ల తాగునీటి అవసరాలను సరిపడేలా ప్రణాళికలు చేశామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీతో కలిసి కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. సుంకిశాల ప్రాజెక్టు డ్యామేజ్‌పై అసెంబ్లీలో ఎందుకు ప్రకటన చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వాకం, పర్యవేక్షణ లోపం వల్ల హైదరాబాద్ ప్రజలకు తీరని నష్టం వాటిల్లిందని కెటిఆర్ వాపోయారు. సుంకిశాలకు పునరుజ్జీవనం తెచ్చిందే బిఆర్‌ఎస్ ప్రభుత్వమని, నాగార్జునసాగర్‌లో డెడ్ స్టోరేజ్ ఉన్నా హైదరాబాద్‌లో నీటి కష్టాలు రావని స్పష్టం చేశారు. హైదరాబాద్ నీటి అవసరాల కోసం సుంకిశాల ప్రాజెక్టు మొదలు పెట్టారని, అయితే దానిని నల్లగొండ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. కృష్ణా నదికి మూడు, నాలుగు ఏళ్ల వరద రాకపోయినా హైదరాబాద్‌కు నీరు తీసుకొచ్చేలా ఈ ప్రాజెక్టు చేపట్టామని మాజీ మంత్రి తెలిపారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ చుట్టూ రింగ్ మెయిన్ ఏర్పాటు చేయాలన్నది కెసిఆర్ నిర్ణయమని, అందులో 42 కిలోమీటర్లు పూర్తి చేశామని వివరించారు. సుంకిశాల ఘటనను ప్రభుత్వం ఎందుకు తొక్కిపెట్టిందని ప్రశ్నించారు. ఆగస్టు 2న ఉదయం 6 గంటలకు ఘటన జరిగితే ప్రభుత్వానికి సమాచారం లేదా లేక విషయాన్ని కప్పిపెట్టారా అని ప్రశ్నించారు. సుంకిశాల పనులు తమ హయాంలో వేగంగా చేసినా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోలేదని కెటిఆర్ ధ్వజమెత్తారు. మున్సిపల్ శాఖ పాలన పడకేసిందని, వేసవిలో ఇబ్బందితో విమర్శలు వచ్చిన తర్వాత జలమండలి అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చారని వివరించారు. మున్సిపల్ శాఖ తన వద్దే పెట్టుకున్న సిఎం రేవంత్ సుంకిశాల ఘటనకు ప్రధాన బాధ్యత వహించాలన్నారు. ఘటన జరిగిన ప్పుడు హైదరాబాద్‌లో ఉన్న సిఎం 24 గంటల తర్వాత బలాదూర్ అంటూ అమెరికా వెళ్లారన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పనులు చేస్తున్న ఏజెన్సీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుపై పర్యవేక్షణా వైఫల్యం, జవాబుదారీతనం లేదని, మళ్లీ తమపై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మంచి అయితే వారి ఖాతా, చెడు అయితే మా ఖాతా అని ప్రశ్నించారు. కాళేశ్వరంలో కుంగుబాటు జరిగితే ఎన్డీఎస్ఏ, ఇతర సంస్థలు హడావుడిగా వచ్చాయని, ఆ విషయంలో కాంగ్రెస్, బిజెపి కూడబలుక్కున్నాయని మేము అనవచ్చా అని ప్రశ్నించారు. మేడిగడ్డ ఘటనను ఎన్నికలున్నప్పటికీ తాము దాచి పెట్టలేదని గుర్తు చేశారు. బిఆర్‌ఎస్‌పై నిందలు వేసి తప్పించుకోవాలని చూడటం భావ్యం కాదని, శాఖాపరమైన విచారణ కాదు, న్యాయ విచారణ జరగాలని కోరారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఆలోచన లోపభూయిష్టంగా ఉందన్నారు. కాంగ్రెస్ నేతలకు పాలన చేతకాదని, దివాళా కోరుతనం తప్ప ఇంకోటి లేదని మండిపడ్డారు. సుంకిశాలను పార్టీ బృందం త్వరలోనే సందర్శిస్తుందని, రిటైర్డ్ ఇంజనీర్లను కూడా తీసుకెళ్తామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టును వాయువేగంతో పూర్తి చేసింది తమ ప్రభుత్వమని, కానీ ఇవాళ కాంగ్రెస్ నేతలు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

# ఆపిల్ ప్రతినిధులతో సిఎం రేవంత్‌రెడ్డి భేటీ

**ఎఐ, ఫ్యూచర్ సిటీ తదితర ప్రాజెక్టులపై చర్చలు**

**హైదరాబాద్‌లో ఆమ్‌జెన్ రీసెర్చ్ సెంటర్**

**ఈ యేడాది చివరలో ప్రారంభం,**

**3వేల మందికి ఉద్యోగాలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 9:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా వివిధ సంస్థల ప్రతినిధులతో సమావేశాలు జరుపుతూ ముందుకు సాగుతున్నారు. తాజాగా కాలిఫోర్నియాలోని ఆపిల్ కంపెనీ ప్రధాన కార్యాలయం క్యూపర్టినో యాపిల్ పార్క్‌ను సిఎం రేవంత్‌రెడ్డి బృందం సందర్శించారు. అనంతరం ఆపిల్ కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఎలక్ట్రానిక్స్ పార్కు,స్కిల్ యూనివర్సిటీ, ఎఐ,ఫ్యూచర్ సిటీ తదితర ప్రాజెక్టులను సిఎం వివరించారు. భవిష్యత్తులో రాష్ట్రానికి,హైదరాబాద్‌కు ఉపయోగపడేలా చర్చలు సానుకూలంగా జరిగాయని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

అమెరికాలోని అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్‌జెన్ తెలంగాణలో కార్యకలాపాలను విస్తరించనుంది. హైదరాబాద్‌లో కొత్తగా రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగం ప్రారంభించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. హైటెక్ సిటీలో ఆరు అంతస్తుల భవనంలో ఈ సెంటర్ ఉంటుంది. దాదాపు 3వేల మందికి ఇక్కడ ఉద్యోగాలు లభిస్తాయి. ఈ ఏడాది చివరి త్రైమాసికం నుంచే కంపెనీ తమ కార్యాకలాపాలు ప్రారంభించనుంది. సిఎం రేవంత్‌రెడ్డి,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఆమ్‌జెన్ ఆర్ అండ్ బి కేంద్రంలో కంపెనీ ఎండీ డాక్టర్ డేవిడ్ రీస్,నేషనల్ ఎగ్జిక్యూటీవ్ మిస్టర్ సోమ్ చటోపాధ్యాయతో సమావేశమయ్యారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచంలో పేరొందిన బయెటెక్ సంస్థ హైదరాబాద్‌ను తమ కంపెనీ అభివృద్ధి కేంద్రంగా ఎంచుకోవటం గర్వించదగ్గ విషయమని అన్నారు. బయో టెక్నాలజీ రంగంలో హైదరాబాద్ ప్రాధాన్యం మరింత ఇనుమడిస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రపంచ స్థాయి సాంకేతికతతో రోగులకు సేవ చేయాలని కంపెనీ ఎంచుకున్న లక్ష్యం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. 40 సంవత్సరాలుగా తమ కంపెనీ బయో టెక్నాలజీ రంగంలో అగ్రగామి సంస్థగా గుర్తింపు సాధించిందని కంపెనీ ఎండీ డాక్టర్ రీస్ అన్నారు. డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలెజెన్స్ కలయికతో కొత్త ఆవిష్కరణలతో మరింత సేవలను అందించేందుకు ఈ సెంటర్ ఏర్పాటు అద్భుతమైన మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. భారత్‌లో తమ కంపెనీ విస్తరణకు సోమ్ చటోపాధ్యాయను నేషనల్ ఎగ్జిక్యూటీవ్‌గా నియమించినట్లు చెప్పారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... అమ్‌జెన్ ఇండియా హైదరాబద్‌ను కేంద్రంగా ఎంచుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఈ నిర్ణయం తెలంగాణలో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ పర్యావరణ వ్యవస్థను చాటి చెపుతుందన్నారు. కంపెనీ విస్తరణకు తగినంత మద్దతు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆమ్‌జెన్ కంపెనీ ప్రపంచంలో వంద దేశాల్లో విస్తరించి ఉంది. దాదాపు 27వేల మంది ఉద్యోగులు ఉన్నారు.

# ప్రేమ పేరిట వేధింపులు.. తాళలేక యువతి ఆత్మహత్య

**ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం.. వేధింపులకు పాల్పడిన దోమడుగు వాసి**



తేజస్విని (ఫైల్)

**గుమ్మడిదల, ఆగస్టు 9, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల పరిధిలోని దోమడుగు గ్రామంలో గురువారం రాత్రి బి ఫార్మసీ విద్యార్థిని తేజస్విని(21) ఆత్మహత్య చేసుకుంది. ప్రేమపేరుతో వేధింపులు భరించలేక ఇంటిపై మూడో అంతస్తు నుండి దూకి బలవన్మరణానికి పాల్పడింది. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. యువతి మృతికి కారకుడైన నిందితుడిని ఉరి తీయాలను కుటుంబీకులు డిమాండ్ చేశారు. దాచారం గ్రామం డీఆర్‌డీవో సంస్థ అభివృద్ధి కోసం ఊరుని ఖాళీచేసి పంపించడంతో మృతురాలి కుటుంబం బతుకు దెరువు కోసం దోమడుగుకు వలస వచ్చింది. కూలీ పనిచేస్తూ జీవనం గడుపుతున్న రామారం రాజుకు కుమారుడు, కుమార్తె తేజస్విని ఉన్నారు. తేజస్విని బీఫార్మసీ రెండవ సంవత్సరం చదువుతోంది. సోషల్ మీడియా ద్వారా పరిచయమైన అవతలి వ్యక్తిని అంచనా వేయలేకపోయిందని, చివరకు ఆకతాయి వేధింపులకు తేజస్విని ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. జిన్నారం సీఐ సుధీర్ కుమార్ వివరాల ప్రకారం.. సోషల్ మీడియా ద్వారా దోమడుగు గ్రామానికి చెందిన శ్రీహరి ఐదు నెలల క్రితం యువతిని ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం చేసుకొని ఫోన్ ద్వారా తరచూ మాట్లాడేవాడు. వివాహం చేసుకోమని వేధింపులకు పాల్పడటం ప్రారంభించడంతో పాటు అమ్మాయితోపాటు వారి కుటుంబానికి కూడా బెదిరింపులకు గురి చేయడతో యువతి మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వరంగల్ ఎంజిఎంలో దారుణం

**పసిగుడ్డను పీక్కుతిన్న కుక్కలు**

**వరంగల్ క్రైం, ప్రభాతవార్త:** వరంగల్ ఎంజీఎంలో దారుణం చోటు చేసుకుంది. నవజాత శిశువును కుక్కలు పట్టుకొచ్చి పీక్కుతిన్నాయి. అయితే అక్కడే ఉన్న సెక్యూరిటీ గార్డులు రోగి బంధువులు వాటిని చెదరగొట్టారు. మృత శిశువును కుక్కలు ఎంజీఎం మార్చురీలో భద్రపరిచారు. విషయం తెలుసుకున్న వరంగల్‌నగర ఏసీపీ నందిరాం నాయక్, ఎంజీఎం అధికారులు సంఘటన వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నాలు చేశారు. ఈ మృత శిశువు ఆడన, మగన అనేది తెలియ రావడం లేదు. కుక్కలు సగం తినివేయడంతో గుర్తుపట్టడం కష్టంగా మారింది. దీంతో పాటు ఘటన ఎంజీఎం పిల్లల వార్డులో జరిగిందా లేక బయటినుంచి శిశువును తీసుకువచ్చాయా అనే కోణంలో ధర్యాప్తు చేపట్టారు.

# రూ. 75 కోట్లతో రాజీవ్ లింక్ కెనాల్

**15న ప్రారంభించనున్న సిఎం రేవంత్**

**వైరాలో సిఎం భారీ బహిరంగ సభ : డి.సిఎం భట్టి**



**వైరా, ప్రభాతవార్త:** ఆగస్టు 15న వైరాలో రైతు రుణమాఫీ, రాజీవ్‌లింకు కెనాల్ ద్వారా గోదావరి జలాలను వైరా నదిలో నింపే బృహత్తర కార్యక్రమాలను పురస్కరించుకొని భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. పెద్ద ఎత్తున జరిగే సీఎం బహిరంగ సభకు రైతులు ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన అనంతరం ఆయన స్నానాల లక్ష్మీపురంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పేరిట ఎనిమిది వేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదని ప్రజా ప్రభుత్వం కేవలం మూడు నెలల్లోనే 75 కోట్లతో పూర్తి చేసిన లింకు కెనాల్ ద్వారా ఈనెల 15 నుంచి లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. మూడు నెలల్లోనే లింకు కెనాల్‌ను పూర్తి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు. రాజీవ్ లింక్ కెనాల్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 15న వైరాకు విచ్చేస్తున్నారని వెల్లడించారు.

అదే విధంగా పార్లమెంట్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారంగా రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని వైరా వేదికగా ఈనెల 15న అమలు చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా వైరాలో నిర్వహించే భారీ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర మంత్రులు అందుబాటులో ఉన్న ఎమ్మెల్యేలు హాజరవుతున్న ఈ సభకు రైతులు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు.

**రూ.100 కోట్ల అభివృద్ధి పనులకు భట్టి శంకుస్థాపన**

వైరా నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా శుక్రవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సుమారు 100కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అమృత్ 2.0 ఫథకంలో భాగంగా 26.87 కోట్ల రూపాయలతో మంచినీటి సరఫరా పథకానికి మున్సిపల్ కార్యాలయం ఎదురుగా శంకుస్థాపన చేసిన అనంతరం మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. పబ్లిక్ హెల్త్ డిఈ నవీన్ మంచినీటి సరఫరా పథానికి సంబంధించిన డిజైన్ మ్యాప్‌ను డిప్యూటీ సీఎంకు చూపించి వివరించారు. ఆ తర్వాత ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సందర్శించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మొత్తం కలియ తిరుగుతూ శిథిలమైన భవనాలను పరిశీలించారు. 200 మంది వరకు విద్యార్థులు ఉన్న ఈ కళాశాలలో ల్యాబ్స్, సరిపోను క్లాస్ రూమ్స్ లేపోవడంతో పాటు శిథిలమైన తరగతి గదుల్లో విద్యాబోధనకు ఇబ్బందిగా ఉందని కళాశాల ప్రిన్సిపల్ నవీన జ్యోతి డిప్యూటీ సీఎంకు నివేదించారు. కళాశాలో నూతన తరగతి గదులు, ల్యాబ్స్ నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపాలని డిఐఈఓ రవిబాబును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. 33కోట్ల రూపాయలతో వైరా రివర్ కెనాల్ ఆధునీకరణతో పాటు రిటైనింగ్ వాల్ నిర్మాణం కొరు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత వైరా పట్టణంలో వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన అనంతరం స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురం వెళ్లారు. శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలోకి తీసుకువెళ్లి స్వామి వారి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క తన మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయ అధికారులు స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

# సైబర్ బాధితులకు అండగా ఉంటాం

**ది గ్రేట్ యాప్ సెక్షన్ హ్యాకథాన్ 2024 ప్రారంభసభలో డిజిపి జితేందర్**



కమాండ్ కంట్రోల్‌లోని సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో జరిగిన హ్యాకథాన్ 2024ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతున్నడిజిపి జితేందర్. చిత్రంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో శిఖా గోయల్ సహా ఇతర అధికారులున్నారు

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** మారుతన్న కాలంలో సైబర్ భద్రత అత్యంత కీలకంగా మారింద ని డిజిపి జితేందర్ అన్నారు. ఇందులో డిజిటల్ సైబర్ సెకూ్యరిటీ మరింత కీలకంగా వుందని ఆయన తెలిపారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో గల సైబర్ సెక్యూరిటీ బ్యూరో నిర్వహించిన ది గ్రేట్ యాప్ సెక్షన్ హ్యాకథాన్ 2024ను డిజిపి జితేందర్ శుక్రవారం ప్రారంభించారు. డేటా సెక్యూరిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు 200 మంది వరకు విద్యార్థులతో పాటు సైబర్ రంగాని కి చెందిన వారు హాజరయ్యారు. ఈ సంర్భంగా డిజిపి జితేందర్ మాట్లాడుతూ ప్రస్తుతం డిజిటల్ సైబర్ సెక్యూరిటీ ఎంతో ముఖ్యమైనదిగా తెలిపారు. హ్యాకథాన్ 2024లో దేశ, విదేశాల నుంచి పది వేల మం ది ఆన్‌లైన్ ద్వారా పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఈ తరహా కార్యక్రమాలు మ రిన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటయ్యాక సైబర్ నేరాలకు సంబంధించి అనేక కేసులను చేధించామని డిజిపి తెలిపారు. సైబర్ నేరగాళ్ల బారినపడి డబ్బులు కోల్పోయిన వారికి గత ఏడాది 150 కోట్ల రూపాయల వరకు తిరిగి ఇప్పించామని ఆయన అన్నారు. సైబర్ నేరగాళ్ల బాధి తులకు పోలీసు శాఖ అండగా వుంటుందని, వారిని ఆదుకుంటుందని ఆయన తెలిపారు. ఇప్పుడు నిర్వహిస్తున్న హాకథాన్ పోటీల వల్ల ప్రపంచ వ్యాప్తంగా గల వెబ్‌సై ట్లు, యాప్‌లలో వున్న అక్ర మాలను, అడ్డగోలు వ్యవహారాలను కనిపెడతామని డిజిపి తెలిపారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖా గోయల్ మాట్లాడుతూ సైబర్ నేరాల బాధితుల్లో విద్యావంతులే ఎక్కువగా వుంటున్నారని తెలిపారు. మొత్తం బాధితుల్లో 70 శాతం మంది విద్యావంతులే వుండడం గమనార్హమని ఆమె తెలిపారు. ఐటి ఉద్యోగుల సంఖ్య 56 శాతం వుందని ఆమె తెలిపారు. సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేబట్టిన అనేక కార్యక్రమాలు మంచి ఫలితా లను అందుకున్నాయని ఆమె తెలిపారు. ఇప్పుడు ప్రారంభించిన హాకథాన్‌లో 20 దేశాలకు చెందిన పది వేల మంది ఆన్‌లైన్ ద్వారా పాల్గొంటున్నారని ఆమె తెలిపారు. ఇందులో గెలిచిన వారితో సైబర్ సెక్యూరిటీ బ్యూరో కలిసి పనిచేస్తుందని శిఖా గోయల్ చెప్పారు. కేంద్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ ఉప కార్యదర్శి భవేష్ మిశ్రా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ని మిషానికి రెండు సైబర్ నేరాలు నమోదవుతున్నాయని అన్నారు. ఇదే సమయంలో అనేక మంది బాధితులు ముందుకు రావడం లేదని ఆయన తెలి పారు. గత ఏడాది సైబర్ నేరాల వల్ల బాధితులు 7500 కోట్ల రూపాయలను పోగొట్టుకున్నారని ఆయన తెలిపారు.

# శ్రీచైతన్య విద్యా సంస్థల గురుకుల్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఐఐటి ఎన్ఐటికి..

**ప్రసిద్ధ విద్యా సంస్థల నుండి 213 మంది నిపుణుల ఎంపిక**

**హైదరాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** భారతదేశంలో ప్రముఖ విద్యా సంస్థలుగా పేరు ప్రఖ్యాతి పొందిన శ్రీచైతన్య విద్యా సంస్థలు ఇటీవల నిర్వహించిన గురుకుల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ద్వారా ఐఐటి, ఎన్ఐటితో పాటు ఇతర ప్రఖ్యాత విద్యా సంస్థల నుంచి 213 మంది నిపుణులను నియమించినట్లు గర్వంగా ప్రకటించాయి. మా కొత్త ఫ్యాకల్టీ సభ్యు లకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం ద్వారా జెఈఈ, నీట్, ఐఎఎస్ అకాడమీలు వంటి ప్రముఖ పరీక్షలలో ఉత్తమ విద్యా శిక్షణను అందించేందుకు సిద్ధం చేశామని తెలిపారు. అత్యుత్తమ ఫ్యాకల్టీని ఎంపిక చేయడం ద్వారా విద్యార్థులకు అత్యున్నతమైన విద్యా అవకాశాలను అందించడమే కాకుండా వారి శిక్షణా సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచడం, నూతన శిక్షణ పద్దతులను అందించడం తద్వారా విద్యా రంగంలో నూతన మైలురాళ్లను చేరుకోగలమని శ్రీచైతన్య విద్యా సంస్థలు విశ్వసిస్తున్నాయి. ఈ కొత్తగా రిక్రూట్ అయిన ఫ్యాకల్టీ శ్రీచైతన్య ప్రతిష్టాత్మక సూపర్ 60, సి ఐపిఎల్, నీట్, జేఈఈ మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్‌డన ప్రిపరేషన్ కోర్సులకు సరికొత్త ఉత్తేజాన్ని అందిస్తారు. వారి విద్యా పద్దతులు, అను భవం, అంకితభావం విద్యార్థుల విజయానికి మరింత దోహదపడతాయని దృఢంగా నమ్ముతున్నారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ మా విద్యా సంస్థ నిర్వహించిన గురుకుల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ద్వారా భారతదేశం నుంచి అత్యుత్తమ విద్యా వేత్తలను ఎంపిక చేసినందుకు గర్వపడుతున్నట్లు చెప్పారు. ఇది విద్యా వ్యవస్థకు నూతన ఉత్సాహాన్ని ప్రేరణను అందిస్తుందని చెప్పారు. 39 సంవత్సరాలకు పైగా జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్షలలో విజయాలను సొంతం చేసుకోవడమే కాకుండా ఒలింపియాడ్స్, ఐఐటి జేఈఈ, నీట్‌లో అత్యుత్తమ శిక్షణ ఇస్తూ జేఈఈ మెయిన్, జేఈఈ అడ్వాన్స్‌డ్, నీట్ పరీక్షల్లో ఆలిండియా ర్యాంక్‌లను సాధించి తల్లిదండ్రుల నమ్మకాన్ని చూరగొని జాతి గర్వించే విశ్వ విజేతలను శ్రీచైతన్య అందిస్తోందని వెల్లడించారు. జూలై 2024లో తమ విద్యార్థి ఎంవి ఆదిత్య ప్రతిష్టాత్మక అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్ 2024లో స్వర్ణ పతకాన్ని సాధించి భారతదేశానికి ప్రతిష్టాత్మక విజయం అందించి ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు అందుకోవడం జరిగిందన్నారు. ఇది తమ విద్యా సం్థ ప్రతిభ, కృషికి దక్కిన గుర్తింపు అనీ, ఈ సందర్భంగా తమ విద్యార్థులు సాధించిన విజయాలను గుర్తు చేశారు. సమగ్ర శిక్షణ పద్దతులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఆధునిక వనరులు విద్యారంగంలో ఎన్నో మైలురాళ్లను అధిగమించాయని అన్నారు.

# క్రెడాయబిలిటీ నేపథ్యంలో ప్రారంభమైన రెండో క్రెడాయ్ ప్రాపర్టీ షో



క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభిస్తున్న దృశ్యం

**హైదరాబాద్ (కొంపల్లి), ఆగస్టు 9, ప్రభాతవార్త:** దేశంలోని ప్రైవేట్ రియల్ ఎస్టేట్ డెవలపర్ల అత్యున్నత సంస్థ, క్రెడాయ్, కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా, హైటెక్స్‌లో క్రెడాయబిలిటీ నేపథ్యంతో నిర్వహించిన ప్రాపర్టీ షో అపూర్వ విజయం అందించిన ఉత్సాహంతో తమ రెండో క్రెడాయాబిలిటీ షోను శుక్రవారం నిర్వహించింది. ఆగస్టు 9 నుంచి 11 వరకు కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ క్రెడాయాబిలిటీ షో జరగనుంది. ఈప్రాపర్టీ షోలో బాలానగర్, కొంపల్లి, శామీర్‌పేట్, మేడ్చల్, అల్వాల్, పటాన్‌చెరు తదితర ప్రాంతాల్లోని అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లు, విల్లాలు, ప్లాట్లు, కమర్షియల్ స్పేస్‌లతో కూడిన అత్యుత్తమ ప్రాజెక్టులు ఒకే చోట ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా క్రెడాయి హైదరాబాద్ ప్రెసిడెంట్ వి.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సిఆర్ఈ మ్యాట్రిక్స్‌తో కలిసి క్రెడాయ్ హైదరాబాద్ చేసిన అధ్యయనం ద్వారా రూపొందించిన హైదరాబాద్ హౌసింగ్ రిపోర్ట్‌లో వెల్లడి చేసిన ఈ సంఖ్యలు బ్రాండ్ హైదరాబాద్‌పై వేగవంతమైన కదలిక, సానుకూల సెంటిమెంట్‌ను హైలైట్ చేస్తాయ న్నారు. వేగవంతమైన రవాణా కారిడార్ల కోసం ప్రణాళికలు వంటి ప్రతిష్టాత్మకమౌన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ద్వారా హైదరాబాద్ వేగంగా ప్రపంచ నగరంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం, నగరంలో వారసత్వ సంపదను కాపాడుతూ, సుస్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తూ నగరంలో అభివృద్ధి, పెట్టుబడులను వేగవంతం చేసేందుకు వేగంగా నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తోందన్నారు. క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ ఎన్.జైదీప్‌రెడ్డి మాట్లాడుతూ ఒక నగరం యొక్క రియల్ ఎస్టేట్ వృద్ధి పారిశ్రామిక, మౌలిక సదుపాయాల అభివృద్ధిని ప్రోత్సహించే ప్రభుత్వ విధానాలపై ఆధారపడి ఉంటుందన్నారు. ఎలివేటెడ్ కారిడార్ల కోసం రక్షణ భూములను సేకరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రయత్నాలు నగరం యొక్క ఉత్తర భాగ అభివృద్ధికి గణనీయంగా తోడ్పడనున్నాయన్నారు. హైదరాబాద్ ప్రపంచ వ్యాపార కేంద్రంగా ఉందని, ఎంఎన్‌సిలను ఆకర్షిస్తుందని, శక్తివంతమైన స్థానిక వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహిస్తుందన్నారు. ఆధునిక కొనుగోలుదారుల అంచనాలకు అనుగుణంగా ఇప్పుడు ప్రీమియం హౌసింగ్ స్మార్ట్ హోమ్ టెక్నాలజీలు, పర్యావరణ అనుకూల ఫీచర్‌లను ఎలా పొందుపరిచిందో చూపిస్తుందన్నారు. క్రెడాయ్ హైదరాబాద్ సెక్రటరీ బి.జగన్నాథరావు మాట్లాడుతూ నగరం అంతగా సమగ్ర వృద్ధిని నిర్ధారించడానికి పారిశ్రామిక కారిడార్లు హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ అంతటా విస్తరించి ఉన్నాయని, నార్త్ కారిడార్ దీనివల్ల లాభపడిందన్నారు. ఈ ప్రాంతాన్ని పశ్చిమ హైదరాబాదన స్థాయికి తీసుకువెళ్ళేందుకు కండ్లకోయలో 100 కంపెనీలకు ఆతిథ్యం ఇవ్వగలదని, 50వేల మందికి ఉపాధి కల్పించగల అత్యంత ఎత్తైన ఐటీ టవర్‌ను నిర్మిస్తున్నారన్నారు. నోవార్టిస్, గ్లాక్సో స్మిత్‌క్లైన్ వంటి ప్రపంచ దిగ్గజాలతో సహా 200 కంపెనీలు, 15వేల మంది ఉద్యోగులతో ఈ ప్రాంతం బయో మెడికల్ ఆర్ అండ్ డికి కూడా కేంద్రంగా ఉందన్నారు. హైదరాబాద్ నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్ వృద్ధిని మరింత వేగవంతం చేస్తుందని, ఇది గృహాలకు డిమాండ్‌ను పెంచుతుందన్నారు.

# రెజ్లింగ్‌లో కాంస్యం

**ఒలింపిక్స్‌లో భారత్‌కు 6వ పతకం**



**ప్యారిస్, ఆగస్టు 9:** ప్యారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు నాలుగో కాంస్యం లభించింది. రెజ్లర్ల పరాజయాల పరంపర కొనసాగుతున్న తరుణంలోయువకెరటం ఆమన్ షెరావత్ పంజావిసిరాడు. 57 కిలోల విభాగంలో ప్యూర్టీరికోకు చెందిన డేరియన్ డోయ్ క్రూజ్‌ను ఓడించి కాంస్యపతకం సాధించాడు. అమన్ షెరావత్ భారత్‌లో ఏడో కుస్తీవీరుడుగా పతకాలు సాధించిన జాబితాలో చేరాడు. ఒలింపిక్స్‌లో వరుసగా రెజ్లింగ్‌లో భారత్ ఐదోసారి పతకం సాధించింది. 21 ఏళ్ల అమన్ షెరావత్ ప్యూర్టోరికోకు చెందిన 13-5 తేడాతో మెడల్ సాధించాడు. ఒలింపిక్స్‌లో మొదటిసారి 1952లో కెడిజాదవ్ సాధిస్తే 2008లో శుసీల్‌కుమార్ 2008లోను, 2012లో కాంస్యపతకాలు సాధించాడు. యోగేశ్వర్ దత్ రజతపతకం 2012లో సాధించగా సాక్షిమాలిక్ 2016కాంస్యపతకం సాధించింది. బజరంగ్‌పూనియా కూడా 2020లో కాంస్యం సాధిస్తే రవిదహియా 2020లో పతకం సాధించాడు. అంతకుముందు జరిగిన మ్యాచ్‌లో పదిపాయింట్లతో అమన్ వ్లాదిమిర్ ఎగోరోవ్‌ను ఓడించాడు. నార్త్ మెసిడోనియాకు చెందిన ఈ క్రీడాకారుడితో 16వ రౌండ్‌లో విజయం సాధించాడు. 12-0 స్కోరుతో అల్బేనియా కు చెందిన జెలిమ్‌ఖాన్ అబకానోవ్‌ను క్వార్టర్ ఫైనల్స్‌లో ఓడించాడు. టోక్యో ఒలింపిక్స్‌లో రవికుమార్‌ను జాతీయ ఎంపిక ట్రయల్స్‌లో అమన్ ఓడించాడు. దీనితో ఆతడిని ప్యారిస్‌కు ఎంపికచేసారు. ఈ రజత పతకంతో భారత్ ఇపుడు రెజ్లింగ్‌లోకూడా ఒలింపిక్‌గేమ్స్‌లో పతకం సాధించినట్లయింది. 2008 తర్వాత ఇదే రెజ్లింగ్‌లో భారత్‌కు పతకం రావడం మొదటిసారి.



# తిరుమల మఠంలో రెండో పెళ్లికి సిద్ధం

**మొదటి భార్య రాకతో విఫలం..**

**యువకుడితోపాటు కుటుంబం పరార్**

**తిరుమల, ఆగస్టు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** మొదటి భార్య ఉండగానే పలు కార ణాలతో రెండో పెళ్లికి సిద్ధమైన ఓ యువకుడి బాగోతం ఇది. తిరుమలలోని ఓ మఠంలో రెండోపెళ్లి గుట్టుగా చేసుకుందామని కుటుంబసభ్యులతో కలసి వచ్చిన అతనికి చివరకు చేదు సంఘటన ఎదురైంది. దీంతో అక్కడ నుండి యువకుడు, కుటుంబసభ్యులు పరారయ్యారు. తిరుమల 2 టౌన్ సిఐ ఎ.సత్యనారాయణకు అందిన ఫిర్యాదు మేరకు.. హైదరాబాద్‌కు చెందిన రాకేశ్‌కు హనుమకొండకు చెందిన సంధ్యతో 2016లో పెద్దల సమక్షంలో వివాహమైంది. వివాహమైన తరు వాత కొంతకాలం వీరి కాపురం సవ్యంగానే సాగింది. వీరికి ఓ పాప కూడా ఉంది. ఈ మధ్య భార్యభర్తల మధ్య కుటుంబ తగాదాలు కారణంగా ఇరువురు దూరంగా ఉంటున్నారు. ఈ విషయంలో కోర్టులో కేసు కూడా నడుస్తోంది. ఈ నేపథ్యంలో రాకేశ్ మరో యువతితో తిరుమలలో రెండో పెళ్లి చేసుకునేందుకు సిద్ధమై కుటుంబ సభ్యులు, బంధువులతో తిరుమలలో ఓ మఠానికి చేరుకున్నారు. ఇక్కడ పెళ్లి ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సంధ్యకు అందిన సమాచారంతో ఆమె శుక్రవారం తిరుమలకు చేరుకుంది. తిరుమల 2 టౌన్ సిఐ సత్యనారాయణను ఆశ్రయించింది. పోలీసులు మఠానికి చేరుకునేలోపు రాకేశ్ అతని కుటుంబసభ్యులు పరారయ్యారు. అయితే పోలీసుల విచారణలో ఆ మఠంలో ఎలాంటి వివాహాలు జరిపించడం లేదని తెలిపారు. దీనిపై యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. తిరుమలలోని మఠాల నిర్వాహకులు శుభకార్యాలు జరిపించే ముందు యువతీ యువకుల పూర్తివివరాలు తెలుసుకోవాలని, చట్టప్రకారం పెళ్లిళ్ల చేయాలని సిఐ సత్యనారాయణ ఆదేశించారు. ఏదేని అక్రమాలకు పాల్పడితే, రెండోపెళ్లి ఇలాంటివి జరిపించేముందు పోలీసులకు సమచారం ఇవ్వాలని కోరారు.

# ప్రాజెక్టులు, చెరువుల్లో పూడికతీతకు సర్కార్ సన్నద్ధం

**14 నాటికి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశం**

**ఇరిగేషన్, మైనింగ్, జియాలజీ శాఖల సమన్వయంతో పూడికతీత**

**ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో కేబినెట్ సబ్ కమిటీ తొలి భేటీ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 9:** మేజర్ ప్రాజెక్టుల పనితీరులకు ఎలాంటి అవాంతరాలు లేకుండా పూడికతీత పనులు జరగాలని చర్చించి సంబం ధిత అధికారులకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ సబ్ కమిటీ ఆదేశాలు జారీ చేసింది. ప్రాజెక్టులు,చెరువుల్లో పూడికతీత పనులు,రిపేర్ వర్క్స్, రిజర్వాయర్ల నిర్వహణ తదితర అంశాలపై కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆదేశం మేరకు ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సాయంత్రం సచివాలయంలో సమావేశమైంది. ఈ సందర్భంగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పనులను నిర్వహించడానికి నీటిపారుదల శాఖతో పాటు మైన్స్,జియాలజీ విభాగాల అధికారులు కూడా సమన్వయంతో సమగ్ర విధానాన్ని రూపొందించుకోవాలని,ఈనెల 14వ తేదీకల్లా నివేదిక సమర్పించాలని కేబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది. కేబినెట్ సబ్ కమిటీలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు కూడా సభ్యులుగా ఉన్నారు. ప్రాజెక్టులో పూడికతీత పనులకు కేంద్ర ప్రభుత్వమే అనుమతి ఇచ్చినందున ప్రత్యేకంగా పర్యావరణ మంత్రిత్వ శాఖ నుంచి మళ్లీ అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదని మంత్రులు స్పష్టం చేశారు. పూడికతీత సమయంలో ప్రాజెక్టులకు కొన్ని ఇబ్బందులు వస్తాయేమోనని ఆందోళన సహజమని, కానీ వాటికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా పకడ్బందీ విధానాన్ని రూపొందించాలని అధికారులకు కేబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. ప్రాజెక్టుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండొద్దని క్లారిటీ ఇచ్చింది. పూడిక తీత ద్వారా వచ్చే మట్టి సారవంతంగా ఉంటుందని, దానిని రైతులకు ఉచితంగా ఇవ్వాలని స్పష్టం చేసింది. కానీ రైతులు వారి పొలాల వరకు తీసుకెళ్లడానికి అవసరమయ్యే రవాణా ఖర్చును వారే భరించాలని కేబినెట్ సబ్ కమిటీ అభిప్రాయపడింది. పూడికతీత ద్వారా వచ్చిన మట్టి,ఇసుకను ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరించాలని,ఇసుకను ఆయా ప్రాజెక్టుల ఇతర నిర్మాణ అవసరాలకు వినియోగించాలని సూచించింది. పూడికతీత అంశంపై ఈనెల 14 నాటికి సమగ్ర నివేదిక ఇవ్వాలని, అందుకోసం ఇరిగేషన్, మైనింగ్,జియాలజీ శాఖలు పరస్పరం సమావేశమై చర్చించుకోవాలని పేర్కొన్నది.

తెలంగాణ ప్రభుత్వం
(పోలీస్ విభాగం)
ఇ-టెండర్ నెం. SS-I/148/STORES/CYB/2024 తేది: 09.08.2024
సైబరాబాద్ ట్రాఫిక్ శాఖ కొరకు ఫోల్డబుల్ ఐరన్ బ్యారికేడ్స్ (100) నం.ల సరఫరా నిమిత్తం అధీకృత OEM వంపిణీదారులు/డీలర్‌లు/ ఛానల్ భాగస్వాముల నుండి బిడ్స్ కోరబడుతున్నవి. టెండర్ అప్‌లోడింగ్‌కు మొదటి తేదీ 12.08.2024 సా.04.30గం. నుండి మరియు ఆన్‌లైన్ టెండర్ అప్‌లోడింగ్ యొక్క చివరి తేది: 22.08.2024 సా.5.00గం. 23.08.2024న టెండర్ తెరవబడును.
సం/-. కమిషనర్ ఆఫ్ పోలీస్ తరఫున, సైబరాబాద్.
DIPR.No.2736-PP/CL/Advt/1/2024-25 తేది: 09.08.2024

# తెరకెక్కనున్న 'తల్లిమనసు'

యాభైకి పైగా సినిమాలను తీసిన ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ నిర్మాతగా తొలిసారి సినీరంగంలోకి అడుగుపెట్టి నిర్మిస్తున్న చిత్రం 'తల్లిమనసు'. రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులు. ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై తెరకెక్కనున్న ఈ చిత్రం ద్వారా సినీ దర్శకత్వ శాఖలో విశేష అనుభవం గడించిన వి. శ్రీనివాస్(పిప్పీ) దర్శకుడిగా పరిచయమవుతున్నారు. హైదరాబాద్‌లోని అన్నపూర్ణా స్టూడియోలో ఈ చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం జరిగింది. ముహుర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత పోకూరి బాబురావు క్లాప్ నివ్వగా, ఏషియన్ గ్రూప్ ఎం.డి. భరత్ నారంగ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం, దర్శకుడు భీమనేని శ్రీనివాస రావు తదితరులు పూజా కార్యక్రమాలలో పాల్గొని, చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం జరిగిన ప్రెస్‌మీట్‌లో చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ 'టైటిల్ చూస్తేనే ఇది ఎంత మంచి సబ్జెక్టు అన్నది అర్థమవుతుంది. మా అబ్బాయి అభిరుచే ఈ బ్యానర్ స్థాపనకు కారణమయ్యింది. తల్లిపాత్ర కోసం ఎంతో మందిని ప్రయత్నించాం. ఎట్టకేలకు పాత్రలో ఒదిగిపోయే మంచి ఆర్టిస్టు రచిత దొరికారు. నా దగ్గర ఎంతోమంది సహాయ, కో–డైరెక్టర్లుగా పని చేశారు. వి. శ్రీనివాస్‌లో అద్భుతమైన టాలెంట్ చేసి ఆయనకు అవకాశం కల్పించాం' అని అన్నారు. దర్శకుడు వి. శ్రీనివాస్‌మాట్లాడుతూ, పూర్వాశ్రమలో దర్శకత్వ శాఖలో పవన్‌కళ్యాణ్ సినిమాతోపాటు ముత్యాల సుబ్బయ్య, ఎస్.జె.సూర్య, త్రివిక్రమ్ వంటి పలువురు ప్రముఖ దర్శకుల వద్ద పని చేశాను. ఓ మధ్యతరగతి తల్లి చుట్టూ తిరిగే చక్కటి కుటుంబ కథా చిత్రమిది. ఆమె మనోవేదన, సంఘర్షణను ఇందులో ఆవిష్కరిస్తున్నాం' అని అన్నారు. చిత్ర దర్శకుడు ముత్యాల అనంత కిషోర్ మాట్లాడుతూ, 'ఒక మంచి సినిమా తీయాలన్న సంకల్పమే ఈ సినిమాకు కారణం? నాన్న పేరు నిలబెట్టేలా చిత్రమిది. ఆమె మనోవేదన, సంఘర్షణ ఇందులో ఆవిష్కరిస్తున్నాం' అని చెప్పారు. నటీనటులు రచిత మహాలక్ష్మి, సాత్విక్, సాహిత్య మాట్లాడుతూ, నటించడానికి ఎంతోఅవకాశం ఉన్న పాత్రలు తమకులభించాయని ఆనందం వ్యక్తం చేయగా, ఈ సమావేశంలో రచయితలు మరుధూరి రాజా, నివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్రంలో ఇతర ముఖ్యపాత్రలలో, రఘుబాబు, శుభలేఖసుధాకర్, సాహిత్య, వైష్ణవి, దేవిప్రసాద్, ఆదర్శబాలకృష్ణ శాంత కుమార్, గౌతంరాజు, దేవిశ్రీ, శ్రీహర్ష తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి మూలకథ: శరవణన్, కథా విస్తరణ: ముత్యాల సుబ్బయ్య, మరుధూరి రాజా, మాటలు: నివాస్,పాటలు: భువనచంద్ర, సంగీతం: కోటి, డిఓపి: ఎన్‌వి సుధాకర్ రెడ్డి.



# 'డబుల్ ఇస్మార్ట్' బిగ్ బుల్ సాంగ్

డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, ఉస్తాద్ రామ్‌పోతినేని హైలీ ఈయాంటిసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ 'డబుల్ ఇస్మార్ట్' థియేట్రికల్ రిలీజ్‌కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. సెన్సేషనల్ ప్రమోషన్ కంటెంట్‌తో నేషనల్ వైడ్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తున్న ఈ మూవీ ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. బాలీవుడ్ స్టార్ సంజయ్‌దత్ ఈ మూవీ పవర్‌ఫుల్ రోల్ పోషిస్తున్నారు. కావ్యథాపర్ హీరోయిన్. బిగ్‌బుల్ అనే స్పెషల్ సాంగ్ లాంచ్ చేశారు మేకర్స్. పూరి జగన్నాథ్ తన విలన్‌లను పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ని ప్రెజెంట్ చేయడంలో స్పెషలిస్ట్. ఇప్పుడు ఆయన డబుల్ ఇస్మార్ట్‌లో మెయిన్ విలన్‌పై ఒక పాటను ఇంక్లూడ్ చేశారు. బిగ్‌బుల్ క్యారెక్టర్‌ని సంజయ్‌దత్ పోషించారు. మణిశర్మ కంపోజ్ చేసిన 'బిగ్‌బుల్' విజువల్, మ్యూజికల్‌గా పవర్ ఫుల్ నెంబర్, హైఎనర్జీ, పండుగ వాతావరణంలో సెట్ చేయబడిన ఈ పాట, కావ్యథాపర్ గ్లామర్ టచ్ యాడ్ చేసింది. సినిమాలోని కీలకపాత్రలను ఒకచోట చేర్చింది. వారి పెర్ఫార్మెన్స్ డ్యాన్స్‌ఫ్లోర్‌ను అదరగొడుతోంది. భాస్కభట్ల రవికుమార్ సాహిత్యం బిగ్‌బుల్ పాత్ర ఎసెన్స్‌ని ప్రజెంట్ చేస్తోంది.పృథ్వీచం, సంచన కల్మంజే వోకల్స్ మరింత ఎనర్జీని ఇచ్చాయి. డబుల్ ఇస్మార్ట్‌ను పూరి కనెక్ట్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మికౌర్. సామ్‌కెనాయుడు, జియాని జియోనెలీ సినిమాటోగ్రఫీ అందించారు. ఈచిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ హాషల్లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ముంబైలో గ్రాండ్‌గా జరిగిన బిగ్‌బుల్ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ మాట్లాడుతూ, అందరికీ నమస్తే. తెలుగు సినిమా డైనమిక్స్‌ని మార్చిన డైరెక్టర్ పూరి జగన్నాథ్. ఈ సినిమా నన్ను పార్ట్ చేసి, బిగ్‌బుల్‌గా ప్రజెంట్ చేస్తున్న పూరి సర్‌కి థాంక్‌యూ. తప్పకుండా ఈ సినిమా చూడండి మీ అందరికీ నచ్చుతుంది. సినిమా చాలా ఎంజాయ్ చేస్తారు. అందరికీ థాంక్‌యూ అన్నారు. ఉస్తాద్ రామ్‌పోతినేని మాట్లాడుతూ, నార్త్ ఆడియెన్స్ సౌత్ ఫిలిమ్స్‌ని ఇష్టంగా చూస్తారు. సంజయ్ ఇందులో హైలెట్. ఈ క్యారెక్టర్‌ని ఆయన తప్పిదే మరోకరు చేయలేరు. ఆయన స్వీట్ హార్ట్. ఆయనతో వర్క్‌చేయడం హానర్.ఆల్వేస్ హానర్ థాంక్‌యూ అన్నారు. డైరెక్టర్ పూరి జగన్నాథ్ మాట్లాడుతూ, జగన్నాథ్ మాట్లాడుతూ, నేను సంజయ్ బాబాకి బిగ్ ఫ్యాన్స్‌ని. ఆయనకి నాలుగు దశాబ్దాల అనుభవం వెర్సటైల్ యాక్టర్. అన్ని రకాల పాత్రలు చేశారు. ఆయన డబుల్ ఇస్మార్ట్ చేయడం చాలా హ్యాపీగా వుంది. ఈ సినిమా చేసినందకు ఆయనక థాంక్‌యూ అన్నారు. హీరోయిన్ కావ్యథాపర్ మాట్లాడుతూ, సంజయ్‌తో స్క్రీన్ చేసుకునే అవకాశం రావడం డ్రీకం ట్రూ మూవెంట్. ఆయన స్క్రీన్ షేర్ చేసుకోవడం బ్లెసింగ్. రామ్ బెస్ట్ కోస్టార్, చార్మికి హ్యాట్సప్. ఆమె చాలా కెరికంగ్ పర్సన్. జగన్నాథ్‌గారి హీరోయిన్‌గా రావడం నా అదృష్టం ఈ సినిమాకి అవకాశ ఇచ్చిన ఆయకి వెరీ థాంక్స్ అన్నారు. నిర్మాత ఛార్మికౌర్ మాట్లాడుతూ, డబుల్ ఇస్మార్ట్‌ని ముంబైలో ప్రమోట్ చేయడం చాలా ఆనందంగా వుంది. నార్త్ ఇండియాలో డబుల్ ఇస్మార్ట్ హ్యూజ్ హిట్ అవుతుందనే నమ్మకం వుంది అన్నారు. పూరీ కనెక్ట్ సీఈవో విష్ మాట్లాడుతూ,హలో ముంబై అందరికీ థాంక్‌యూ. డబుల్ ఇస్మార్ట్ సినిమా మంచి బిర్యానీ, డబుల్‌కా మీట తిన్నఫిలింగ్ ఇస్తుంది. టీం అందరికీ థాంక్‌యూ. యాక్టర్ అలీ మాట్లాడుతూ, ప్రతి సినిమాలో ఒక డిఫరెంట్ క్యారెక్టర్ ఇస్తారు అని అన్నారు. నటీనటులు: రామ్ పోతినేని, సంజయ్‌దత్, కావ్యథాపర్, అలీ గెటప్ శ్రీను తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరి జగన్నాథ్, నిర్మాతలు: పూరిజగన్నాథ్, ఛార్మికౌర్, బ్యానర్: పూరి కనెక్ట్, వరల్డ్ వైడ్ రిలీజ్: ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ (నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి), సీఈవో: విషురెడ్డి, సంగీతం: మణిశర్మ, సినిమాటోగ్రఫీ: సామ్‌కేనాయుడు, జియాని జియాన్నెలి, స్టంట్ డైరెక్టర్: కేచ, రియల్ సతీష్, పీఆర్వో: వంశీ–శేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా తదితరులు.



# 'హరిహర వీరమల్లు' టీజర్ విడుదల

పవన్‌స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'హరిహర వీరమల్లు' పై దేశ వ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. ఈ పీరియాడికల్ చిత్రానికి మరో అదనపు ఆకర్షణ తోడైంది. లెజండరీ భారతీయ నటులలో ఒకరైన అనుపమ్ ఖేర్ 'హరిహర వీరమల్లు' లో భాగమయ్యారు. ఈ చిత్రంలో ఆయన అంత్యంత విలువైన, గౌరవనీయమైన పాత్ర పోషిస్తున్నారు. పవన్‌స్టార్ పవన్ కళ్యాణ్ తొలి సారిగా లెజెండరీ నటుడు అనుపమ్ ఖేర్‌తో తెరను పంచుకోబోతున్నారు. ఈ ఇద్దరు అగ్రనటుల కలయికలో వచ్చే సన్నివేశాలు సినిమాకి ఆకర్షణగా నిలిచి, అభిమానులను ఎంతగానో అలరిస్తాయని నిర్మాతలు చెబుతున్నారు. 'హరిహర వీరమల్లు' చిత్రం జీవితాంతం గుర్తుండిపోయే మధురానుభూతిని అందిస్తుందని వాగ్దానం చేస్తున్నారు. ఇటీవల, యువదర్శకుడు జ్యోతికృష్ణ 'హరిహర వీరమల్లు' చిత్ర దర్శకత్వం బాధ్యతలను తీసుకొని, సినిమాపై అంచనాలను పెంచే ప్రత్యేక టీజర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా కోసం ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న పవన్‌కళ్యాణ్ అభిమానులు, ప్రత్యేక టీజర్ విశేషంగా ఆకట్టుకోవడంతో, రెట్టింపు ఉత్సాహంతో మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎంతో ప్రతిభగల సాంకేతిక నిపుణుల 'హరిహర వీరమల్లు' చిత్రం కోసం పని చేస్తున్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు మనోజ్ పరమహంస ఈ చిత్రం యొక్క మిగిలిన భాగం చిత్రీకరణ పూర్తి చేయడం కోసం సాంకేతిక బృందంలో చేరారు. లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి, వీఎఫ్ ఎక్స్ సూపర్ వైజర్ బాహుబలి ఫేమ్ శ్రీనివాస్ మోహన్ వంటి దిగ్గజాలు ఈ అద్భుత చిత్రం కోసం పని చేస్తున్నాయి. ప్రముఖ నిర్మాత ఏ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే మిగిలిన భాగం చిత్రీకరణను ప్రారంభించనున్నారు. ప్రస్తుతం చిత్రబృందంలొకేషన్ల వేటలోఉంది. మరో వైపు సమాంతరంగా నిర్మాణానంతర పనులు ప్రారంభించారు. వీఎఫ్ఎక్స్ పనులుజరుగుతున్నాయి. ఈ చిత్రం రెండుభాగాలుగా విడుదల కానుంది.



# ప్రేమికులంతా కనెక్ట్ అయ్యే మూవీ 'పాగల్ వర్సెస్ కాదల్'




యంగ్ హీరో విజయ్‌శంకర్

'దేవరకొండలో విజయ్ ప్రేమకథ', 'ఫోకస్' వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. యంగ్ టాలెండెడ్ హీరో విజయ్‌శంకర్. ఆయన హీరోగా నటించిన కొత్త సినిమా 'పాగల్ వర్సెస్‌కాదల్'. ఈ చిత్రంలో విషిక హీరోయిన్‌గా నటిస్తోంది. శివత్రి ఫిలింస్ బ్యానర్‌పై పద్దాన మన్మథరావు నిర్మిస్తున్నారు. రాజేశ్ ముదునూరి దర్శకత్వం వహిస్తున్నారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన 'పాగల్ వర్సెస్ కాదల్' సినిమా ఈనేపథ్యంలో తన కెరీర్‌తోపాటు చిత్ర విశేషాలను తాజా ఇంటర్వ్యూలో తెలిపారు హీరో విజయ్‌శంకర్. డైరెక్టర్ రాజేశ్ ముదునూరి 'పాగల్ వర్సెస్ కాదల్' కథ చెప్పినప్పుడు యూనిక్‌గా వుందనిపించింది. ప్రతి కామన్ ఆడియెన్‌కు రీచ్ అయ్యే సబ్జెక్ట్ ఇది. మనం మనలైఫ్‌లో ఇలాంటి సందర్భాలు, క్యారెక్టర్స్ చూశామనే ఫీల్ కలుగుతుంది. 'పాగల్ వర్సెస్ కాదల్' సినిమాలో నేను కార్తీక్ అనే క్యారెక్టర్‌ను చేస్తున్నాను. అతనో సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్. చాలా ఎన్నోసెంట్ పర్సన్. అతను ఓ గయ్యాళి అమ్మాయిని లవ్ చేస్తుంటాడు. ఇలాంటి భిన్న వ్యక్తిత్వాలు ఉన్న ప్రేమికుల మధ్య రిలేషన్ ఎలా ముందుకు సాగింది. అనేది ఎంటర్‌టైన్‌మెంట్, రొమాంటిక్ ఎలిమెంట్స్‌తో ఆకట్టుకునేలా ఉంటుంది. ఈ తరం ప్రేమికులంతా 'పాగల్ వర్సెస్ కాదల్' కథకు కనెక్ట్‌అవుతారు. ప్రతి ప్రేమికుడి జీవితంలోఇలాంటి సందర్భం ఒకటి వచ్చిందని అనిపిస్తుంది. సినిమా చూస్తే ఈ ఫీల్ తప్పకుండా కలుగుతుంది. ఈ టైటిల్ మా స్టోరీకి పర్ఫెక్ట్‌గా యాప్ట్‌గా పెట్టాం. మా మూవీలో సిచ్చువేషనల్ కామెడీ ఉంటుంది. 'పాగల్‌వర్సెస్ కాదల్' సినిమాలో బ్రహ్మాజీ, షకలకశంకర్ క్యారెక్టర్స్ కీలకంగా ఉంటాయి. కథను వాళ్లిద్దరు నెరేట్ చేస్తుంటారు. బిగినింగ్ నుంచి ఎండింగ్ వరకు బ్రహ్మాజీ, షకలకశంకర్ పాత్రలు మూవీలో కొనసాగుతాయి. బ్రహ్మాజీ అంత పేరున్న నటుడు అయినా మాకు ఎంతో సపోర్టివ్‌గా, స్నేహంగా ఉండేవారు. నా పెయిర్‌గా నటించిన విషికకు అందరి ప్రశంసలు దక్కుతాయి. తను గర్ల్ ఫ్రెండ్ క్యారెక్టర్‌లో ప్రేక్షకుల ఇంప్రెస్ అయ్యేలా నటించింది. మీరు సినిమా చూస్తే తను యాక్టింగ్ చేస్తుందా లేక రియల్ ఉందా అనుకుంటారు 'పాగల్ వర్సెస్ కాదల్' సినిమాను మా దర్శకుడు రాజేశ్ ముదునూరి ఎంగేజింగ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించారు. ఈ సినిమా తర్వాత ఆయనకు మంచి పేరొస్తుందని చెప్పగలను. వెరీ టాలెండెడ్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకుంటారు. టెక్నికల్‌గా మంచి క్వాలిటీతో మా మూవీ ఉంటుంది. శ్యామ్ కుమార్ ఎడిటింగ్,నవధీర్ సినిమాటోగ్రఫీ, ప్రవీణ్ సంగడాల మ్యూజిక్ ఆకర్షణ అవుతాయి. కథకు తగినట్లు శివత్రీ ఫిలింస్ ప్రొడక్షన్‌వ్యాల్యూస్ ఆకట్టుకుంటాయి.మెగా పవన్‌స్టార్ చరణ్‌ను బాగా అభిమానిస్తాను. టాలీవుడ్‌లో యంగ్ టాలెంట్‌కు మంచి ఎంకరేజ్‌మెంట్ ఉంది. మాది శ్రీకాకుళం. నేను ఏ సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చాను. ఒక సినిమా ఆఫర్‌వచ్చాక అది చేసిన తిరిగివెళ్లిపోదాం అనుకున్నా. కానీ అవకాశాలు వస్తున్నాయి. కంటన్యూగా సినిమాలు చేస్తున్నాను. నా మూవీస్ థియేటర్‌లో రిలీజై, ఓటీటీలో కూడా స్ట్రీమింగ్ అవుతున్నాయి.


# 'పుష్ప-2' ది రూల్ లుక్ రిలీజ్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథా నాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'పుష్ప-2'. ది రూల్ బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పాన్ ఇండియా చిత్రంగా ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. డిసెంబరు 6న చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ చిత్రానికి సంబంధించి ఈ చిత్రంలో కీలక పాత్రను పోషిస్తున్న ఫహాద్ ఫాజిల్ క్యారెక్టర్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఫహాద్ ఫాజిల్ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేశారు. బన్వర్ సింగ్ షెకావత్‌గా పుష్ప ది రైజ్‌లో ఆకట్టుకున్న ఫహాద్ ఈ చిత్రంలో అంతకుమించి క్రేజీగా ఆడియన్స్‌ను ఆకట్టుకోబోతున్నాడు. గల్ల లుంగీ ధరించి, ఒక చేతిలో గన్‌తో, మరో చేతిలో గొడ్డలితో ఫహాద్ ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నాడు. ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక ఇప్పటి వరకు చిత్రానికి సంబంధించి విడుదలైన ప్రతి ప్రమోషన్ కంటెంట్ అందరిలోనూ అంచనాలు పెంచేస్తున్నాయి. టీజర్‌తో పాటు విడుదలైన రెండు పాటలకు అనూహ్య స్పందన వచ్చింది. రోజు రోజుకు అంచనాలు పెంచుకుంటున్న ఈ చిత్రం గురించి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. కాగా ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ ఆర్ఎఫ్‌సిలో భారీ వ్యయంతో వేసిన సెట్‌లో చాలా లావిష్‌గా జరుగుతుంది. ప్రస్తుతం పతాక సన్నివేశాలు అత్యంత అద్భుతంగా చిత్రీకరించే పనిలో ఉన్నారు. హీరోతో పాటు సినిమాలోని కీలక నటులు పాల్గొంటున్నారు. సినిమాకు ఈ సనివేశాలు ఎంతో హైలైట్‌గా ఉండబోతున్నాయని అంటున్నారు.



# 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' షురూ

బాక్సాఫీస్ సెన్సేషన్ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా బెంగళూరులో భారీ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా డైరెక్టర్ గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించనున్నారు. పూజా కార్యక్రమాల్లో సంప్రదాయానికి అనుగుణంగా నటుడు, నిర్మాత యశ్, నిర్మాత వెంకట్ కె.నారాయణ, వారి కుటుంబ సభ్యులతో కలిసి సినిమా విజయం సాధించాలని దేవుడి ఆశీస్సులు కోరారు. పూజా కార్యక్రమాల్లో చిత్ర యూనిట్‌తో పాటు పలువురు ప్రముఖులు హాజరై టీమ్‌కి అభినందనలు తెలిపారు. కెజిఎఫ్ తర్వాత యశ్ ఎలాంటి సినిమా చేస్తారోనని ఆసక్తిగా ఎదురుచూసిన అభిమానుల నిరీక్షణకు తెరపడింది. గీతు మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్న టాక్సిక్షను విజువల్ గ్రాండియర్ మూవీగా, ఎమోషనల్, పవర్‌ఫుల్ కథతో తెరకెక్కించనున్నారు. దీని కోసం స్టార్ యాక్టర్స్, టెక్నికల్ టీమ్ చేతులు కలిపింది.



# 'దిల్‌రెడ్డి' పూజా ప్రారంభం

అంజన్ కస్తూరి, సాంచి బార్తి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'దిల్‌రెడ్డి'. ఈ చిత్రాన్ని ధీరజ్ ప్రొడక్షన్స్ ప్రొడక్షన్ నం.1గా నిర్మిస్తోంది. అమ్మగారి రామరాజు (రమేష్) ఈ చిత్రాన్ని నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. చంద్రశేఖర్ వై.సి. ఈశ్వర్ రెడ్డి కో ప్రొడ్యూసర్స్ వ్యవహరిస్తున్నారు. ఈ రోజు హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో పూజా కార్యక్రమాలతో దిల్ రెడ్డి సినిమా ఘనంగా ప్రారంభమైంది. ముహుర్తపు సన్నివేశానికి తనికెళ్ల భరణి హీరో హీరోయిన్లపై క్లాప్ నిచ్చారు. త్రినయని ఫేమ్ భరద్వాజ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు.హీరో అంజన్ కస్తూరి మాట్లాడుతూ, నేనునటిస్తున్న మొదటి చిత్రమిది. నాకు ఈచిత్రంలో అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ ప్రొడ్యూసర్ రామరాజుకి థాంక్స్. ఎలాంటి అసభ్యత లేకుండా సకుటుంబంగా ప్రేక్షకులు చూసేలా క్లీన్‌గా మూవీ ఉంటుంది. లవ్, ఫ్యామిలీ డ్రామా కథతో దిల్‌రెడ్డి సినిమా మిమ్మల్ని ఆకట్టుకుందని అన్నారు. నటుడు భరద్వాజ్ మాట్లాడుతూ, దిల్‌రెడ్డి సినిమా టైటిల్ ఎంత పవర్‌ఫుల్‌గా ఉందో సినిమా కూడా అంతే బాగుంటుంది. ఇందుకు నేను కీరోల్ చేస్తున్నాను.హీరో అంజన్ కస్తూరికి ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. మంచి సబ్జెక్ట్‌తో వస్తున్న ఈ సినిమా మిగతా టీమ్ అందరికీ పెద్ద సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా అని అన్నారు. హీరోయిన్ సాంచి బార్తి మాట్లాడుతూ, దిల్‌రెడ్డి సినిమాలో హీరోయిన్‌గా అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ రామరాజుకి థాంక్స్ చెబుతున్నా. ఈ సినిమా మా టీమ్ అందరికీ సంతోషాలను తీసుకురావాలని కోరుకుంటున్నా. సపోర్ట్ చేస్తున్న మీ అందరికీ థాంక్స్ చెబుతున్నా అన్నారు. సిదినకర్ మాట్లాడుతూ, దిల్‌రెడ్డి సినిమా మంచి విజయాన్ని సాధించాలని తెలియజేసారు. నటీనటులు: అంజన్‌కస్తూరి, సాంచి భార్తి, తనికెళ్ల భరణి, అలీ,టార్జన్, భరద్వాజ్, విలక్ష్మీనారాయణ, డి.అశోక్ బాబు, ఎఅనన్య, శ్రీఎ శ్రీవర ఆ రోజు శ్రీదేవి తదితరులు. టెక్నికల్ టీమ్: ఆర్ట్‌డైరెక్టర్: భూపతి యాదగిర్, సినిమాటోగ్రఫీ: రామచంద్రరావ్, మ్యూజిక్: షారుఖ్‌షేక్, కాస్ట్యూమ్ డిజైనర్: శ్వేతా మురళికృష్ణ, కాస్ట్యూమ్ చీఫ్: మెరుగు తిరుపతి, ప్రొడక్షన్ మేనేజర్: కుర్మ భీమేష్, పీఆర్ఓ: వీరబాబు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రొంపల్లి మురళీ కృష్ణ (ఎన్‌బికె మురళి), కో ప్రొడ్యూసర్స్: చంద్రశేఖర్‌వై, సి.ఈశ్వర్‌రెడ్డి.





# ఆహారం ఇలా తీసుకోండి !

ఆరోగ్యమే మహాభాగ్యం అని వినే ఉంటారుగా, ఆఫీస్‌కి ఆలస్యమవుతుందనో.. వేరే ఏదైనా కారణాలతోనో సులువుగా అవుతుందనో వేపుళ్లు, ప్యాకేజ్డ్ ఫుడ్ తీసుకుంటుంటారు. అదీ కాకపోతే భోజనం బయట చేయడానికి మొగ్గు చూపుతుంటారు. ఊబకాయం, మధుమేహం లాంటివి అధికమవడానికి ముఖ్య కారణం మన తీసుకుంటున్న ఆహారమే. ప్రస్తుతం తృణ ధాన్యాలను ఎక్కువగా తీసుకుంటున్నాం. దాన్ని తగ్గించి ప్రొటీన్ ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించింది భారత వైద్య పరిశోధన మండలి (ఐసిఎమ్మార్). ఆరోగ్యాన్ని కాపాడు కోవాలంటే ఎలాంటి భోజనం చేయాలనే దానిపై కొత్త గైడ్‌లైన్స్‌నూ తీసుకువచ్చింది.



**పాసెస్డ్ ఫుడ్స్ వద్దు !......** చిప్స్, ఐస్‌క్రీమ్, నూడుల్స్, సూప్ మిశ్రమాలు, కేకులు.. ఈ కాలంలో ఇవన్నీ చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ల వరకూ ప్రతి ఒక్కరి ఫేవరెట్స్‌లో ఫస్ట్ ఉంటాయి కదూ! ఇలా అల్ట్రా ప్రాసెస్ చేసిన ఆహారానికి ఎంత దూరంగా ఉంటే ఆరోగ్యానికి అంత మంచిది. వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల బరువు పెరగడం, గుండె సంబంధిత వ్యాధులు, మదుమేహం లాంటి సమస్యలు ఎక్కువగా తలెత్తుతాయి. అంతేకాదు ఇటీవల ఇన్‌స్టంట్ ఫుడ్‌కీ ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇవి చూడగానే నోరూరుంచేలా ఉండొచ్చు కానీ ఆరోగ్యానికి ముప్పు తెచ్చి పెడతాయి. కాబట్టి వీటికి వీలైనంత దూరంగా ఉండాలి.

**తప్పక తినాలి..** ఫోన్ చూసుకుంటే దాంట్లోనే మునిగిపోయి ఏం తింటూన్నమో ఎంత తింటూన్నమో కూడా తెలియదు. కానీ దీని వల్ల భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రతిరోజు మన భోజనంలో 190-370గ్రా, తృణధాన్యాలు, 200నగ్రా. కూరగాయలు, 100నగ్రా, ఆకుకూరలు. 100 గ్రా దుంపలు. 300గ్రా. పాలు లేదా పెరుగు దాంతో పాటు 100గ్రా. పండ్లు, 60-120 గ్రా. చిరుధాన్యాలు 90గ్రా. చొప్పున గుడ్లు, మాంసం లేదా పప్పులు లాంటివి తీసుకుంటూ ఉండాలి. చక్కెర, ఉప్పు, కొవ్వు లను పరిమితిలో తీసుకోవాలి. హైడ్రేటెడ్‌గా ఉండటానికి మంచినీళ్ల తాగుతూ ఉండాలి.

**వంటనూనె కొంచమే....** పిల్లలు ఇష్టపడుతున్నారనో, సులువవుతుందనో వేపుళ్ల చేయడానికే ప్రయత్నిస్తుంటారు చాలామంది. దీనివల్ల పిల్లల్లో కొవ్వు పెరిగిపోతుంటుంది. ఇది అదుపులో ఉండాలంటే వంటల్లో పరిమితిని మించి నూనె వాడకూడదు. నట్స్, గుమ్మడి, చియా, అవిసె గింజల నుంచితీసిన నూనెని వాడటం మంచిది. ఆలివ్, నువ్వుల నుంచి తీసున నూనెలు లేదా కొబ్బరి నూనె కూడా వంటలో వాడితే మేలు. ఇది ప్రతిరోజూ నాలుగైదు టీస్పూన్స్ మించకుండా చూసుకోవాలి. నూనెకు బదులు ఇంట్లో చేసిన వెయ్యి వెన్నని తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది. □

# కాళ్లతోనే విమానం నడిపిన తొలి మహిళ

రెండు చేతుల్లేకపోయినా, కాళ్లతోనే . జెసికా కాక్స్ ఏకంగా విమానాన్నే విమానాన్నే నడిపేస్తున్నారు. పుట్టుకతో వచ్చిన వైకల్యాన్ని సవాల్ చేసి, సాధ్యంకానిది లేదని నిరూపించారు. తమలాంటి వాళ్లకి మార్గదర్శకులయ్యారు.

**కృత్రిమ చేతులు వద్దని.. !** రన్‌వేపై విమానాన్ని ల్యాండ్ చేసి బయటకొచ్చింది జెసికా కాక్స్. అక్కడున్నవారంతా ఒకటే చప్పట్లు. ఎందుకంటే కేవలం కాళ్లతోనే విమానాన్ని నడిపిన తొలి మహిళగా గిన్నిస్ రికార్డులోకి ఎక్కింది మరి. ఈమెది అమెరికలోని సియోర విస్టా. పుట్టుకతోనే జెసికాకు చేతుల్లేవు. అయినా అమ్మానాన్న నూరిపోసిన ధైర్యంతో స్కూల్‌కెళ్లేది. తోటి పిల్లల హేళనలను పట్టించుకునేది కాదు. కాళ్లతోనే తన పనులన్నీ చేసుకోవడంతో పాటు చదువులోనూ ముందుండేది. అమ్మానాన్నలు నాకు కృత్రిమ చేతులు ఏర్పాటు చేసినా సౌకర్యాంగా లేక వినియోగించలేకపోయా. అన్నయ్య, అక్కలతో కలిపి అమ్మ నన్నూ తైక్వాండో శిక్షణలో చేర్పితే అంతా నన్ను ఆశ్చర్యంగా చూశారు. ఈ విద్య నా స్వీయరక్షణకు అవసరమని అమ్మ చెప్పింది. అందుకే ఇందులో నైపుణ్యం సాధించాలనుకున్నా చేతుల్లేకపోతే ఈ యుద్ధవిద్యలో శరీరాన్ని బ్యాలెన్స్ చేయలేం. అయినా పట్టుదలతో సాధన చేసేదాన్ని. చేతితో ఇవ్వాల్సిన కిక్‌ను నేను కాళ్లతోనే ఇచ్చి ప్రత్యర్థిని మట్టి కరిపించడం నేర్చుకున్నా ఇందులో బ్లాక్‌బెల్ట్, రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌ని సాధించానంటుంది జెసికా.

**శిక్షకులు లేకపోతేనేం...** ఆపై కాళ్లతోనే కారు నడపడం నేర్చుకుంది. లైసెన్స్‌నూ అందుకుంది. స్కూబా డైవింగ్‌లోనూ నైపుణ్యం సాధించింది. ఓ సారి ఆకాశంలో ఎగురుతున్న విమానం ఆమెలో ఆసక్తిని కలిగించింది. ఫ్లైట్ నడపడంలో శిక్షణ తీసుకోవాలంటే తనకి నేర్పడానికి ఎవరూ ముందుకు రాలేదు. కాళ్లతో నడప గలిగే సౌకర్యాలున్న విమానం కూడా లేదు. సర్టిఫికేషన్, లైసెన్స్ వంటివీ కష్టమే. దాంతో మరింత పట్టుదలగా పరిశోధించడం మొదలుపెట్టా. అలా ఓ ఏడాదికి ఒక వింటేజ్ విమానం గురించి తెలిసింది. శిక్షకుడూ దొరికితే ట్రైనింగ్‌లో చేరా. ఆ తర్వాత కాళ్లతోనే నడపగలిగే సాంకేతికతతో ఓ కాలేజీ విద్యార్థుల బృందం 'ఆర్వి-10' సింగిల్ ఇంజిన్ విమానాన్ని నాకోసం తయారుచేసింది. 2004లో దాన్ని తొలిసారిగా నడిపా. పైలట్ సర్టిఫికెట్ రావడానికి నాలుగేళ్లు పట్టింది. మరో మూడేళ్ల శిక్షణతో 2011లో తేలికపాటి క్రీడా విమానాన్ని నడిపేందుకు అర్హత పొందా అంటోంది జెసికా.





**తైక్వాండో ఛాంపియన్...** జెసికా రైట్‌ఫుటెడ్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ఎన్జీవో స్థాపించి ప్రసంగాలతో తనలాంటివారిలో స్ఫూర్తిని నింపుతోంది. ఎర్కోప్ 415-సి విమానంలో దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ఎన్జీవో తరఫున కృషి చేస్తోంది. అందిరిలాగే నేను కూడా ఉంటే, విమానం నడపడం, తైక్వాండో ఛాంపియన్‌కావడం వంటివి చేసేదాన్ని కాదేమో. వైకల్యంతో పుట్టడంవల్లే ఇవన్నీ సాధిస్తున్నాను. వైకల్యాన్ని అంగీకరించాలి. మన ప్రత్యేకమని భావించాలి. పుట్టడమెలా ఉన్నా. సాధనలతో మనల్ని మనం నిరూపించుకుంటే ఇతరులకూ స్ఫూర్తినిచ్చినవాళ్లమవుతామని చెప్పే 41 ఏళ్ల జెసికా సైకాలజీలో డిగ్రీ చదివింది. చేతుల్లేకుండా విమానాన్ని నడిపి ప్రపంచలోనే లైసెన్సు తీసుకున్న తొలి పైలట్‌గానూ నిలిచింది. పైలట్స్ ఛాయిస్ వంటి అవార్డులూ అందుకుంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా వీక్షించిన మహిళా ఏవియేటర్‌గా నిలిచింది. ఈమెపై తీసిన రైట్ ఫుటెడ్ డాక్యుమెంటరీ పలు అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో అవార్డులు అందుకుంది. □

# అందమైన జిగ్‌జాగ్ ప్రింట్ జోరు



ప్రాచీన కళలకే కాదు, ఫ్యాషన్లకూ ఇప్పుడు వైభవం వచ్చింది. ఓల్డ్ ఈజ్ గోల్డ్ అన్న నానుడిని నిజం చేస్తూ ఎన్నెన్నో ట్రెండ్స్ తిరిగొస్తున్నాయి. పాతవే కొత్తగా హంగులద్దుకుని, ఆధునికతను అందిపుచ్చుకుని ఫ్యాషన్ ప్రపంచంలో రాజ్యమేలుతుంటాయి. అలాంటివే ఈ చెవ్రాన్ ప్రింటు కూడా ఈ పేరు లాటిన్ నుంచి వచ్చింది. ఈ డిజైన్ ఏమో గ్రీకులూ, రోమన్ల కాలం నాటిది. ఈ జామెట్రికల్ డిజైన్లు చూడ్డానికీ ఎంతో బాగుంటాయి. ఆంగ్ల 'వి' అక్షరం ఆకృతిని వరుస క్రమంలో కలిపినట్లు జిగ్‌జాగ్‌లా కనిపిస్తుంది. వస్త్రం, దుస్తుల డిజైన్ ఆధారంగా ఇందులోనూ మరెన్నో ప్యాటర్న్‌లు వచ్చేశాయి. ఆరంభంలో ఊలుతో అల్లిన స్వెటర్లలో ఈ డిజైను ఎక్కువగా కనిపించేదట. తరవాత కొన్ని దేశాల్లో మిలిటరీ దుస్తుల చేతులమీద కనిపించాయి. ఆ ప్రింట్లే ఇప్పుడు ట్రెండ్ అయ్యి ఫ్యాషన్ వేదికలపై తళుక్కుమంటున్నాయి. ఈ తరం అమ్మాయిలను మెప్పిస్తున్నాయి. ఈ ప్రింటెడ్ డిజైన్‌తో చేసిన కఫ్తాన్‌లు, కుర్తీలు, గౌనులు, లెహెంగాలు మోడ్రన్ యువతులను ఇట్టే ఆకట్టుకుంటాయి. క్యాజువల్ వేర్‌కి అయినా వేడుకల్లో వేసుకోవానలుకున్నా కూడా బాగుంటాయని. మరింకెందుకాలస్యం ఈ ప్రింటు స్టైలుని ఎంచుకుని మీరూ మెరిసిపోండి.







# బచ్చలి పకోడి

కావలసినవి పదార్థాలు : తాజా బచ్చలి ఆకులు-20, శనగపిండి-కప్పు, బియ్యపిండి-చెంచా, కారం-చెంచా, వాముపొడి-అరచెంచా, ఉప్పు-పావుచెంచా, అల్లంముద్ద-అరచెంచా, కొత్తిమీర తరుగు-కాస్త, పచ్చిమిర్చి-2, నూనె- వేయించేందుకు సరిపడా.

**తయారీ :** బచ్చలి ఆకులు కడిగి నీళ్లు లేండా పక్కన ఉంచు కోవాలి. ఒక పాత్రలో శనగపిండి, బియ్యప్పిండి, కారం, ఉప్పు, వాము పొడి, అల్లం ముద్ద, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు వేసి తగినన్ని నీళ్లతో చిక్కగా కలియతిపాపలి. బాణలిలో నూనె కాగిన తర్వాత బచ్చలాకులను పిండిలో ముంచి తీసి వేయించుకోవాలి. □



## చెలి చిట్కా

మజ్జిగపై పేరిననీళ్లను వృధాగా పారపోయ కుండా చపాతీలపిండిలో పోసి కలపండి రుచిగా ఉం టాయి. □

# జీర్ణక్రియ- 2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

మంచి జీర్ణ క్రియకు తీసు కోవాల్సిన మరియు ఆచారించవలసిన జాగ్రత్తలు : అతి సర్వత్రా వర్జితే అని పెద్దలు అన్నట్లే అధిక ఆహారం అధిక ఉపవాసాలుండడం, అధికంగా స్వీట్స్, కారం తినడం, అతివేడి లేదా చల్లని ఆహారం తీసుకోరాదు. ఉదయాన తేలికగా జీర్ణమయ్యే అల్పాహారం తీసుకోవాలి. పాలు, పాలలో పసుపు వేసుకోవడం, పాలలో మిల్లెట్స్, మొలకెత్తిన గింజల పౌడర్, బాదం పౌడర్ వేసుకొని త్రాగడం మంచిది దీనివల్ల అధిక క్రొవ్వు పదార్థాలు తినలేరు. కడుపు నిండిదన్న సంతృప్తి ఉంటుంది. గ్రుడ్లు వెజిటబుల్ సలాడ్, సూప్స్, ఓట్స్, రాగి, బార్లీ గంజి, కూరగాయల జ్యూస్, పండ్లు, బాదం, డ్రై ఫ్రూట్స్ తీసుకోవచ్చు అల్పాహారాన్ని మాని వేయకూడదు. మధ్యాహ్నం భోజనానికి 1/2 గంట ముందు, ఉదయాన పరగడుపున నీళ్ళు త్రాగడం మంచిది. పోషకాలతో కూడిన పీచు పదార్థాం ఉన్న ఆకు కూరలు, పప్పు ధాన్యాలు, కూరగాయలు, పెరుగు, మజ్జిగ, అన్నం, సంగటి, బ్రౌన్ రైస్, మిల్లెట్స్ ధాన్యాలు ముడి బియ్యం తీసుకోవడం వల్ల ప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపర్చి మలబద్ధకం లేకుండా ఉంటుంది. ఇది అధిక ఆకలిని తగ్గించి అధిక బరువు పెరగకుండా చేస్తుంది. తక్కువ నక్రొవ్వు గల పాల ఉత్పత్తుల్ని తీసుకోవాలి. రాత్రిళ్ళు జీర్ణ వ్యవస్థ నెమ్మదిగా పనిచేస్తుంది. కాబట్టి ఆలస్యంగా తినకుండా మితంగా తినాలి ఎక్కువగా తింటే కడుపుబ్బరం వస్తుంది. తిన్న వెంటనే నిద్రపోరాదు. తిన్న తర్వాత 10-15 నిమిషాలు మెల్లగా నడవడం, తిన్న 2 గంటలకి నిద్రోవడం మంచిది. నోటితోనే జీర్ణక్రియ మొదలవుతుంది. కాబట్టి తినడానికి ముందు నోరు, కాళ్లు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. ఆహారాన్ని నమిలి మ్రింగాలి. దంత సంరక్షణ అవసరం. దంత సమస్యల్ని సకాలంలో గుర్తించి చికిత్స తీసుకోవాలి. లేకపోతే ఆహారాన్ని నమల లేక గ్యాస్ ట్రబుల్ వంటి జీర్ణకోశ సమస్యలు వస్తాయి. సాధ్యమైనంత వరకు ఇంట్లో తయారుచేసిన ఆహారాన్ని తాజాగా తినాలి. బైటి ఫుడ్, జింక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ ఫాస్ట్ ఫుడ్స్‌లో సోడియం, మసాలాలు, క్రొవ్వులు నూనెలు చక్కెరలు ఎక్కువగా ఉండి జీర్ణక్రియకు ఇబ్బంది ఏర్పడుతుంది. టైమ్ ప్రకారం ఆహారం తీసుకోవాలి. దీని వల్ల ఆకలి సకాలంలో అవుతుంది. ధూమపానం, ఆల్కహాల్, చూయింగ్ గమ్స్ నమలరాదు దురాలవాట్లు, గుట్కా, పొగాకు, తంబాకు కిళ్ళీలు మానివేయాలి. స్ట్రెస్ తగ్గించుకోవాలి. రిలా క్సేషన్ చాలా అవసరం సరైన ఆహారపు అలవాట్లుండాలి. దినచర్యలో ఆకస్మిక మారునపల వల్ల జీర్ణక్రియలో కొంత ఇబ్బంది ఏర్పడుతుంది.



**జీర్ణక్రియ సజావుగా సాగిందనడానికి గుర్తులు :** మలవిసర్జన ఏ ఇబ్బంది లేకుండా సాఫీగా జరగడం, శరీరం ఆక్టివ్‌గా ఉండడం, ఒత్తిడిని సునాసంగా ఎదుర్కొవడం. నిద్ర బాగా పట్టడం, నీరసం, అలసట గ్యాస్ట్రబుల్ అజీర్తి, గుండెల్లో మంట మలబద్ధకం, విరేచనాలు లేకపోవడమే, రోగ నిరోధక శక్తి పెరగడం, ఏకాగ్రత పెరగడం, పనిసామర్థ్యం పెరుగుతుంది సరైన బరువు కల్గి ఉంటారు. బిర్యానీలు, ఫాస్ట్‌ఫుడ్, జింక్ ఫుడ్, క్యాండీలు, స్వీట్స్, బీన్స్‌కూల్ డ్రింక్స్, సోడా, అధిక క్రొవ్వు పదార్థాలు, కేక్‌లు, క్రీమ్స్, పిజ్జా, బర్గర్‌లు, ఎక్కువగా నాన్‌వెజ్ తీసుకోవడం పుట్ట గోడుగులు వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండకుండా సహజ జీర్ణక్రియకి హాని కల్గిస్తాయి. ప్రేగుల మైక్రో ఫ్లోరాలో, కడుపులోని ఆసిడ్ ఉత్పత్తిలో మార్పులు వచ్చి అనేక జీర్ణకోశ సమస్యలు ఎదురవుతాయి. రోజూ వ్యాయామం, నడక, మెడిటేషన్, సైక్లింగ్ ఈత మంచిది. □

# క్రాష్ డైట్ అంటే..


క్రాష్‌డైట్ లేదా జోన్ డైట్ అమెరికాలో చాలా పాపులర్. దీనివల్ల బరువుతో పాటు వృద్ధాప్య ఛాయలూ తగ్గుతాయి. అయితే దీనికి వారు కొన్ని ఆహారనియమాలు పాటిస్తారు. సాధారణంగా ఈ డైట్‌చార్ట్‌లో 40 శాతం కార్బోహైడ్రేట్లు, 30శాతం కొవ్వులు, 30 శాతం ప్రొటీన్లు ఉంటాయి. అయితే ఇది కూడా వాళ్ల శరీర తీరుని బట్టి అంటే.. కొవ్వు, ఎముకలు, కండరాల కూర్పుని బట్టి నిర్ణయిస్తారు. ఇందులో భాగంగా రోజుకి మూడుసార్లు మీల్స్, రెండుసార్లు స్నాక్స్ తీసుకుంటారు. మనదేశంలో ఇది చేసేవారు అన్నం, నూనెలను పూర్తిగా మానేయాలి. వీటికి బదులుగా పొట్టుతో ఉన్న పప్పు దినుసులు.. బొబ్బర్లు, శనగలు, పెసలు, రాజ్మా, అలసందలు తీసుకోవాలి.



కాయగూరల్లో బెండకాయ, క్యాబేజీ, బీన్స్, టొమాటో వంటివాటిలో కార్బొహైడ్రేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్యకర కొవ్వుల కోసం అవిసెగింజల పొడి, నువ్వులు, బాదం, గుమ్మడి గింజలు వంటివి తీసుకోవాలి. ఆలివ్ ఆయిల్‌ని వెజిటబుల్ సలాడ్స్‌తో కలిపి తీసుకుంటే మంచిది. వీటితోపాటు తక్కువ కొవ్వులుండే పాలు, చీజ్, పనీర్, హై ప్రొటీన్ ఉండే బటర్ మిల్క్‌లు దొరుకుతున్నాయి. వాటిని ఆహారంలో భాగం చేసుకోవాలి. దీన్ని పోషకాహార నిపుణుల సలహా మేరకు బాడీ కంపోజిషన్ టెస్ట్ చేయించుకున్నాక మాత్రమే అనుసరించాలి. ఎందుకంటే కొందరి శరీరంలో చెడు కొవ్వులు ఎక్కువగానూ, కండర సామర్థ్యం తక్కువగానూ ఉంటాయి. మరికొందరిలో కండరాలు ఎక్కువగానూ, చెడు కొవ్వులు తక్కువగానూ ఉంటాయి. అందువల్ల తీసుకునే ఆహార నియమాలు, పరిమాణాలు మారు తుంటాయి. కాబట్టి నిపుణులను తప్పక సంప్రదించాలి. వీటితోపాటు వ్యాయామాలూ చేయాలి. □

# శ్రీ వేంకటేశ్వరుని మహిమలు

కలియుగంలో న్యాయం ధర్మాలను, నీతి నిజాయితీలను పరిరక్షించే బాధ్యతను ఏడుకొండలవాడు తీసుకున్నాడు. ఎవరైనాసరే తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఇది చాలా విషయాలలో చాలా సార్లు రుజువైంది కూడా. భక్తవశంకరుడై, కోరిన కోరికలు తీర్చే కలియుగ దైవమై భాసిల్లుతున్నాడు శ్రీనివాసుడు. భక్తులందరికీ వారివారి మనోసంకల్పానుసారంగా వరాలిచ్చి, వరాల దేవుడన్న బిరుదును గ్రహించాడు. వేంకటాద్రిపై వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి అత్యంత ప్రభావం కలవారనే విషయం మనకందరికీ తెలిసిందే! వేంకటేశ్వరుడు యొక్క దివ్యమంగళ విగ్రహంలో కనిపించే తేజస్సు, ఆయన సన్నిధానంలో ఎంత సేపయినా అలాగే నిలిచిపోదామా అనే కోరికను కలిగిస్తుంది. కానీ, ఆయన దివ్యరూపాన్ని ఒక్క నిమిషానికి మించి చూడలేము. కారణం 'క్యూ' వరుసలో నిలబడే భక్తుల రద్దీయే! స్వామివారిని దర్శించి, అర్చించిన ప్రతివారి హృదయం అత్యంత ఆనందంతో నిండిపోతుంది. మొక్కుబడులు తీసుకోవడంలో ఆయనకు ప్రత్యేక ఆనందం ఉన్నట్టుంది. ఎన్ని జన్మలెత్తినా ఆయన రూపం నిత్యం మన మనస్సులో నిలబడి పోతుందంటే అతిశయోక్తికాదు. నిత్యకల్యాణం, పచ్చతోరణమై విలసిల్లే తిరుమల క్షేత్రాన్ని కలియుగ వైకుంఠం అంటారు. ఆయన మహిమలు అనంతం. నిత్యం స్వామివారికి జరిగే దీప దూప నైవేద్య అర్చన కార్యక్రమాన్ని, ఆయనకు జరుపబడే ఉత్సవాలను కోటానుకోట్ల భక్తులు చూసి తరిస్తున్నారు. □



ఆధ్యాత్మికం

# పసుపు కురులకు !

**చర్మానికి ఉపయోగించే సహజ చికిత్సలేవైనా వాటిల్లో కాస్తంత పసుపునకి చోటివ్వాల్సిందే కదూ!**

ఇన్ఫెక్షన్లను దూరం చేసి, మోము నిగారించేలా చేస్తుందని నమ్మకం. మరి కురులకూ అంతకుమించి మేలు చేస్తుందని తెలుసా?

**మాస్క్..** అరకప్పు పెరుగుకు అరస్పూను పసుపు, చెంచా తేనె కలిపి, మాడు నుంచి చివర్ల వరకూ పట్టించండి. అరగంటయ్యాక రసాయనాల్లేని షాంపూతో తలస్నానం చేస్తే సరి. ఈ మాస్క్ కురులను మృదువుగా ఉంచడమే కాదు మాడు ఆరోగ్యాన్నీ రక్షిస్తుంది.

**స్క్రబ్..** మృతకణాలను తొలగించుకోవడానికి ముఖానికి అడపాదడపా స్క్రబ్ చేస్తుంటాం కదా! మాడుకీ దీని అవసరం ఉంది. అకనకడా మృతకనాలు చేరి, కురుల ఎదుగుదలకు ఆటంకం కలిగిస్తాయి.కొనినన సార్లు అలర్జీలకీ కారణమవుతాయి. వాటిని పోగొట్టాలంటే.. దీన్ని ప్రయత్నించండి. పావుకప్పు పెరుగుకు స్పూను చొప్పున ఓట్‌మీల్ పౌడర్, పసుపు, శనగపిండి కలపాలి. పది నిమిషాలు పక్కనపెట్టి, తలకు పట్టించాలి. ఆపై వృత్తాకారంలో అయిదు నిమిసాలు మృదువుగా రుద్ది పావుగంట వదిలేయాలి. ఆపై తలస్నానం చేస్తే సరి. ఈ స్క్రబ్ మాడుకు రక్తప్రసరణ బాగా జరిగేలా చూడటమే కాదు..దానిన ఆరోగ్యంగానూ ఉంచుతుంది. వారానికికోసారి ప్రయత్నిస్తే సరి.

**షాంపూ..** స్క్రబ్, మాస్క్‌లు వేసేంత సమయం లేదంటారా? అయితే షాంపూతో తలస్నానం చేశాక గోరువెచ్చని నీటిలో పసుపు మరోసారి తలను కడిగితే చాలు. ఇది మాడుకు తాజాదనం కలిగిస్తూనే చుండ్రు, స్కాల్ప్ యాక్నేలనూ దూరం చేస్తుంది. □





# ఒలింపిక్స్‌లో భారత్‌కు ఇంకా 6 పతకాలే

## జావలిన్ త్రోలో రజతం సాధించిన నీరజ్ చోప్రా

## హాకీ, షూటింగ్, రెజ్లింగ్‌లో ఐదు కాంస్యాలు

## 103 పతకాలతో అమెరికా టాప్

## 73, 45 పతకాలతో 2, 3, స్థానాల్లో చైనా, ఆస్ట్రేలియా

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో ఇప్పటి వరకూ భారత్ ఖాతాలో మొత్తంగా 6 పతకాలు జమ అయ్యాయి. వీటిలో 1 రజతం కాగా, మరో 5 కాంస్య పతకాలు. పసిడి పతకం మాత్రం ఇంత వరకూ భారత్ ఖాతాలో జమ కాలేదు. అథ్లెటిక్స్‌లో పురుషుల జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా రజత పతకం సాధించగా, హాకీలో పురుషుల టోర్నమెంట్ విభాగంలో పిఆర్ శ్రీజేష్, ఎ రోహిదాస్ తదితరుల జట్టుకు కాంస్యం, షూటింగ్‌లో పురుషుల 50 మీటర్ల రైఫిల్ త్రి పొజిషన్స్‌లో స్వప్నిల్ కుశాల్‌కు కాంస్యం, మిక్స్‌డ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో మనూ భాకర్, సరబ్‌జోత్ సింగ్‌ల ద్వయానికి కాంస్యం, మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ సింగ్స్‌లో ఎం భాకర్‌కు కాంస్య పతకం దక్కాయి. టోక్యో ఒలింపిక్స్‌లో బంగారు పతకాన్ని తీసుకొచ్చిన నీరజ్ చోప్రా, ఈసారి పారిస్ ఒలింపిక్స్‌లో గురువారం నాడు రజత పతకంతో సరిపెట్టాడు. జావెలిన్ త్రో ఫైనల్లో 89.45 మీటర్లు బల్లాని విసిరి రెండో స్థానంలో నిలిచాడు తొలి స్థానంలో 92.97 మీటర్లు విసిరిని పాక్ అథ్లెట్ నదీమ్ ఒలింపిక్స్ రికార్డుతో బంగారం సాధించాడు. ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్‌లో వరుసగా రెండు పతకాలు సాధించడం ఇదే తొలిసారి. ఇక గురువారం ఒలిపింక్స్‌లో భారత్‌కు రెండు పతకాలు వచ్చాయి. నీరజ్ సిల్వర్ సాధిస్తే, హాకీ జట్టు బ్రాంజ్ మెడల్ మన ఖాతాలో వేసింది. స్పెయిన్‌తో జరిగిన బ్రాంజ్ మెడల్ మ్యాచ్‌లో హర్మన్ ప్రీత్ సింగ్ కెప్టెన్సీలో భారత్ హాకీ జట్టు విజయాన్ని నమోదు చేసింది. స్పెయిన్‌పై 2-1 గోల్స్ తేడాతో నెగ్గింది. 47 ఏళ్ల తర్వాత వరుసగా 2 ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన హాకీ టీమ్‌గా గుర్తింపు తెచ్చుకుంది. అలాగే షూటర్ మనూ భాకర్ వ్యక్తిగతంగాను, టీమ్ పరంగాను రెండు కాంస్య పతకాలు సాధించింది. కాగా ఇప్పటి వరకూ అత్యధికంగా అమెరికా 103 పతకాలు సాధించి అగ్రస్థానంలో ఉంది. వీటిలో 30 స్వర్ణ పతకాలు, 38 రజతం, 35 కాంస్య పతకాలు, రెండో స్థానంలో 73 పతకాల్లో 29 స్వర్ణం, 25 రజతం, 19 కాంస్యంతో చైనా, 45 పతకాల్లో 18 స్వర్ణం, 14 రజతం, 13 కాంస్యంతో ఆస్ట్రేలియా 3వ స్థానంలో ఉంది. పతకాలు సాధించిన జాబితాలో భారత్ 64వ స్థానంలో ఉంది.





# మెగా వేలంలో టాప్ క్రికెటర్లు

## రిటైన్ అయ్యే వారిలో స్టార్ ప్లేయర్లు

## ఫ్రాంచైజీల జాబితాలో ఊహించని పేర్లు

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజను (ఐపీఎల్)-18కి సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. మెగా వేలానికి సంబంధించి ఇప్పటికే ఐపీఎల్ ఫ్రాంచైజీలు, భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) మధ్య కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం రిటైన్‌లు, ఆర్టీఎంలు కలుపుకొని సుమారు 6 నుండి 7 మంది ఆటగాళ్లను ఫ్రాంచైజీలు అట్టిపెట్టుకునే అవకాశాన్ని క్రికెట్ బోర్డు కల్పించింది. ఈ క్రమరో మెగా వేలానికి ముందు ఫ్రాంచైజీలు తమ స్టార్ ప్లేయర్లను రిటైన్ చేసుకోవడం దాదాపు ఖరారైంది. ఇందులో భాగంగా ఏ ఫ్రాంచైజీ ఏయే ఆటగాళ్లను రిటైన్ చేస్తుందో అనేది ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది. అయితే పలు ఫ్రాంచైజీలు టాప్ ప్లేయర్లను రిటైన్ చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు అనుగుణంగానే ఆయా ఫ్రాంచైజీలు రిటైన్ చేసుకునే ప్లేయర్ల జాబితాను సిద్ధం చేస్తున్నాయి. ఇందులో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీలో విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్, విల్ జాక్స్, మహ్మద్ సిరాజ్‌లను అట్టిపెట్టుకునేందుకు దాదాపు దాని యాజమాన్యం నిర్ణయించినట్లు సమాచారం. అలాగే సన్ రైజర్స్ హైదరాబాద్‌కు సంబంధించి అభిషేక్ శర్మ, పాట్ కమిన్స్, ట్రావిస్ హెడ్, హెన్రిక్ క్లాసెన్‌లను కొనసాగించే వీలుంది. పంజాబ్ కింగ్స్ నుండి అశుతోష్ శర్మ, సామ్ కరణ్, అర్ష్‌దీప్ సింగ్, శశాంక్ సింగ్‌లను కొనసాగనున్నారు. లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీలో మార్కస్ స్టోయినిస్, కేఎల్ రాహుల్, నికోలస్ పూరన్, మయాంక్ యాదవ్‌లను జట్టులో కొనసాగించే అవకాశం ఉంది. రాజస్థాన్ రాయల్స్‌నుండి రియాన్ పరాగ్, సంజు శాంసన్, జోస్ బట్లర్, ట్రెంట్ బౌల్ట్‌ను జట్టులో ఉంచుకోవాలని దాదాపు ఒక నిర్ణయానికి వచ్చింది. ఢీల్లీ క్యాపిటల్స్ నుండి కుల్దీప్ యాదవ్, రిషబ్ పంత్, ట్రిస్టన్ స్టబ్స్, జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్‌లను జట్టులో ఉంచుకునే వీలుంది. గుజరాత్ టైటాన్స్ టీమ్‌లో మహ్మద్ షమీ, శుభ్‌మన్ గిల్, డేవిడ్ మిల్లర్, రషీద్ ఖాన్‌లను రిటైన్ చేసుకునేందుకు ఆ ఫ్రాంచైజీ ఆసక్తి చూపుతోంది. మరోపక్క ముంబై ఇండియన్స్‌లో జస్ప్రిత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మలను కొనసాగించేందుకే సముఖంగా ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో రవీంద్ర జడేజా, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబే, మతిషా పతిరనలను ఉంచుకునేందుకే నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇక కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీలో సునీల్ నరైన్, శ్రేయస్ అయ్యర్, ఆండ్రీ రస్సెల్, రింకూ సింగ్‌లను రిటైన్ చేసే అవకాశం ఉన్నట్లు వెల్లడవుతోంది.

# భారత్, ఆస్ట్రేలియా మధ్య టెస్ట్ మ్యాచ్‌లు

## ఆసిస్ పర్యటన షెడ్యూల్ ఖరారు






**న్యూఢిల్లీ:** భారత్, ఆస్ట్రేలియా మధ్య టెస్ట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇందుకోసం నవంబరు నెలలో టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కింద ఈ రెండు జట్ల మధ్య 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్ జరగాల్సి ఉంది. మొదటి టెస్టు నవంబరు 22 నుండి 26వ తేదీ వరకూ పెర్త్‌లోను రెండవ టెస్ట్ డిసెంబరు 6 నుండి 10వ తేదీ వరకూ అడిలైడ్‌లో, మూడో టెస్టు డిసెంబరు 14 నుండి 18వ తేదీ వరకూ బ్రిస్బేన్‌లో, నాల్గవ టెస్టు 26 నుండి 30వ తేదీ వరకూ మెల్బోర్న్‌లో, ఐదవ టెస్టు జనవరి 3 నుండి 7వ తేదీ వరకూ సిడ్నీలోను టెస్టు మ్యాచ్‌లు జరగనున్నాయి. కాగా గత రెండు టూర్‌లలో ఆస్ట్రేలియాలో టీమిండియా తన సత్తా చాటి సిరీస్‌ను కైవసం చేసుకుంది. కానీ 2020 సంవత్సరంలో అడిలైడ్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో భారత్ ఇబ్బంది పడాల్సి వచ్చింది. ఆ డే అండ్ నైట్ మ్యాచ్‌లో భారత్ జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో కేవలం 36 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో భారత్ జట్టు పేరు మీద అనేక అవమానకరమైన రికార్డులను మూటగడ్డుకుంది. అయితే ఈసారి భారత్ పక్కా ప్లాన్‌తో ఆస్ట్రేలియాలో అడుగుపెట్టాలని భావిస్తోంది. అందుకే ఇప్పుడు పింక్ బాల్ టెస్టుకు ముందు టీమిండియా డే అండ్ నైట్ టూ డే ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది. ఆస్ట్రేలియా పర్యటన ప్రారంభానికి ముందు టీమిండియా నవంబరు 15, 18 తేదీల మధ్య ఇంట్రా-స్క్వాడ్ మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత అడిలైట్‌లో ఆడబోయే పింక్ బాల్ టెస్ట్‌కు ముందు అంటే నవంబరు 30, డిసెంబరు 1 తేదీల మధ్య కాన్‌బిర్రాలో జరిగే డే అండ్ నైట్ ప్రాక్టీస్ మ్యాచ్‌లో పీఎం ప్లేయింగ్ 11తో ఆడనుంది.

# అథ్లెటిక్స్‌లో సెమీస్ రేసు నుండి జ్యోతి ఔట్

## గోల్ఫ్ మహిళల వ్యక్తిగత స్ట్రోక్ ప్లేలో వెనుకంజ



**న్యూఢిల్లీ:** అథ్లెటిక్స్‌లో భారత్‌కు మరో నిరాశ ఎదురైంది. సెమీస్ రేసు నుండి యర్రాజీ జ్యోతి ఔట్ అయింది. మహిళల 100 మీటర్ల హార్డిల్స్ రెపిచాజ్ రేసులో జ్యోతి నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. అంతకు ముందుకు హీట్స్‌లో ఏడో స్థానంలో నిలిచిన ఆమె రేపిచాజ్‌లోనూ ఆకట్టుకోలేకపోయింది. ఫలితంగా జ్యోతి సెమీ ఫైనల్ అవకాశాలు గల్లంతయ్యాయి. ఈ విభాగంలో పోటీ పడుతున్నతొలి భారతీయ అథ్లెట్‌గా గుర్తింపు పొందిన జ్యోతి 13.17 సెకన్లలో గమ్యానికి చేరింది. 22 ఏళ్ల జ్యోతి గతంలో 12.78 సెకన్లతో 100 మీటర్ల హార్డిల్స్‌లో జాతీయ రికార్డును నెలకొల్పింది.

**గోల్ఫ్‌లోను రాణించని భారత్ మహిళలు**

ప్యారిస్ ఒలింపిక్స్ గోల్ఫ్ మహిళల వ్యక్తిగత స్ట్రోక్ ప్లేలో భారత్ గోల్ఫర్లు పేలవ ప్రదర్శన చేసి ఆకట్టుకోలేకపోయారు. రెండు రౌండ్లు ముగిసే సరికి దీక్ష డాగర్, అదితి అశోక్ చెర 143 పాయింట్లతో మరో ముగ్గురు గోల్ఫర్లతో కలిసి సంయుక్తంగా 14వ స్థానంలో ఉన్నారు.

# వాణిజ్యం

# ఎల్ఐసి నికర లాభం రూ.10,461 కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ప్రభుత్వ రంగ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) తాజాగా ప్రకటించిన తన ఆర్థిక ఫలితాల్లో జోరు చూపించింది. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో సంస్థ రూ.10,461 కోట్ల నికరలాభాన్ని నమోదు చేసింది. ఇది గత యేడాది ఇదే కాలంలో సాధించిన రూ.9,544 కోట్లతో పోలిస్తే ఈ సారి 9.61శాతం అధికం కావడంవిశేషం. కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించిన వివరాల ప్రకారం, జూన్ 30, 2024తో ముగిసే నాటికి సంస్థ మొత్తం ఆదాయం రూ.2,10,910 కోట్లకు పెరిగింది. గత యేడాది ఇది రూ.1,88,749 కోట్లుగా నమోదైంది. ఏప్రిల్-జూన్ కాలంలో ప్రీమియంల ద్వారా వచ్చే ఆదాయం రూ.6,811 కోట్ల నుంచి రూ.7,470 కోట్లకు చేరుకుంది. అలాగే రెన్యువల్ ప్రీమియంల ద్వారా వచ్చిన ఆదాయం 55,300 కోట్లకు పెరిగింది. ఇది గత యేడాది రూ.52,311 కోట్లుగా ఉంది. ఈ మూడు నెలల కాలంలో పెట్టుబడుల ద్వారా వచ్చిన నికర ఆదాయం రూ.96,183 కోట్లకు పెరిగింది. గత యేడాది ఇది రూ.90,309 కోట్లు. జూన్ త్రైమాసికంలో బీమా సంస్థ నికర లాభం వృద్ధికి అధిక మార్జిన్ నాన్-పార్టిసిపేటింగ్ పాలసీల అమ్మకాలు పెరగడం చాలా వరకు ఉపయోగపడింది. ఈ కాలంలో సంస్థ వ్యక్తిగత విభాగంలో మొత్తం 35,65,519 పాలసీలను విక్రయించింది. అదే జూన్ 30, 2023తో ముగిసిన కాలంలో 32,16,301 పాలసీల అమ్మకాలు నమోదు చేయగా, ప్రస్తుతం 10.86శాతం వృద్ధిని సాధించింది. త్రైమాసికంలో ఎల్ఐసి స్థూల నిరర్థక ఆస్తుల నాణ్యత (జిఎన్‌పిఎ) గత యేడాది 2.48 శాతంతో పోలిస్తే 1.95 శాతంగా ఉంది. సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ సిద్ధార్థ మొహంతి మాట్లాడుతూ, బీమా సంస్థ ఈ యేడాది మొదటి త్రైమాసికంలో 10.86 శాతం ఎక్కువ పాలసీలను విక్రయించింది. మా మార్కెట్ వాటా మునుపటి సంవత్సరం ఇదే త్రైమాసికంలో 61.42శాతంతో పోలిస్తే 64.02శాతానికి పెరిగింది. వినియోగదారుల ప్రయోజనాల కోసం మరిన్ని పాలసీలను తీసుకురావడానికి ప్రయత్నిస్తామని అన్నారు.

# నేడు హెచ్‌డిఎఫ్‌సి యుపిఐ సేవల్లో అంతరాయం!

**ముంబై, ఆగస్టు 9:** ఆగస్టు 10న హెచ్‌డిఎఫ్‌సి యుపిఐ సేవలు మూడు గంటలు నిలిచిపోనున్నాయి. బ్యాంకు ముఖ్యమైన సిస్టమ్ నిర్వహణ కారణంగా యుపిఐ సేవలు ఆగస్టు 10, 2024న మూడు గంటల పాటు అందుబాటులో ఉండవని బ్యాంకు ప్రకటించింది. సేవలు అందుబాటులో ఉండవు. ఈ సమయంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కరెంట్ అండ్ సేవింగ్స్ ఖాతా హోల్డర్‌లకు ఆర్థిక, ఆర్థికేతర లావాదేవీలు అందుబాటులో ఉండవు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మొబైల్ బ్యాంకింగ్ యాప్, జీపే, వాట్సాప్ పే, పేటిఎం, శ్రీరామ్ ఫైనాన్స్, మొబిక్విక్‌లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఖాతాకు లింక్ చేయబడిన ఆర్థిక, ఆర్థికేతర లావాదేవీలు కూడా అందుబాటులో ఉండవు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో యుపిఐ పరిమితి 24 గంటల్లో ఒకరి నుంచి ఒకరికి రూ.లక్ష లేదా 20 లావాదేవీలుగా ఉంది. గురువారం యుపిఐ చెల్లింపులకు సంబంధించి ఆర్‌బిఐ కీలక నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. పన్ను చెల్లింపుల యుపిఐ పరిమితిని రూ.లక్ష నుంచి రూ.5 లక్షలకు పెంచింది. ఈ నిర్ణయంతో పెద్ద మొత్తంలో టాక్స్ చెల్లించే వారు బెనిఫిట్స్ పొందనున్నారు. ఆసుపత్రులు, విద్య సంస్థల్లో యుపిఐ చెల్లింపు పరిమితిని రూ.లక్ష నుంచి రూ.5 లక్షలకు గతంలోనే పెంచింది. ఎన్పీసిఐ ప్రకారం సాధారణ యుపిఐ కోసం లావాదేవీ పరిమితి రూ.లక్షవరకు ఉంటుంది. యుపిఐలో కేపిటల్ మార్కెట్‌లు, కలెక్షన్‌లు, బీమా, విదేశీ ఇన్‌వార్డ్ రెమిటెన్‌లు వంటి కొన్ని నిర్దిష్ట వర్గాల లావాదేవీల కోసం లావాదేవీ పరిమితి 2 లక్షల వరకు ఉంది. యుపిఐ సేవల కోసం ఈ షెడ్యూల్ చేయబడిన డౌన్‌టౌమ్ గురించి తెలియచేస్తూ బ్యాంకు కస్టమర్‌లకు ఇ-మెయిల్ పంపింది. ఇ-మెయిల్ కమ్యూనికేషన్ ప్రకారం ఆగస్టు 10, 2024 తెల్లవారు జామున 2:30గంటల నుంచి తెల్లవారుజాము 5:30 గంటలకు యుపిఐ




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, ఐటి షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. సెన్సెక్స్ 800 పాయింట్ల మేర లాభపడగా, నిఫ్టీ 24,350 ఎగువన ముగిసింది. అమెరికాలో నిరుద్యోగ క్లెయింలు అంచనాల కంటే తక్కువగా నమోదైనట్లు గణాంకాలు వెల్లడి కావడం, ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై నెలకొన్న మాంద్యం భయాలు కొంతమేర తొలిగాయి. దీంతో ప్రపంచ మార్కెట్లతో పాటు మన సూచీలు లాభపడ్డాయి. ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.4 లక్షల కోట్లు మేర పెరిగింది. చివరికి సెన్సెక్స్ 819 పాయింట్లు పెరిగి 79,705.91 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 250.50 పాయింట్లు పెరిగి 24,367.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.80గా ఉంది. కోటక్ మహీంద్రా బ్యాంకు, సన్‌ఫార్మా వంటి షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.19 డాలర్ల వద్ద ట్రేడయింది.




# 'ఇవి' టూవీలర్ మార్కెట్ రయ్..రయ్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** భారతదేశం మరో ఘనత సాధించింది. ద్విచక్ర వాహన మార్కెట్లో పొరుగుదేశం చైనాను దాటేసింది. తక్కువ దూరానికి ప్రయాణించేందుకు భారతీయులు ద్విచక్ర వాహనాలను ఎంచుకుంటుండడంతో ఈ మార్కెట్‌లో రోజురోజుకు వృద్ధి నమోదవుతోంది. ఫలితంగా గతం కంటే టూ వీలర్ మార్కెట్ పుంజుకుంది. ఫలితంగా ఇప్పటి వరకు ఈ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న చైనాను భారత్ అధిగమించింది. భారత్‌లో ఇటీవలి కాలంలో ఎలక్ట్రిక్ టూ వీలర్ మార్కెట్ కూడా గణనీయంగా పెరుగుతోంది. ఈ యేడాది ఫోర్ వీలర్ 'ఇవి' మార్కెట్ కంటే ద్విచక్ర వాహనాల 'ఇవి' మార్కెట్ 1.5 రెట్లు పెరుగుతుందని అంచనా. నిరుడు ద్విచక్ర వాహన విక్రయాలు ఒకశాతం కంటే తక్కువగా పెరిగాయి. అదే సమయంలో 'ఇవి' టూ వీలర్స్ విక్రయాలు పెరిగాయి. 2024 తొలి త్రైమాసికంలో టూవీలర్ 'ఇవి'ల విక్రయం పావు వంతుకుపైగా పెరుగుతుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. 2025 నాటికి ఇండియాతో పాటు ఆగ్నేయాసియా దేశాలు 'ఇవి' వాహనాల విషయంలో గణనీయమైన వృద్ధి సాధిస్తాయని సీనియర్ విశ్లేషకుడు సౌమెన్ మండల్ పేర్కొన్నారు. ఇక ఇండియాలో టాప్-10 'ఇవి' టూ వీలర్ బ్రాండ్‌లలో ఓలా, టివిఎస్ మోటార్, ఎథర్ ఎనర్జీ ముందు వరుసలో ఉన్నాయి. ఈ విషయంలో టివిఎస్, హీరో, బజాజ్ వంటి దిగ్గజ సంస్థలకు ఓలా, ఎథర్ కంపెనీలు సవాలు విసురుతున్నాయి. 2023 నాటికి ప్రపంచ వ్యాప్తంగా టూ వీలర్ 'ఇవి' సేల్స్ వాటా 44 శాతానికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా 2024-30 మధ్య 'ఇవి' టూ వీలర్ విక్రయాలు 150 మిలియన్ యూనిట్లకు చేరుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.



# ఫండ్స్‌లో తగ్గిన పెట్టుబడులు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 9:** ఇండస్ట్రీ ట్రేడ్ అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఆఫ్ ఇండియా (ఎఎంఎఫ్ఐ) విడుదల చేసిన డేటా ప్రకారం, లార్జ్ క్యాప్, మిడ్ క్యాప్ ఫండ్లలో పెట్టుబడులు తగ్గడంతో జులైలో ఓపెన్-ఎండ్ ఈక్విటీ మ్యూచువల్‌ఫండ్ ఇన్‌ఫ్లోలు8.61 శాతం తగ్గి రూ.37,113.39 కోట్లకు పడిపోయింది. డెట్ మ్యూచువల్ ఫండ్స్‌కు ఈ నెలలో రూ.1,19,587.60 కోట్ల నికర ఇన్‌ఫ్లోలు వచ్చాయి. మొత్తం మీద ఓపెన్-ఎండెడ్ మ్యూచువల్ ఫండ్స్ ఈ నెలలో రూ.1,89,141.39 కోట్ల నికర ఇన్ ఫ్లో వచ్చింది. ఓపెన్-ఎండ్ ఈక్విటీ ఫండ్స్‌లోకి ఇన్‌ఫ్లోలు వరుసగా 41వ నెలలో పాజిటివ్ జోన్‌లో ఉన్నాయి. జులైలో బిఎస్ఇ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 3.43శాతం లాభపడగా, ఎన్ఎస్ఇ నిఫ్టీ 3.92 శాతం పెరిగింది. అంతకుముందు జూన్‌లో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లోకి ఇన్‌ఫ్లోలు 17శాతం పెరిగి రూ.40,608.19 కోట్లకు చేరాయి. మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ నిర్వహణలో ఉన్న నికర ఆస్తులు జులైలో రూ.64,96,653.14 లక్షల కోట్లకు చేరుకున్నాయని డేటా బట్టి తెలుస్తోంది. పరిశ్రమ నికర ఆస్తులు జూన్‌లో మొదటిసారిగా రూ.60 లక్షల కోట్ల స్థాయిని అధిగమించింది. గతవారం 10రోజులుగా స్టాక్ మార్కెట్లలో ఒడిదుడుకులు కొనసాగుతోన్నాయి. దీంతో మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు తగ్గుతున్నాయి. ముఖ్యంగా స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ మ్యూచువల్ ఫండ్లలో భారీ పతనం కనిపిస్తోంది. అయితే మ్యూచువల్ ఫండ్లలో సిప్ ద్వారా దీర్ఘకాలంలో పెట్టుబడి మంచి ఫలితాలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు.



# 16% పెరిగిన ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ షేర్లు

**ముంబై, ఆగస్టు 9:** ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ షేర్లు స్టాక్ మార్కెట్లో లిస్టయ్యాయి. పబ్లిక్ ఇష్యూకి స్పందన మామూలుగా ఉన్నా ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ షేర్లు లిస్ట్ అయిన తర్వాత స్టాక్ 16శాతం ఎగబాకింది. ఎన్ఎస్ఇలో ఓలా ఎలక్ట్రిక్ స్టాక్ రూ.88.5 వద్ద ట్రేడవుతోంది. ఇది రూ.76 ఐపిఒ ధర నుంచి 16.45శాతం ఎక్కువ. రూ.6,154 కోట్లు సేకరించడానికి ఐపిఒ తీసుకొచ్చారు. ఇష్యూ 4.27 సార్లు సబ్‌స్క్రైబ్ అయింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లు, రిటైల్ ఇన్వెస్టర్లు ఇద్దరూ ఆగస్టు 6న వారి సంబంధిత కేటాయింపులకు 5.31 రెట్లు, 3.92 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు తమకు కేటాయించిన షేర్ల కంటే 2.4 రెట్లు వేలం వేశారు. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ తన ఉద్యోగుల కోసం రూ.5.5కోట్ల విలువైన షేర్లను కేటాయించింది. తుది ఇష్యూ ధరకు ఒక్కో షేరుకు రూ.7 తగ్గింపుతో వాటిని అందుకుంటారు. ఓలా ఫ్యూచర్‌ఫ్యాక్టరీలో బ్యాటరీ ప్యాక్‌లు, మోటార్లు, వెహికల్ ఫ్రేమ్‌ల వంటి కీలకమైన ఈవీ భాగాలను ఉత్పత్తి చేసే ఓలా ఎలక్ట్రిక్, సెల్ తయారీ ప్లాంట్ సామర్థ్యాన్ని 5 జిడబ్ల్యూహెచ్ నుంచి 6.4 జిడబ్ల్యూహెచ్‌కి విస్తరించడానికి రూ.1227.64 కోట్ల పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. కంపెనీ రుణ చెల్లింపుల కోసం రూ.800 కోట్లు, పరిశోధన, ఉత్పత్తులఅభివృద్ధికి రూ.1600 కోట్లు, సేంద్రీయ వృద్ధి కార్యక్రమాల కోసం రూ.350 కోట్లు కేటాయించనుంది. స్పెషలైజ్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్‌లపై దృష్టిసారించిన సీగల్ ఇండియా షేర్లు స్టాక్ ఎక్చేంజీలలో అరంగేట్రం చేశాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.